WWW.SAKSHYAM.COM

ప్రజాహితమే మా అభిమతం

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
మంగళవారం, 18 మార్చి

Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 76
పేజీలు: 08 | వెల: రూ.2:00



## ఎంపీలకు రాష్ట్రపతి అల్పాహారవిందు

### హాజరైన పలు రాష్ట్రాల ఎంపీలు

న్యూఢిల్లీ,మార్చి17(సాక్ష్యం): ఆంధ్రప్రదేశ్‌తోపాటు పలు రాష్ట్రాల ఎంపీలకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అల్పాహార విందు ఇచ్చారు. సోమవారం రాష్ట్రపతి భవన్‌లో ఎంపీలకు అల్పాహార విందు ఇచ్చారు. ఈ విందులో పాల్గొన్న ఎంపీలందర్నీ కలిసి.. వారి వారి పార్లమెంట్ నియోజకవర్గ విశేషాలను

మిగతా 2 లో..



## తెలంగాణ ప్రతినిధుల లేఖలకు ఆమోదం

### వారానికి రెండు రోజులు బ్రేక్‌కు టీటీడీ అనుమతి

తిరుమల,మార్చి17(సాక్ష్యం): తెలంగాణ ప్రజాప్రతినిధులకు తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి శుభవార్త వినిపించింది.. వారానికి రెండు సార్లు తెలంగాణ నేతల సిఫార్సు లేఖలు అనుమతించాలని నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి

మిగతా 2 లో..




# ఉగ్రవాదంపై ఉమ్మడి పోరు

## భారత్-న్యూజిలాండ్ నిర్ణయం

## ప్రధాని మోడీతో తులసీ గబ్బార్డ్ భేటీ



న్యూఢిల్లీ,మార్చి17(సాక్ష్యం): ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని, ఉగ్రవాదంపై సమష్టి పోరాటానికి భారత్-న్యూజిలాండ్ నిర్ణయించాయని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలిపారు. ఉభయదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత మెరుగుపరచుకోవడం, అంతర్జాతీయ సవాళ్లను కలిసికట్టు-గా ఎదుర్కోవాలని నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. న్యూజిలాండ్ ప్రధాని క్రిష్టోపర్ లక్సన్ తో భేటీ- అనంతరం ఉ భయులూ సంయుక్తంగా మీడియా సమావేశంలో పాల్గొన్నారు. న్యూజిలాండ్ ప్రధాన లక్సన్ మాట్లాడుతూ, భారతదేశంతో పటిష్ట సంబంధాలకు తాము కట్టు-బడి ఉన్నామని అన్నారు. ఇరుదేశాల మధ్య వారధిగా న్యూజిలాండ్‌లోని ఎన్ఆర్ఐలు నిలుస్తున్నారని ప్రశంసించారు. న్యూఢిల్లీకి తనను ఆహ్వానించిన ప్రధాని నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. కాగా, లక్సన్

మిగతా 3 లో..

# రిజర్వేషన్లకు సై

## అసెంబ్లీ బీసీ, ఎస్సీ రిజర్వేషన్ బిల్లులు ఆమోదం

- బీసీ రిజర్వేష్ బిల్లుకోసం కేంద్రంపై ఒత్తిడి
- తానే నాయకత్వం వహిస్తానన్న సీఎం రేవంత్
- ప్రభుత్వానికి మద్దతు ప్రకటించిన విపక్ష బీఆర్ఎస్
- బీసీలకు అన్ని రంగాల్లో న్యాయం జరగాల్సిందే
- వారికి రాజ్యాంగ పరంగా హక్కులు దక్కాలి
- **బీసీ బిల్లుకు మద్దతు తెలిపిన బీజేపీ**



హైదరాబాద్,మార్చి17(సాక్ష్యం): రిజర్వేషన్ల సాధనాకు తాను నాయకత్వం వహిస్తానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కలిసి కట్టుగా అందరం ప్రధాని మోదీ వద్దకు వెళ్దామని ఆయన అన్ని పార్టీలకు పిలుపు నిచ్చారు. అసెంబ్లీలో బిసి, ఎస్సీ రిజర్వేషన్లపై చర్చ సందర్భంగా సిఎం మాట్లాడారు. ఆ క్రమంలో ప్రధాని మోదీ అపాయింట్‌మెంట్ ఇప్పించాలని కేంద్ర మంత్రులు జి.కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఆ క్రమంలో తాము రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ సైతం తీసుకుంటామన్నారు. ఇక బీఆర్ఎస్ అధ్యక్షుడు, తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ సైతం కలిసి రావాలని కోరుతున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. వివాదాలకు

మిగతా 2 లో..

## తెలుగు వర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరు

- బిల్లును ఆమోదించిన తెలంగాణ శాసనసభ
- చర్లపల్లి రైల్వే స్టేషన్‌కు పొట్టి శ్రీరాములు పేరు
- కేంద్ర మంత్రులకు సీఎం రేవంత్ సూచన
- పొట్టి శ్రీరాములు త్యాగాలను ఎన్నటికీ మరువం
- కొందరు ప్రజల్లో అపోహలు కలిగించేలా కుట్రలు
- ఇదివరకు పలు సంస్థలకు పేర్లను మార్చిన సందర్భాలున్నాయి
- అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్,మార్చి17(సాక్ష్యం): తెలుగువర్సిటీ పేరు ఇక సురవరం ప్రతాపరెడ్డి వర్సిటీగా మారనుంది. దీనికి సంబంధించిన బిల్లును అసెంబ్లీలో ప్రవేశ పెట్టారు. పొట్టి శ్రీరాములు వర్సిటీ పేరు మార్పు బిల్లును మంత్రి దామోదర రాజనర్సింహ సభలో ప్రవేశపెట్టారు. దీనిపై చర్చ అనంతరం బిల్లును సభ ఆమోదించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. తెలుగు విశ్వ విద్యాలయానికి పొట్టి శ్రీరాములు పేరును తొలగిస్తూ సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెట్టాలని రాష్ట్ర గత శాసనసభ సమావేశాల్లో సభ దృష్టికి వచ్చిందన్నారు. ఈ మేరకు తెలుగు వర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరును తొలగిస్తూ సురవరం ప్రతాప రెడ్డి పేరును పెడుతున్నట్లు

మిగతా 3 లో..

## పురుడు పోసుకున్న రాజీవ్ యువవికాసం

- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నిరుద్యోగులకు రుణాలు
- సబ్సిడీ ద్వారా రుణాలు అందచేత
- లాంఛనంగా ప్రారంభించిన సీఎం రేంవత్
- ఒకప్పుడు ఉద్యోగాల కోసం ధర్నాలు
- ఇప్పడేమో నోటిఫికేషన్ల మధ్య గ్యాప్ కోసం ధర్నాలు
- ఉద్యోగాలు, ఉపాధి పథకాలతో యువతను ఆదుకుంటున్నాం
- **డిప్యూటి సీఎం మల్లు భట్టి విక్రమార్క**

హైదరాబాద్,మార్చి17(సాక్ష్యం): రాజీవ్ యువ వికాసం' పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అసెంబ్లీ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, పలువురు పార్టీ నేతలతో కలిసి ఈ పథకాన్ని సీఎం ప్రారంభించారు. కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటైన తొలి ఏడాదిలోనే 54 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని అన్నారు. తొలి ఏడాదిలోనే ఇంత భారీ సంఖ్యలో ఉద్యోగాలు ఇచ్చిన రాష్ట్రం మరొకటి లేదన్నారు.

మిగతా 2 లో..

## గ్రీన్‌కార్డ్ హోల్డర్లకు వేధింపు

### ఎయిర్‌పోర్టులో నిర్బంధిస్తున్న యూఎస్ అధికారులు

వాషింగ్టన్,మార్చి17(సాక్ష్యం): డోనాల్డ్ ట్రంప్ అధ్యక్ష పగ్గాలు చేపట్టాక అమెరికాలో ఉన్న వలసదారుల కు చుక్కలు చూపిస్తున్నారు.అమెరికా ఫస్ట్ అన్న నినాదంతో అధికారంలోకి వచ్చిన ట్రంప్.. ఆ దిశగా వేగంగా అడుగులేస్తున్నారు. అక్రమ వలసదారులను యుద్ధప్రాతిపదికన తరిమేసిన ట్రంప్ ఇప్పుడు సీనియర్ గ్రీన్ కార్డ్ హోల్డర్స్ పై ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. అమెరికన్ ఇమ్మిగ్రేషన్ అధికారులు గ్రీన్ కార్డు హోల్డర్స్ పై గట్టి నిఘా పెట్టారు. ముఖ్యంగా ఇండియన్స్ పై ఫోకస్ పెట్టినట్లు తెలుస్తోంది. గ్రీన్ కార్డులను అయిర్ పోర్టులో సబ్మిట్ చేసి వెళ్లాలంటూ ఆంక్షలు విధిస్తున్నట్లు సమాచారం.

మిగతా 2 లో..

## ఓయూ క్యాంపస్‌లో విద్యార్థుల ర్యాలీ

### పోలీసుల మోహరింపుపై ఆగ్రహం

హైదరాబాద్,మార్చి17(సాక్ష్యం): ఉస్మానియా యూనివర్సిటీలో అన్ని రకాల ఆందోళనలను నిషేధిస్తూ అధికారులు సర్క్యులర్ విడుదల చేసిన నేపథ్యంలో ఓయూలో తీవ్ర ఉద్రిక్తత కొనసాగుతోంది. క్యాంపస్ మొత్తం ఖాకీల అడ్డాగా మారిపోయింది. పరిపాలన భవనం గేటు వద్ద పదుల సంఖ్యలో పోలీసులు, మరోవైపు పదుల సంఖ్యలో ఓయూ సెక్యూరిటీ-సిబ్బందిని మోహరించారు. ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో మెయిన్ లైబ్రరీ నుండి ఆర్ట్స్ కళాశాల వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఆర్ట్స్ కళాశాల ఆవరణలో నిరసన ప్రదర్శన నిర్వహించిన అనంతరం లా కళాశాల

మిగతా 2 లో..

## రెవెన్యూను సాధించడంలో రేవంత్‌రెడ్డి

# ఘోర విఫలం

### తెలంగాణలో పిచ్చిడి చేతిలో రాయిలా పాలన

### మాపై నిందలు మోపినప్పుడు మేం ఎన్నో బాధలు పడ్డాం

- మాకు కుటుంబాలు ఉన్నాయ్..
- వారు గతంలో ఎన్నో బాధలు పడ్డారు
- రేవంత్‌రెడ్డి భాష జుగుప్సాకరం
- **అసెంబ్లీలో కేటీఆర్ ఫైర్**



హైదరాబాద్,మార్చి17(సాక్ష్యం): మెదటి ఏడాదిలో రేవంత్ రెడ్డికి పాస్ మార్కులు కూడా రాలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని రేవంత్ ఒప్పుకున్నారన్నారు. సంపద సష్టించే జ్ఞానం, తెలివి రేవంత్ రెడ్డికి లేదని విమర్శించారు. రాష్ట్రాన్ని క్యాన్సర్ రోగితో పోల్చితే.. తెలంగాణ పెరుగుతుందా అని ప్రశ్నించారు. కేంద్రంతో సఖ్యతగా ఉండి.. నిధులు సాధిస్తానని ఎంత తెచ్చారని నిలదీశారు. కేసీఆర్‌పై కోపంతో.. రైతులను గోస పెడుతున్నారని ఫైర్ అయ్యారు. గాసిప్స్ బంద్ చేసి.. రేవంత్ రెడ్డి గవర్నరెన్స్‌పై దృష్టి పెట్టాలని

మిగతా 3 లో..

గతంలో రేవంత్‌రెడ్డి తన పట్ల చేసిన వ్యాఖ్యలపై మా కుటుంబాలు ఎంతగానో బాధపడ్డాయని, మాకు కుటుంబాలు ఉన్నాయనే విషయాన్ని మరిచి ఎన్నోసార్లు ఇష్టారీతిన విషయాన్ని మాజీమంత్రి కేటీఆర్ గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రం పిచ్చోడి చేతిలో రాయి మాదిరి తయారైందని ఘాటువ్యాఖ్యలు చేశారు. సోమవారం మీడియాతో నిర్వహించి చిట్‌చాట్‌లో కేటీఆర్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి టార్గెట్‌గా పలు కామెంట్స్ చేశారు. రేవంత్ రెడ్డి అపూర్వర్‌గా మారి.. తన పాలన అట్టర్ ఫ్లాప్ అని తానే చెప్పారన్నారు. 71 వేల కోట్లు రెవెన్యూ తీసుకురాలేమని రేవంత్ ఒప్పుకున్నారన్నారు. 2014లో రేవంత్ లాంటి మూర్ఖుడు సీఎం అయి ఉంటే.. తెలంగాణ వెనక్కి పోతుందన్న సమైఖ్యాంధ్రనేతల మాటలు నిజం అయ్యేవన్నారు. 'కుటుంబాలు మాకు లేవా.. పిల్లలు మాకు లేరా? రేవంత్‌కే ఉన్నారా? నాకు అడ్డమైనవారితో లింకులు పెట్టిన నాడు.. మా కుటుంబాలు బాధ పడలేదా? ఢిల్లీలో రేవంత్ రెడ్డి దూకిన గోడలు, హైదరాబాద్‌లో దాటిన రేఖలు, వాణిలు బయట పెట్టాలా? పిచ్చి పనులకు చేస్తున్నారు కాబట్టే.. సీఎంను ప్రజలు తిడుతున్నారు.. దానికి ఎవరు ఏం చేస్తారు? నిండు సభలో బట్టలు విప్పి కొడాతమని రేవంత్ బజారు భాష మాట్లాడారు' అంటూ ఫైర్ అయ్యారు.

## ప్రతిపక్షాలను మాట్లాడనివ్వడం లేదు

- ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ
- ప్రభుత్వ తీరుకు నిరసనగా ఎఐఎం వాకౌట్
- ఉస్మానియా వర్సిటీకి సురవరం పేరు పెట్టాలి
- **ఏలేటి మహేశ్వర్ రెడ్డి**



హైదరాబాద్,మార్చి17(సాక్ష్యం): ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. సభ నిర్వహణపై ఓవైసీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలకు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వకుండా.. అధికార పక్షానికే ఎక్కువ సమయం కేటాయించడాన్ని ఓవైసీ తప్పుబట్టారు. అసెంబ్లీలో ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ మాట్లాడుతూ.. సభలో మాట్లాడుదామంటే మైక్ ఇవ్వరు.. అధికార పక్షం ఇలా చేయడం మంచిది కాదు. శాసనసభను నడపడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వడం లేదు. ప్రశ్నలు కూడా మార్చుతున్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఈ సభ నుంచి వాకౌట్ చేస్తున్నాం. ఇది గాంధీ భవన్

మిగతా 3 లో..

## కేంద్రానికి వ్యతిరేకంగా

# తొలి అడుగు

### డీ లిటిటేషన్‌పై ఉమ్మడి పోరుకు సిద్ధం

- కలసికట్టుగా ముందుకు సాగాలని నిర్ణయం
- అఖిలపక్ష భేటీలో ప్రభుత్వం వెల్లడి
- **సమావేశానికి బీఆర్ఎస్, బీజేపీ దూరం**

డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా కేంద్రంపై పోరుకు దక్షిణాది రాష్ట్రాలు సిద్ధమవుతున్నాయి. ఇప్పటికే తమిళనాడు కేంద్రంలోని మోడీ సర్కార్‌పై యుద్ధం ప్రకటించింది. డీలిమిటేషన్ విషయంలో తమిళనాడు బాటలోనే తెలంగాణ వెళ్తోంది. ఈ క్రమంలోనే నియోజకవర్గాల పునర్విభజన విషయంలో కేంద్ర నిర్ణయానికి వ్యతిరేకంగా రాష్ట్రంలోని అన్ని పార్టీలను ఏకంగా చేసేందుకు కాంగ్రెస్ పావులు కదుపుతోంది. ఈ మేరకు కాంగ్రెస్ సోమవారం అఖిల పక్ష సమావేశం నిర్వహించింది.



హైదరాబాద ,మార్చి17(సాక్ష్యం): డిప్యూటీ- సీఎం భట్టి, కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి జానారెడ్డి అధ్యక్షతన అసెంబ్లీ కమిటీ హాల్‌లో అఖిల పక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ప్రధాన ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్, బీజేపీ దూరంగా ఉన్నాయి. ఈ రెండు పార్టీ తరుపున ఎవరూ సమావేశానికి హాజరు కాలేదు. సీపీఐ, సీపీఎం, ఎంఐఎం ప్రతినిధులు ఈ భేటీలో పాల్గొన్నారు. ఈ సంధ్భరంగా డీలిమిటేషన్‌పై

మిగతా 3 లో..

## హైడ్రాపై కాంగ్రెస్ ఎమ్మెల్యే సంచలన ఆరోపణలు

### నోటీసులు ఇచ్చి లావాదేవీలు నడుపుతున్నారు

### హైడ్రా తీరుపై ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి విమర్శలు

హైదరాబాద్,మార్చి17(సాక్ష్యం): హైడ్రా నోటీసులు ఇచ్చి లావాదేవీలు నడుపుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయని కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి పేర్కొన్నారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఫోన్ లిఫ్ట్ చేయడు.. ఆయన దగ్గర నుండి ఎలాంటి రెస్పాన్స్ ఉ



ఒడదని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి తెలిపారు. ఎమ్మెల్యేకే స్పందించకపోతే సామాన్య ప్రజల పరిస్థితి ఏంటి? అని ప్రశ్నించారు. మ్యాన్ హట్టన్ ప్రాజెక్టుపై మరోసారి సీఎం రేవంత్ రెడ్డికి ఫిర్యాదు చేస్తా అని అనిరుధ్ రెడ్డి పేర్కొన్నారు. ఖాజాగూడలోని కొత్తకుంటలో వంశీరాం బిల్డర్లు నిర్మాణాల విషయంలో ఇటీవల హైడ్రా తీరుపై ఎమ్మెల్యే అనిరుధ్ విమర్శలు గుప్పించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా హైడ్రాపై మరోసారి ఆయన చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి.

# సంపాదకీయం

## వెన్నాడుతున్న ఉక్రెయిన్ యుద్ధం నీడలు !

ఇప్పటికే అంతా సద్దుమణిగిందనుకుంటున్న తరుణంలో ఉక్రెయిన్ యుద్ధం ప్రంచ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసింది. పుతిన్ తగ్గినట్లు తగ్గి..యుద్ధం ముగిస్తున్నామని ప్రకటించినా,యుద్ధజ్వాలలు ఆగడం లేదు. వరుసగా ఉక్రెయిన్‌పై తాజా డ్రోన్ దాడులు పుతిన్ యుద్ధకాంక్షను తెలియచేస్తున్నాయి. యుద్ధ నివారణకు ట్రంప్ మధ్యవర్తిత్వం పనిచేయడం లేదని గుర్తించాలి. ఉక్రెయిన్ యుద్ధం ప్రపంచ దేశాలను తలాకుతలం చేస్తోంది. పుతిన్ హెచ్చరికలు ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రపంచ దేశాధినేతలంతా ముందు రష్యాతో చర్చించి యుద్ధాన్ని అంతమొందించే చర్యలకు దిగకుండా రెచ్చగొట్టే చర్యలకు దిగుతూ రావడంతో ఇది రావణకాష్టంలా తయారయ్యింది. దీంతో ఉక్రెయిన్‌ను మరింతగా రెచ్చగొట్టే ప్రయత్నాలు సాగుతున్నాయి. ఈ క్రమంలో ప్రపంచ దేశాలపై వంటనూనెలు, పెట్రో ధరలపై తీవ్ర ప్రభావం పడుతోంది. ఈ క్రమంలో ట్రంప్ పగ్గాలు చేపట్టిన తరవాత ముందుగా ఉక్రెయిన్ యుద్ధాన్ని నిరోధించడానికి పూనుకున్నారు. రష్యా ను కూడా ఒప్పించారు. అయితే దాడులు కొనసాగడం ఆందోళనకరంగా తయారయ్యింది. ప్రధానంగా ఇప్పటికే ఉక్రెయిన్ భారీగా నష్టపోయింది. అలాగే రష్యాకూడా నష్టపోయింది. ఉక్రెయిన్ యుద్ధం కారణంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థలు అతలాకుతలం అయ్యాయి. అందువల్ల ప్రపంచ దేశాల నేతలు ఇప్పుడు మరింత బాధ్యతగా వ్యవహరించాలి. ప్రపంచ సంక్షోభాన్ని నివారించగలగాలి. అందుకు ఇగోలు పక్కన పెట్టి ముందుకు రావాలి. ఉక్రెయిన్ యుద్ధాన్ని నివారించాలి. అమెరికా తదితర దేశాలు ఇంకా ఉక్రెయిన్‌ను రెచ్చగొట్టే యత్నాలను ఆపాలి. అప్పుడే ప్రపంచ దేశాలకు శాంతి కలుగుతుంది. మూడో ప్రపంచ దేశాలు మరింత దెబ్బతినకుండా చూడాలి. ఉక్రెయిన్ యుద్ధసంక్షోభ ఫలితంగా ఇంధన ధరలు పెరిగిన ప్రభావం ఎరువుల ఉత్పత్తిపై కనిపిస్తుందని పరిశోధకుల అంచనా. ఇలాగే యుద్ధం కొనసాగితే ఆహార సంక్షోభం కూడడా పెరుగుతుంది. దీనిని నివారించకుంటే తీవ్ర పరిణమాలు ఉంటాయన్న హెచ్చరికలు వస్తున్నాయి. ఉక్రెయిన్ యుద్ధ ఫలితంగా ఇప్పటికే అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్, వంటచమురు ధరలకు రెక్కలు వచ్చాయి. త్వరలో ఈ ప్రభావం ప్రపంచ ఆహార వ్యవస్థపై పడుతుందని ఆందోళనలున్నాయి. తాజాగా ఈ ప్రభావం ఎరువుల ఉత్పత్తిపై పడుతుందని, దీంతో ఒక్కమారుగా వీటి ధరలు పెరిగి పంట ఉత్పత్తి భారీగా క్షీణిస్తుందని అంచనా వేస్తున్నారు. ఎరువుల ఉత్పత్తి తగ్గడం తత్ఫలితంగా ఆహార పదార్థాల ఉత్పత్తి తగ్గడం కలిసి అంతిమంగా ప్రపంచ ఆహార భద్రతను ప్రమాదంలోకి నెడతాయని ప్రపంచం ఆందోళన చెందుతోంది. ఆయాదేశాల ప్రభుత్వాలు తక్షణం తగిన చర్యలు తీసుకోకపోతే చాలామంది కరువు రక్కసికి బలికాక తప్పదని నిపుణుల హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా మనదేశంలో ప్రజలను బతికించుకోవాలంటే ప్రభుత్వాలు ముందుగా మేలుకొని ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి పెట్టడం, దేశీయంగా ఎరువుల ఉత్పత్తిని పెంచడం, పేదరిక రేఖకు దిగువన ఉన్నవారికి తగినంత ఆహార భద్రత కల్పించడం, సరిపడా ఆహారధాన్యాలను సమీకరించి నిల్వ చేసుకోవడం తదితర చర్యలు చేపట్టాలని సూచించారు. ఇంధన ధరల పెరుగుదల అమ్మోనియా ఉత్పత్తిపై ప్రభావం చూపనుంది. అలాగని ఎరువులు తక్కువగా వాడితే దాని ప్రభావం దిగుబడి, నాణ్యతపై పడుతుంది. ఇంధన ధరల పెరుగుదల ప్రభావంతో ఎరువుల రేట్లు విపరీతంగా పెరిగి ఉంటాయి. దీనివల్ల రైతు తక్కువగా ఎరువులు కొనుగోలు చేయడం జరగవచ్చని, ఇది కమతంలో పంట దిగుబడి తగ్గడానికి దారితీస్తుందని విశ్లేషించారు. ప్రపంచ ఎరువుల ఉత్పత్తికి అవసరమైన ముడి పదార్ధాల సరఫరా అత్యధికంగా రష్యా, ఉక్రెయిన్ నుంచి జరుగుతుంది. యూరప్‌లో అతిపెద్ద ఎరువుల ఉత్పత్తిదారైన యారా కంపెనీ అవసర ముడిపదార్థాలను ఉక్రెయిన్ నుంచి కొంటుంది. సంక్షోభం కారణంగా ఉక్రెయిన్ పతనమవడం, రష్యాపై ఆంక్షలు విధించడం ముడిపదార్ధాల సరఫరాపై ప్రభావం చూపనున్నాయి. బెలారస్, రష్యాలు ప్రపంచ పొటాషియం ఉత్పత్తిలో మూడోవంతును ఉత్పత్తి చేస్తున్నాయి. ఎరువుల తయారీలో పొటాషియం కూడా కీలకపాత్ర పోషిస్తుంది. మొత్తంగా ట్రంపం ఇప్పుడుఉన్న పరిస్థితులను దారికి తెచ్చే ప్రయత్నాలు తీవ్రంచేయాల్సి ఉంది. రషా-ఉక్రెయిన్ యుద్ధం అగితే తప్ప సాధారణ స్థితికి వచ్చేలా లేదు. ప్రపంచల ఏదాలపై తీవ్ర ప్రబావం చూపుతున్న ఈపరిణమాలను ప్రతి ఒక్కరూ అవగాహన చేసుకోవాలి. ప్రధానంగా భారత ఆర్థిక వ్యవస్థ అతలాకుతలం అవుతోంది. ద్రవ్యోల్బణం కట్టడి కావడం లేదు. ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. దేశీయంగా వంటనూనెలకు ప్రోత్సాహం దక్కడం లేదు. దేశీయంగా ఆహారధాన్యాల స్వయం సమృద్ధి సాధించినా దిగుబడులపై ఆధారపడడంతో మనదేశం భారీ మూల్యం చెల్లించుకుంటోంది. ఈ దశలో మన పాలకులు గట్టి నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. దేశీయంగా పంటలకు ప్రోత్సాహకాలు పెంచాలి. పంటించిన పంటలను గిట్టుబాటు ధరలు ఇచ్చి కొనుగోలు చేయాలి. వీటిని ప్రజలకు తక్కువ ధరలకు సరఫరా చేయగలగాలి. అప్పుడే దేశంలో ఆర్థికవ్యవస్థ బలోపేతం కాగలదు. ప్రజలకు ఆహారపదార్థాలు అందుబాటులోకి రాలవు. అందుకు కఠిన చర్యలు తీసుకుని ముందుకు సాగితే మన ఆర్థిక వ్యవస్థ నిలదొక్కుకోగలదు.

## పురుడు పోసుకున్న రాజీవ్ యువవికాసం

మొదటిపేజీ తరువాయి..

రాష్ట్రంలో 50లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, 43 లక్షల కుటుంబాలకు రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నామన్నారు. త్వరలోనే స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్న 65 లక్షల మంది మహిళలకు 1.20 కోట్ల నాణ్యమైన చీరలు పంపిణీ చేయనున్నట్లు- సీఎం వెల్లడించారు. రాష్ట్రంలోని ఆడబిడ్డల ఆత్మగౌరవాన్ని నిలబెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. దేశానికి స్వాతంత్య్రం వచ్చిన ఇన్నేళ్లలో ఇప్పటివరకూ కులగణన జరగలేదు. సమాజానికి ఎక్స్ రే వంటి కులగణన దేశమంతా జరగాలని రాహుల్ గాంధీ చెప్పారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ.. అసెంబ్లీలో బిల్లు కూడా ప్రవేశపెట్టాం. ఎస్సీల వర్గీకరణ కోసం 35 ఏళ్లుగా ఉద్యమం సాగుతోంది. దశాబ్దాలుగా నానుతున్న ఎస్సీ వర్గీకరణపై కూడా అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టాం. అబద్ధాల పునాదుల మీద మేము ప్రభుత్వాన్ని నడపలేం. గత ప్రభుత్వం భారీగా అవినీతి, దుబారాకు పాల్పడింది. దుబారా ఖర్చులను తగ్గించుకుంటూ పథకాన్ని ప్రారంభించారు. సోమవారం నాడు.. తెలంగాణలో రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రారంభించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ స్కీమ్‌ను లాంఛనంగా ప్రారంభించారు. అసెంబ్లీ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో రాజీవ్ యువ వికాసం పథకాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్‌లు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగ యువత కోసం ఈ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చింది. ఈ పథకం ద్వారా 5 లక్షల మందికి రూ. 6 వేల కోట్ల రాయితీ రుణాలు మంజూరు చేయనున్నారు. ఒక్కో లబ్దిదారుడికి రూ. 4 లక్షల వరకు రుణం మంజూరు చేయనున్నారు. 60 నుంచి 80 శాతం వరకు రాయితీతో ఈ రుణాలు మంజూరు చేయనున్నారు. ఏప్రిల్ 5వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఏప్రిల్ 6వ తేదీ నుంచి మే 31వ తేదీ వరకు దరఖాస్తుల పరిశీలన జరుగుతుంది. జూన్ 2వ తేదీన రాయితీ రుణాలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయనుంది. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజున రుణాలు మంజూరు చేయనుంది ప్రభుత్వం. 5 లక్షల మంది యువతకు రూ 6 వేల కోట్లు- ఇవ్వనుంది ప్రభుత్వం. రాజీవ్ యువ వికాసం పథకం



అప్పులు చెల్లిస్తున్నాం. ఒక్క ఇసుక విక్రయంలోనే రోజువారీ ఆదాయం రూ.3 కోట్లు పెరిగిందని వివరించారు. రాష్ట్రంలో జీఎస్టీ వసూళ్లలో 17 శాతం పెరుగుదల నమోదైంది. ధరల పెరుగుదలను నియంత్రించడంలో తెలంగాణ దేశంలోనే నంబర్ వన్‌గా ఉందని సిఎం అన్నారు. నాకు పరిపాలనపై పట్టు రాలేదని కొందరు అంటున్నారు. మంత్రివర్గం నుంచి మంత్రులను తొలగిస్తేనే.. పట్టు ఉన్నట్లా? అధికారులను తొలగించి, బదిలీలు చేస్తేనే పాలనపై పట్టు- సాధించినట్లు అవుతుందా?ఎలాంటి ఆరోపణలు లేకుండా ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తున్నాం. ప్రభుత్వ పథకాల్లో పారదర్శకంగా వ్యవహరించాలని మా ఎమ్మెల్యేలకు.. అసలైన అర్హులకు పథకాలు తప్పకుండా వర్తింపజేయాలని అధికారులకు చెబుతున్నాను. అన్నింటినీ సవ్యంగా సరిదిద్దుకుంటూ ముందుకు వెళ్లడమే నా విధానం. అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వంపై నమ్మకం కలిగించడమే మా లక్ష్యం అని సీఎం అన్నారు.

డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తూనే స్వయం ఉపాధి కల్పించాలనేదే ప్రభుత్వ లక్ష్యం. యువ వికాసం పథకాన్ని ఉపయోగించుకొని యువత ఉపాధి కల్పించుకోవాలి. ఉద్యోగాలు లభించక గ్రామీణ యువత ఇబ్బందులు ఎదుర్కొంటోంది. యువ వికాసం పథకాన్ని గ్రామీణ యువత సద్వినియోగం చేసుకోవాలి. ఏడాది వ్యవధిలోనే గ్రూప్-1 పరీక్షలు నిర్వహించి ఫలితాలు కూడా ఇచ్చాం. రాష్ట్రంలో ఒకప్పుడు ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలని ధర్నాలు జరిగేవి. ఇప్పుడు నోటిఫికేషన్ల మధ్య కొంత గ్యాప్ ఇవ్వాలని ధర్నాలు జరిగే రోజులొచ్చాయి. యువతకు ప్రభుత్వ, ప్రైవేటు- ఉద్యోగాల కల్పనతో పాటు- స్వయం ఉపాధిపైనా రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించిందని భట్టి అన్నారు. రాజీవ్ యువ వికాసం' పథకంలో భాగంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ- నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయం చేయనుంది. యువ వికాసానికి ఇవాళ్టి నుంచి ఏప్రిల్ 4 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఏప్రిల్ 6 నుంచి మే 30 వరకు లబ్ధిదారుల ఎంపిక, యూనిట్ల కేటాయింపు ప్రక్రియ ఉంటుంది.ఎన్నికల వేళ ఇచ్చిన హామీల్లో ఒక్కో హామీని నెరవేరుస్తూ వస్తోంది కాంగ్రెస్ ప్రభుత్వం. ఆరు హామీల్లో భాగంగా ఇప్పటికే కొన్ని పథకాలు ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వం.. తాజాగా సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మరో

అమలు చేస్తే.. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి సగటు-న 4,200 మందికి లబ్ధి చేకూరుతుందని ప్రభుత్వ వర్గాలు అంచనా వేస్తున్నాయి. తెలంగాణలో ఒకప్పుడు ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలని ధర్నాలు జరిగేవి.. కానీ ఇప్పుడు నోటిఫికేషన్ల మధ్య కొంత గ్యాప్ ఇవ్వడంటూ ధర్నాలు జరిగే రోజులు వచ్చాయని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలోని యువతకు ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాలతో పాటు స్వయం ఉపాధి కల్పించడంపై దృష్టి సారించామని ఆయన తెలిపారు. ఇందులో భాగంగానే రాజీవ్ యువ వికాసం స్కీమ్ ప్రారంభించామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగ యువత కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి సోమవారంప్రారంభించారు. అసెంబ్లీ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమంలో డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, జూపల్లి, ఎమ్మెల్యేలు కూనంనేని, అక్బరుద్దీన్ ఓవైసీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కార్పొరేషన్ల ద్వారా పథకాలు ప్రకటించారు కానీ నిధులు ఇవ్వలేదు.. స్కీములు అమలు చేయలేదని విమర్శించారు. జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాల భర్తీ జరగాలని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారని అన్నారు. గత దశాబ్ధ కాలంలో రాష్ట్రంలో గ్రూప్ 1 పోస్టుల భర్తీ జరగలేదని.. కానీ మేం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే గ్రూప్ 1 పరీక్ష నిర్వహించి ఫలితాలు విడుదల చేశామని పేర్కొన్నారు. టీ-జీపీఎస్ నుంచి ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇస్తున్నామన్నారు. యువతకు ఓ వైపు ఉద్యోగాలు కల్పిస్తూనే.. మరోవైపు స్వయం ఉపాధికి ప్రాధాన్యమిస్తున్నామని చెప్పారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ స్వయం ఉపాధికి ఒక్క పథకం కూడా అమలు చేయలేదని మండిపడ్డారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు సెల్ఫ్ ఎంఎ÷-లాయిమెంట్ కోసమే రాజీవ్ యువ వికాసం పథకం తీసుకొచ్చామని తెలిపారు. ఇప్పటి వరకు ఎక్కడా ఒకేసారి 5 లక్షల మంది యువతకు రూ.6 వేల కోట్ల రుణాలివ్వలేదన్నారు. రాజీవ్ యువ వికాసం స్కీమ్ ప్రారంభోత్సవ తేదీ నుంచి యువతకు రుణాలు మంజూరు చేసే వరకు పక్కాగా తేదీలు ప్రకటించామని అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం (జూన్ 2) రోజున 5 లక్షల మంది యువతకు రుణాలిస్తామని తెలిపారు. రాష్ట్ర యువత భవిష్యత్ కోసమే రాజీవ్ యువ వికాసం స్కీమ్ అని పునరుద్ఘాటించారు.

## తెలంగాణ ప్రతినిధుల లేఖలకు ఆమోదం

మొదటిపేజీ తరువాయి..

నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేయడం.. టీటీడీ కూడా సిఫార్సు లేఖలకు అనుమతిస్తామని చెప్పినా.. అది కార్యరూపం దాల్చకపోవడంతో.. టీటీడీ అధికారులపై విమర్శలు పెరిగాయి.. ఈ నేపథ్యంలో.. తెలంగాణ ప్రజాప్రతినిధులకు శుభవార్త చెప్పింది టీటీడీ.. మార్చి 24వ తేదీ నుంచి తెలంగాణ ప్రజా ప్రతినిధులు సిఫార్సు లేఖలు స్వీకరించబోతోంది అయితే, తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలపై సోమవారం, మంగళవారాల్లో బ్రేక్ దర్శనాలు కల్పించనున్నారు. ఇక, బుధవారం ,గురువారం రోజుల్లో తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలపై 300 రూపాయల ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్లను జారీ చేయనున్నట్టు తిరుమల తిరుపతి దేవస్థానం స్పష్టం చేసింది.

## ఎంపీలకు రాష్ట్రపతి అల్పాహారవిందు

మొదటిపేజీ తరువాయి..

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి స్పీకర్ ఓం బిర్లాతోపాటు- కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, జేపీ నడ్డా తదితరులు హాజరయ్యారు. అలాగే ఏపీ, కేరళ, కర్ణాటక, హర్యానాకు చెందిన ఎంపీలు ఈ అల్పాహార విందుకు విచ్చేశారు. ఈ అల్పాహార విందుకు ఆహ్వానించినందుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఎంపీలు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

## గ్రీన్‌కార్డ్ హోల్డర్లకు వేధింపు

మొదటిపేజీ తరువాయి..

ఎయిర్ పోర్టులో గ్రీన్ కార్డులు సబ్మిట్ చేయకపోతే రాత్రంతా ఎయిర్ పోర్టులోనే నిర్బంధిస్తున్నట్లు సమాచారం.అయితే.. గ్రీన్ కార్డు హోల్డర్స్ ని నిర్బందించే అధికారం ఎయిర్‌పోర్టు అధికారులకు లేదని.. ఈ అంశంపై కోర్టుకెళ్లే హక్కు గ్రీన్ కార్డు హోల్డర్స్ కి ఉందని.. ఇండియన్ ఎంబసీ అధికారులు అంటున్నారు. అమెరికా అధికారుల బెదిరింపులకు భయపడొద్దని.. గ్రీన్ కార్డులు ఎయిర్పోర్టులో సబ్మిట్ చేయాల్సిన అవసరం లేదని అంటున్నారు.

## ఓయూ క్యాంపస్‌లో విద్యార్థుల ర్యాలీ

మొదటిపేజీ తరువాయి..

ఆవరణలోని అంబేద్కర్ విగ్రహానికి నివాళు లర్పించేందుకు వెళ్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో విద్యార్థులు ఓయూ వీసీ, ప్రభుత్వం, పోలీసులకు వ్యతిరేకంగా నినదించారు. పోలీసులు అడ్డుకోగా విద్యార్థులు ప్రతిఘటించారు. ఈ నేపథ్యంలో ఇరుపక్షాల మధ్య తీవ్ర తోపులాట చోటు-చేసుకుంది. అక్కడ ఉన్న విద్యార్థి నాయకులను అందర్నీ పోలీసులు బలవంతంగా అదుపులోకి తీసుకొని అంబర్‌పేట,నల్లకుంట పోలీస్ స్టేషన్‌లకు తరలించారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు మాట్లాడుతూ.. యూనివర్సిటీలను నిర్వీర్యం చేసే కుట్ర రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిది అని ఆరోపించారు. వర్సిటీలో విద్యార్థులను భయభ్రాంతులకు గురి చేసే పని ప్రభుత్వం చేస్తోందని మండిపడ్డారు. ఉస్మానియా ఉద్యమ స్ఫూర్తి ముఖ్యమంత్రి కి ఏం తెలుసని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇకనైనా కక్షపూరిత రాజకీయ పాలన మానుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు ఓయూ విద్యార్థులను వాడుకున్నది నిజం కాదా అని ప్రశ్నించారు. ఉస్మానియా విద్యార్థులతో బస్సు యాత్ర చేయించింది అప్పుడే మర్చిపోయారా అని దుయ్యబట్టారు. తమ హక్కుల కోసం పోరాడే విద్యార్థులను అణగదొక్కేందుకు ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టు- కొని నిర్బంధం చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటి-కై-నా అధికారులు జారీ చేసిన సర్క్యులర్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల రాజ్యాంగ హక్కులను అణిచివేసేందుకు నియంతృత్వ మార్గాలను ఎంచుకున్న ఓయూ వైస్ ఛాన్సలర్ చర్యలను తీవ్రంగా ఖండించారు. వైస్ ఛాన్సలర్ ఎం.కుమార్ తీరు నియంతృత్వ పోకడలతో ఉన్నదని మండిపడ్డారు. యూనివర్సిటీ-లలో ప్రజాస్వామ్య చర్చలు, పరిశోధనలు సహజమైన అంశమని గుర్తు చేశారు.దేశంలో, రాష్ట్రంలో సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక, రాజకీయ అంశాల్లో అన్యాయం జరిగితే ఓయూ విద్యార్థులు స్పందిస్తారని చెప్పారు. తెలంగాణ ఉద్యమం మొదలు అనేక ప్రజాస్వామ్య ఉద్యమాలకు ఓయూ వేదికగా ఉన్నదని గుర్తు చేశారు. విద్యార్థులు తమ సమస్యల పరిష్కారానికి, రాజ్యాంగం కల్పించిన హక్కుల అమలుకు ఉద్యమాలు నిర్వహిస్తారనే కనీస అవగాహన లేకుండా సర్క్యులర్ జారీ చేయడం అధికారుల అజ్ఞానానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. ఓయూ అభివృద్ధికి, ఓయుకు నిధులు కోసం ఓయూ విద్యార్థి సంఘాలు, ప్రొఫెసర్లు ఉద్యమించడం సాధారణమేనని చెప్పారు. కానీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ మాత్రం విద్యార్థుల సంక్షేమం గాలికొదిలి, యూనివర్సిటీ- అస్తిత్వానికి వ్యతిరేకంగా విద్యార్థులపై చెత్త నిర్ణయాలు రుద్దాలని చూస్తున్నారని దుయ్యబట్టారు. వర్సిటీ-లో అకడమిక్ వాతావరణ కాపాడటం అంటే విద్యార్థులకు అవసరమైన టీ-చర్ పోస్టుల భర్తీ గురించి మాట్లాడటమని అభిప్రాయపడ్డారు. కానీ అధికారులకు విద్యాసదుపాయాలు, వసతులు మెరుగు పరచడం అనే కనీస అవగాహన లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

# రిజర్వేషన్లకు సై

మొదటిపేజీ తరువాయి..

తావు లేకుండా బలహీన వర్గాలకు న్యాయం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. అసెంబ్లీలో ఆమోదానికి బీసీ రిజర్వేషన్ బిల్లు వచ్చింది. ఈ బిల్లు ఆమోదం కోసం చర్చ జరిగింది.

ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 42 శాతానికి బీసీ రిజర్వేషన్లు పెంచాలని నిర్ణయించి.. ఈ బిల్లు పెట్టామని పేర్కొన్నారు. అలాగే రాజకీయంగానూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామన్నారు. బీసీలకు రిజర్వేషన్లపై పార్టీలకతీతంగా ఐక్యంగా ఉన్నారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. 1979లోనే ఈ రిజర్వేషన్ల కోసం మండల్ కమిషన్ వేశారని గుర్తు చేశారు. మండల్ కమిషన్‌తోనే బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత అని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ శాసనభలో కీలక బిల్లులను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. రాష్ట్రంలో సామాజిక వర్గాల సంక్షేమాన్ని కాంక్షిస్తూ ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో పాటు- దేవాదాయ చట్ట సవరణ బిల్లులను ప్రభుత్వం సభ ముందుకు తీసుకొచ్చింది. బీసీ రిజర్వేషన్ల బిల్లుకు భారాస సంపూర్ణ మద్దతు ఇస్తుందని మాజీ మంత్రి, ఆ పార్టీ ఎమ్మెల్యే హరీశ్‌రావు తెలిపారు. బీసీలకు విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చినప్పుడు, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల ఫలాలు అందినప్పుడే బీసీలు సంతోషిస్తారని అన్నారు. ఈ అంశంపై శాసనసభలో ఏకగ్రీవ తీర్మానానికి, పార్లమెంట్‌లో పోరాటానికి భారాస కలిసి వస్తుందన్నారు. బీసీ రిజర్వేషన్ల బిల్లుకు ఏకగ్రీవంగా మద్దతు తెలుపుతూ ఓటేస్తామని చెప్పారు. బిల్లుపై రాహుల్ గాంధీ పార్లమెంట్‌లో ఒత్తిడి తీసుకురావాలని హరీశ్‌రావు కోరారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును మంత్రి దామోదర రాజనర్సింహా, బీసీ రిజర్వేషన్ల బిల్లును మంత్రి పొన్నం ప్రభాకర్ సభలో ప్రవేశపెట్టారు. దేవాదాయ చట్టసవరణ బిల్లును మంత్రి కొండా సురేఖ శాసనసభ ముందుకు తీసుకొచ్చారు. వీటితో పాటు- తెలుగు యూనివర్సిటీ-కి సురవరం ప్రతాప్‌రెడ్డి పేరు పెట్టే బిల్లును ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఆ తర్వాత వీటిపై పలువురు సభ్యులు మాట్లాడారు. అనంతరం ఈ బిల్లులు సభ ఆమోదం పొందినట్లు- స్పీకర్ ప్రసాద్‌కుమార్ ప్రకటించారు. జనాభా లెక్కన రిజర్వేషన్లు ఉండాలని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆలోచన అని బీజేఎల్పీ ఉపనేత పాయల్ శంకర్ అన్నారు. పూలే వారసులం అయిన బీసీలకు చదువులు దక్కడం లేదు.. తాము కరిగిపోతూ సమాజానికి సేవ చేస్తున్నాం.. అవకాశాలు మాత్రం బీసీలకు రావడం లేదు.. గత పాలకులు 7లక్షల కోట్ల అప్పులు చేశారు.. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఆ అప్పు మరింత పెరిగింది.. లక్షల కోట్ల రూపాయల అప్పు బీసీలపై పెట్టారు అని ఆయన ఎద్దేవా చేశారు. 2 కోట్లకు పైగా ఉన్న బీసీలకు ఎంత ఉపాధి దక్కుతుంది, ఎన్ని నిధులు ఇస్తున్నారు అని ప్రశ్నించారు. బీసీలకు ఈ పరిస్థితి ఎందుకు వచ్చింది.. 60 శాతం బీసీలకు స్థానిక సంస్థల ప్రతినిధులు అయితే సరిపోదు.. శాసనసభలో కూడా ప్రాతినిధ్యం కావాలని డిమాండ్ చేశారు. రెండు పార్టీలు ఆడుతున్న నాటకంలో బీసీలు బలి అవుతున్నారని పాయల్ శంకర్ పేర్కొన్నారు. ఇక, మతపరమైన రిజర్వేషన్లు చెల్లవని హైకోర్టు కొట్టివేసిందని శంకర్ తెలిపారు. దీనిపై సుప్రీం కోర్టులో స్టే కొనసాగుతుంది.. టెక్నికల్ గా కూడా ఆలోచన చేయాలని కోరుతున్నాను.. అలాగే, అడ్వకేట్ జనరల్ గా బీసీలకు అవకాశం రావడం లేదు.. రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో ఉన్న రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలి అన్నారు. ఆ మేరకు ఆదేశాలు ఇచ్చి సీఎం చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు. జడ్జి నియామకంలో కొలీజియంకు పంపే పేర్లలో అన్యాయం జరుగుతుంది.. కామారెడ్డి డిక్లరేషన్ మేరకు 7నుంచి 8 వేల కోట్ల రూపాయలు వస్తాయని అనుకున్నాం.. 22 ఓట్లు ఉన్న ఓ ఇంట్లో 5 పదవులు ఉన్నాయి.. అలాగే, నల్గొండ జిల్లా నేతలకు ఒక్క ఇంట్లినే రెండు మూడు పదవులు ఉన్నాయని ఆరోపించారు. 19 మంది మాత్రమే బీసీలు ఉన్నారంటే అందరూ అర్థం చేసుకోవాలి.. బీసీల ఆత్మగౌరవ భవనాల్లో కూడా అన్యాయం జరిగింది.. ఎవరితోనూ సంబంధం లేదు.. బీసీలకు జరిగిన అన్యాయంపై మాట్లాడుతాను అని పాయల్ శంకర్ చెప్పుకొచ్చారు. ఇక, భవిష్యత్తులో బీసీలకు మంచి జరగాలనేదీ ఈ బిల్లు ఉద్దేశం అని బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ తెలిపారు. కాగితాల మీద కార్పొరేషన్లు ఇస్తే బ్రతుకులు మారవు.. 33 జిల్లాలను పాలిస్తున్న మీకే ఇంత ఆతృతగా ఉంటే దేశంలో ఇన్ని రాష్ట్రాలు దేశాన్ని పాలిస్తున్న మాకెంత ఆతృత ఉంటుందని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు సహేతుకం అయితే రిజర్వేషన్లు పెంచుకోవచ్చని చెప్పింది.. అప్పుడు సుప్రీంకోర్టులో సరైన వాదనలు వినిపించి ఉంటే ఆ తీర్పు వచ్చేది కాదు.. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం సరైన వాదనలు వినిపించింది కాబట్టి ఎస్సీ వర్గీకరణ జరుగుతుంది.. సుప్రీంకోర్టు తీర్పును బూచిగా చూపించి తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు.. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు కోర్టును ఒప్పించగలిగాం.. మా బాధలు అందరికీ తెలియాలి.. కాంగ్రెస్ ఆలోచన తీర్మానం చేసి పంపితే అయిపోతుంది అన్నట్టు- ఉంది.. మంచి పని చేసే ముందు పాజిటివ్ గా ఆలోచన చేయాలి.. చర్చ ప్రారంభానికి ముందే ఇతరులపై ఎందుకు ఆరోపణలు చేస్తున్నారు.. రాజకీయాల్లో బీసీల రిజర్వేషన్లకు మేం మద్దతు ఇస్తున్నామని బీజేఎల్పీ ఉప నేత పాయల్ శంకర్ వెల్లడించారు.

## సొరంగం వద్ద కొనసాగుతున్న సహాయక చర్యలు

### మృతదేహాలను గుర్తించే పనిలో కేరళ డాగ్స్

నాగర్‌కర్నూలు,మార్చి17(సాక్ష్యం): ఎస్ఎల్‌బీసీ టన్నెల్ లోని డీ1, డీ2 ప్రదేశాల్లో సహాయక చర్యలు ముమ్మరం చేశారు. టన్నెల్లో చిక్కుకున్న మిగిలిన ఏడుగురిని గుర్తించడానికి రెస్క్యూ ఆపరేషన్ 24వ రోజుకు చేరుకున్నది. డీ1 ప్రదేశంలో నీటి ఊట భారీగా రావడంతో రెస్క్యూ ఆపరేషన్‌కు ఇబ్బందిగా మారింది. ఏడుగురి మృతదేహాలను గుర్తించడానికి సోమవారం ఉదయం రెస్క్యూ బృందాలతో పాటు- కేరళకు చెందిన క్యాడర్ డాగ్స్ లోపలికి వెళ్లాయి. సోమవారం ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ఆఫీస్ వద్ద నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ , సహాయక బృందాల ఉన్నతాధికారులతో సహాయక చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాద ఘటనలో చిక్కుకున్న వారిని గుర్తించేందుకు సహాయక బృందాలు నిర్విరామంగా సహాయక చర్యలు కొనసాగుతున్నట్లు- జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రమాదంలో చిక్కుకున్నవారు ఉన్న ప్రదేశంగా డీ1, డీ2 ప్రదేశాలను గుర్తించి ఆ ప్రాంతాల్లో సహాయక చర్యలను మరింత వేగవంతం చేశామన్నారు. సహాయక చర్యల్లో అడ్డంకి గా మారుతున్న టన్నెల్ బోరింగ్ మెషిన్ భాగాలను తొలగించే పనులు కొనసాగిస్తూ, ఎస్కావేటర్, రెట్టింపు సహాయక బృందాలతో మట్టిని తొలగించే పనులు వేగవంతం చేసినట్లు- వివరించారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, సింగరేణి మైన్స్ రెస్క్యూ, ర్యాట్ హోల్ మైనర్స్ బృందాలు, డీ 1, డీ2 ప్రదేశాల్లో సహాయక చర్యలను వేగవంతం చేసినట్లు- తెలియజేశారు . ప్రమాద ప్రదేశంలో నీటిని తొలగించేందుకు డి-వాటరింగ్ పక్రియ నిరంతరాయంగా కొనసాగుతుందని వివరించారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్మీ, సింగరేణి మైన్స్ రెస్క్యూ టీ-మ్, నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్, స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్, ర్యాట్ హోల్ మైనర్స్, క్యాడర్ డాగ్స్, హైడ్రా, దక్షిణ మధ్య రైల్వే, జీఎస్ఐ, బృందాల అధికారులు పాల్గొన్నారు.



# రెవెన్యూను సాధించడంలో రేవంత్‌రెడ్డి ఘోర విఫలం

**మొదటిపేజీ తరువాయి..**

హితవుపలికారు. పదిహేనేళ్ళగా రేవంత్ రెడ్డికి జూబ్లీహిల్స్‌లో పత్తాలు ఆడేవారితో గాసిప్స్ నడపటం అలవాటంటూ ఎద్దేవా చేశారు. రాష్ట్ర బడ్జెట్ గురించి చెప్పమంటే.. సీఎం ఢిల్లీకి పంపే మూటల లెక్కలు చెప్తున్నారన్నారు. ఖర్గే, రాహుల్, ప్రియాంకగాంధీ, కేసీ వేణుగోపాల్‌కు డబ్బులు పంపే పనిలో రేవంత్ బిజీ అంటూ వ్యాఖ్యలు చేశారు. బీజేపీ, కాంగ్రెస్ నేతల రహస్య సమావేశాలపై రాజాసింగ్ చేసిన కామెంట్స్‌ను ఎందుకు ఖండించటం లేదని ప్రశ్నించారు. రాజాసింగ్‌ను సస్పెండ్ చేసే దమ్ము బీజేపీకి ఉందా అని అడిగారు. సోషల్ మీడియా ప్రపంచవ్యాప్తంగా ఉన్న వ్యవస్థ అని.. అమెరికాలో ఉన్నవాడు కామెంట్ పెడితే.. ఎలా శిక్షిస్తారు? రేవంత్ చెప్పాలన్నారు. సాగర్ సొసైటీలో ఎంత సమయం గడిపేవాడో కూడా తెలుసన్నారు. ఇప్పటికీ సెల్ఫ్ డ్రైవింగ్ చేసుకుంటూ.. ఉదయ 5 గంటలకు మైహోం బూజాకు రేవంత్ రెడ్డి వెళ్తున్నారన్నారు. బీజేపీ నేతల బాగోతాలు కూడా తన దగ్గర ఉన్నాయన్నారు. పదేళ్ళు అధికారంలోకి ఉన్న తమకు ఎవరు ఎంటో అన్నీ తెలుసన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీలో ఆందోళన అవుతుంటే.. రాహుల్ గాంధీ ఎందుకు స్పందించటం లేదని ప్రశ్నించారు.ఫార్ములా ఈరేసింగ్ కేసును రేవంత్ వదిలిపెట్టినా తాను వదిలిపెట్టేది లేదన్నారు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక.. ఈ రేసింగ్ ఏకపక్ష రద్దుపై విచారణ జరుపుతామన్నారు. ఒలంపిక్స్ నిర్వహణపై ఎంత ఖర్చు అవుతందో రేవంత్‌కు తెలుసా అని అన్నారు. రాష్ట్రాన్ని క్యాన్సర్ రోగితో పోల్చిన సన్నాసికి ఒలంపిక్స్ కావాలా అంటూ మండిపడ్డారు. ఎంఐఎం విషయంలో తాము కూడా తప్పు చేశామన్నారు. ఎంఐఎంకు ఉన్న సంఖ్యా బలమెంత? అక్బరుద్దీన్‌కు ఇస్తోన్న సమయం ఎంత అని ప్రశ్నించారు. అక్బర్ స్పీచ్‌ను పది నిమిషాల్లో క్లోజ్ చేయాలన్నారు. మళ్ళీ అధికారంలోకి వచ్చి... ఈసారి తామేంటో ఎంఐఎంకు చూపిస్తామని హెచ్చరించారు. పదేళ్ళు అధికారంలో ఉండగా.. అక్బరుద్దీన్ తీరును గమనించినట్లు తెలిపారు. అలగటం.. ఏదొక పని చేపించుకోవటం ఆయన నైజమన్నారు. వాళ్ళ పని అయిపోయిందని కాంగ్రెస్ సీనియర్ నేతలే చెప్తున్నారన్నారు. ప్రత్యామ్నాయం బీఆర్ఎస్ అని.. మంత్రులే చెప్తున్నారన్నారు. అందాల పోటీలు పెట్టి.. ఏం సాధించాలనుకుంటున్నారో రేవంత్ చెప్పాలన్నారు. రైతులకు ఇవ్వటానికి లేని డబ్బులు.. అందాల పోటీలకు ఎక్కడవి అని ప్రశ్నించారు. ఫార్ములా ఈ రేసింగ్ నిర్వహిస్తే ఎలా తప్పు అంటూ కేటీఆర్ తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ అసెంబ్లీ వద్ద ఉద్రిక్తత చోటుచేసుకుంది. అసెంబ్లీ ముట్టడికి యత్నించిన బీఆర్ఎస్ కార్యకర్తలను పోలీసులు అరెస్ట్ చేశారు. అయితే ఓయూలో నిరసనలు, ధర్నాలను నిషేధించడాన్ని వ్యతిరేకిస్తూ అసెంబ్లీ దగ్గర బీఆర్ఎస్ కార్యకర్తలు ధర్నాకు దిగారు. ఆ క్రమంలో తమ డిమాండ్లను ప్రభుత్వానికి వినిపించేందుకు కార్యకర్తలు అసెంబ్లీ వైపు దూసుకెళ్లారు. అయితే, ముందుగా అంచనా వేసిన పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి, కార్యకర్తలను అదుపులోకి తీసుకున్నారు. ఉస్మానియా యూనివర్శిటీలో నిరసనలు, ధర్నాలను నిషేధిస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేసింది. ఈ జీవోను వ్యతిరేకిస్తూ అసెంబ్లీ ముట్టడికి బీఆర్ఎస్, విద్యార్థి సంఘాల కార్యకర్తలు యత్నించారు. ఈ నిర్ణయం పట్ల బీఆర్ఎస్ కార్యకర్తలు అసంతృప్తితో నినాదాలు చేస్తూ అసెంబ్లీలోకి దూసుకెళ్లే ప్రయత్నం చేశారు. ఆ క్రమంలో పోలీసులు బీఆర్ఎస్ శ్రేణుల మధ్య వాగ్వాదం, తోపులాట జరిగింది. అదే సమయంలో ఆందోళన చేస్తున్న బీఆర్ఎస్ కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేశారు. అధికార పార్టీ తీరు ప్రజా వ్యతిరేకమని, ప్రభుత్వ నిర్ణయాలు రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా ఉన్నాయని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. శాంతియుతంగా తమ నిరసన తెలుపుతుండగానే పోలీసులు అనవసరంగా జోక్యం చేసుకున్నారని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఓస్మానియా యూనివర్శిటీలోనూ ఉద్రిక్తత నెలకొంది. విద్యార్థి సంఘాలు ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ నిరసనలకు దిగాయి. పోలీసులు అక్కడ కూడా భారీ బందోబస్తు ఏర్పాటు చేసి, నిరసనకారులను అడ్డుకున్నారు.

## తెలుగు వర్సిటీకి సురవరం ప్రతాపరెడ్డి పేరు

**మొదటిపేజీ తరువాయి..**

చెప్పారు. తెలుగు రాష్ట్రాల్లో ఒకే పేరుపై యూనివర్సిటీలు, సంస్థలు ఉంటే పరిపాలనా పరమైన సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశముందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. దాన్ని పరిష్కరించేందుకే రాష్ట్రంలోని యూనివర్సిటీలు, సంస్థలకు తెలంగాణకు సంబంధించిన పేర్లు పెడుతున్నామని చెప్పారు. శాసనసభలో ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్, తెలుగు వర్సిటీ పేరు మార్పు తదితర బిల్లులు ప్రవేశపెట్టిన నేపథ్యంలో సీఎం మాట్లాడారు. చర్లపల్లి రైల్వే టెర్మినల్‌కు పొట్టి శ్రీరాములు పేరు పెట్టాలని కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదిస్తున్నట్లు చెప్పారు. పేరు మార్చినంత మాత్రాన పొట్టి శ్రీరాములు త్యాగాలను తక్కువగా చూడటం లేదన్నారు. ఆయన ప్రాణత్యాగాలను మనం స్మరించుకోవాలన్నారు. పొట్టి శ్రీరాములు వర్సిటీ పేరు మార్చడం ఎవరికీ వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. పొట్టి శ్రీరాములు వర్సిటీ ఏపీలో కొనసాగుతోందన్నారు. తెలంగాణ వచ్చాక అనేక వర్సిటీలకు పేర్లు మార్చుకున్నామని చెప్పారు. తెలంగాణ కోసం పోరాటం చేసిన గొప్ప వ్యక్తులను స్మరించుకోవడం ఎంతో అవసరమన్నారు. తెలంగాణ వచ్చాక ఆర్టీసీ, పబ్లిక్ సర్వీస్ కమిషన్ పేర్లు మార్చుకున్నామని చెప్పారు. కొన్ని వర్సిటీలకు ప్రొఫెసర్ జయశంకర్, కొండా లక్ష్మణ్ బాపూజీ, పీవీ నరసింహారావు పేర్లు పెట్టుకున్నామని తెలిపారు. అదే ఒరవడిలో తెలుగు వర్సిటీ పేరును మారుస్తున్నామ న్నామని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిర్ణయం ఒక వ్యక్తి కోసమో.. ఒక కులం కోసమో కాదన్నారు. సురవరం ప్రతాప్‌రెడ్డి తెలంగాణకు గొప్ప సేవ చేశారని గుర్తు చేశారు. నిజాంకు వ్యతిరేకంగా సురవరం ప్రతాప్‌రెడ్డి పోరాడారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పరిపాలనలో భాగంగా కొన్ని పాలనా పరమైన నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు. రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిన వారిని స్మరించుకుని వారి పేర్లు పెట్టుకున్నామని చెప్పారు. రాష్ట్ర పునర్విభజన తరువాత గత పదేళ్లుగా ఈ ప్రక్రియ కొనసాగుతోందన్నారు. కొన్ని వర్గాలకు కొందరు అపోహలు కలిగించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కేంద్ర పదవుల్లో ఉన్నవారు కూడా ఇలా చేయడం సమంజసం కాదన్నారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీకి కాళోజీ పేరు పెట్టుకున్నామని.. ఇది ఎన్టీఆర్ ను అగౌరవపరిచినట్టు కాదు అని తెలిపారు. ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ యూనివర్సిటీకి ప్రొఫెసర్ జయశంకర్ పేరు పెట్టుకున్నామని చెప్పారు. వైఎస్ పేరుతో ఉన్న హార్టికల్చర్ యూనివర్సిటీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టుకున్నామన్నారు. వెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీకి పీవీ పేరును పెట్టుకున్నామన్నారు. ఇందులో భాగంగానే పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెట్టుకున్నామని చెప్పారు. ఏపీలో ఆ పాత పేర్లతో కొనసాగుతున్న యూనివర్సిటీలకు తెలంగాణలో పేర్లు మార్చుకున్నామన్నారు. ఒకే పేరుతో రెండు యూనివర్సిటీలు ఉంటే పరిపాలనలో గందరగోళం ఉంటుందన్నారు. అందుకే తెలంగాణ రాష్ట్రంలోని యూనివర్సిటీలకు, సంస్థలకు తెలంగాణ పేర్లు పెట్టుకుంటున్నామని వెల్లడించారు. అంతే కానీ వ్యక్తులను అగౌరవపరిచేందుకు కాదని స్పష్టత ఇచ్చారు. విశాల ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలకు బాధ్యతాయుత పదవుల్లో ఉన్నవారు కులాన్ని ఆపాదిస్తున్నారని మండిపడ్డారు. కుల, మత ప్రాతిపదికన విభజించి రాజకీయ ప్రయోజనాలు పొందాలనుకుంటే అది తప్పని అన్నారు. గుజరాత్‌లో సర్దార్ వల్లభాయ్ పటేల్ పేరుతో ఉన్న స్టేడియం పేరు తొలగించి ప్రధాని మోదీ పేరు పెట్టారన్నారు. తాము అలాంటి తప్పిదాలు చేయలేదని.. చేయమని స్పష్టం చేశారు. చర్లపల్లి రైల్వే టెర్మినల్‌కు పొట్టి శ్రీరాములు పేరు పెట్టుకుందామన్నారు. చిత్తశుద్ధి ఉంటే కిషన్ రెడ్డి, బండి సంజయ్ కేంద్రం నుంచి అనుమతులు తీసుకురావాలని అన్నారు. బల్కంపేట నేచర్ క్యూర్ హాస్పిటల్‌కు రోశయ్య పేరు పెట్టుకుందామన్నారు. రోశయ్య సేవలను కీర్తించుకునేలా అక్కడ వారి విగ్రహాన్ని ఆవిష్కరించుకుందామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. 'తెలంగాణ సమాజానికి సురవరం ఎంతో సేవ చేశారు. గోల్కొండ పత్రికను సురవరం నడిపారు. నిజాంకు వ్యతిరేకంగా పోరాడారు. పొట్టి శ్రీరాములు వర్సిటీ పేరు మార్చడం ఎవరికీ వ్యతిరేకం కాదు. దివంగత మాజీ సీఎం రోశయ్య, ఆర్యవైశ్య సమాజం పట్ల ప్రభుత్వానికి అపారమైన గౌరవం, నమ్మకం, విశ్వాసం ఉంది. కులం, మతం పేరుతో రాజకీయ ప్రయోజనాలు పొందాలనుకోవడం సరికాదు. బల్కంపేట్‌లో నేచర్ క్యూర్ ఆస్పత్రికి రోశయ్య పేరు పెడతాం.

## ప్రతిపక్షాలను మాట్లాడనివ్వడం లేదు

**మొదటిపేజీ తరువాయి..**

కాదు.. అసెంబ్లీ అనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి. అసెంబ్లీని అసెంబ్లీలా నడపండి.. గాంధీ భవన్‌లా కాదు అని ఎమ్మెల్యే ఓవైసీ సూచించారు. సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానం



ఇవ్వడం లేదు. ప్రశ్నలు కూడా మార్చుతున్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఈ సభ నుంచి వాకౌట్ చేస్తున్నాం. ఇది గాంధీ భవన్ కాదు.. అసెంబ్లీ అనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి. అసెంబ్లీని అసెంబ్లీలా నడపండి.. గాంధీ భవన్‌లా కాదు అని ఎమ్మెల్యే ఓవైసీ సూచించారు. నాంపల్లిలోని పొట్టి శ్రీరాములు యూనివర్సిటీ పేరు మార్పును బీజేపీ సభ్యులు వ్యతిరేకించారు. కావాలంటే ఉస్మానియా యూనివర్సిటీకి సురవరం పేరు పెట్టుకోవాలి అని అధికార కాంగ్రెస్ పక్షానికి సూచించారు. పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ పేరును ప్రముఖ కవి, ఉద్యమకారుడు సురవరం ప్రతాప్ రెడ్డిగా మారుస్తూ అసెంబ్లీలో మంత్రి దామోదర రాజనర్సింహ బిల్లు ప్రవేశ పెట్టారు. ఈ సందర్భంగా బీజేపీ ఎమ్మెల్యేలు ఏలేటి మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. ఉస్మానియా యూనివర్సిటీకి పేరు మార్చి సురవరం ప్రతాప్ రెడ్డి పేరు పెట్టుకోండి.. కానీ పొట్టి శ్రీరాములు యూనివర్సిటీకి పేరు మార్చకండి అని సూచించారు. అనంతరం బీజేపీ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ.. పొట్టి శ్రీరాములు వర్సిటీ పేరు మార్పు అవివేకమైన చర్య. పొట్టి శ్రీరాములు ఒక ప్రాంతానికి పరిమితమైన నేత కాదు. దళితుల కోసం పోరాటం చేసిన వ్యక్తి పొట్టి శ్రీరాములు. ఉస్మానియా యూనివర్సిటీకి సురవరం పేరు పెట్టాలి. సీఎం చెప్పినట్లు ఏపీలో పొట్టి శ్రీరాములు వర్సిటీ లేదు. పొట్టి శ్రీరాములు పేరుతో దేశంలో ఎక్కడా వర్సిటీ లేదు అని ఎమ్మెల్యే సూర్యనారాయణ పేర్కొన్నారు.

# ఉగ్రవాదంపై ఉమ్మడి పోరు

**మొదటిపేజీ తరువాయి..**

పర్యటన సందర్భంగా రక్షణ రంగంలో రెండు దేశాల మధ్య



సహకారాన్ని కొనసాగించే ఒక ఒప్పందంపై ఇరుదేశాలు సంతకాలు చేశాయి. భారత పర్యటనలో ఉన్న అమెరికా నేషనల్ ఇంటెలిజెన్స్ డైరెక్టర్ తులసీ గబ్బార్డ్ ప్రధాని మోదీతో భేటీ- అయ్యారు. ఈ సందర్భంగా ఉగ్రవాదం, సైబర్ సెక్యూరిటీ వంటి ముప్పును ఎదుర్కోవడంలో సహకారం పెంపొందించే మార్గాలపై చర్చించినట్లు- సమాచారం. సమావేశం సందర్భంగా గబ్బార్డ్‌కు మోదీ గంగా జలం అందజేయగా.. మోదీకి ఆమె రుద్రాక్ష మాల బహూకరించారు. గడిచిన రెండు నెలల్లో ప్రధాని మోదీతో గబ్బార్డ్ రెండోసారి భేటీ కావడం గమనార్హం. అంతకుముందు రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో గబ్బార్డ్ సమావేశమయ్యారు. నిఘా సమాచారాన్ని పంచుకోవడంతోపాటు- భారత్- అమెరికా భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంపై చర్చించారు. ఖలిస్థానీ ఉగ్ర సంస్థ సిక్కు ఫర్ జస్టిస్‌తో పాటు- దాని వ్యవస్థాపకుడు గురుపత్వంత్ సింగ్ పన్నూపైనా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా రాజ్‌నాథ్ కోరారు. అనంతరం జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోబాల్‌తో తులసీ గబ్బార్డ్ ప్రత్యేకంగా భేటీ అయ్యారు.

# కేంద్రానికి వ్యతిరేకంగా తొలి అడుగు

**మొదటిపేజీ తరువాయి..**

చర్చించారు. డీలిమిటేషన్ వల్ల దక్షిణా భారత్ కు జరిగే అన్యాయం.. ఈ విషయంలో కేంద్రంపై ఏ విధంగా ఒత్తిడి తీసుకురావాలనే అంశాలపై



ప్రధానంగా చర్చ చేసినట్లు తెలిసింది. ఈ సమావేశం అనంతరం జానారెడ్డి మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డీలిమిటెషన్‌పై ఉన్న ఆందోళనను అన్ని పార్టీలతో చర్చించి అభిప్రాయాలు తెలుసుకున్నామని అన్నారు. అన్ని పార్టీల అభిప్రాయాలు తెలుసుకోమని ప్రభుత్వం తనకు చెప్పిందన్నారు. డీలిమిటేషన్‌పై ఐక్యంగా పోరాడాలని ప్రాథమికంగా నిర్ణయించామని తెలిపారు. ఇది డీలిమిటేషన్ విషయంలో కేంద్రానికి వ్యతిరేకంగా చేస్తోన్న పోరాటంలో తొలి అడుగు అని పేర్కొన్నారు. భవిష్యత్‌లోనూ ఇలాంటి సమావేశాలు మరిన్ని జరుగు తాయన్నారు. తమిళనాడు సీఎం స్టాలిన్ న్నేతృత్వంలో చెన్నైలో జరగనున్న దక్షిణాది రాష్ట్రాల అఖిలపక్ష సమావేశానికి తెలంగాణ డెలిగేషన్ వెళుతుందని.. ఈ బృందంలో అన్ని పార్టీల నుండి ఒక్కొకరు హాజరవుతారని తెలిపారు. ఇక.. ఈ సమావేశానికి బీఆర్ఎస్, బీజేపీ దుమ్మా కొట్టడంపైన ఆయన స్పందించారు. అఖిల పక్ష సమావేశానికి పార్టీల గైర్హాజరు తాత్కాలికమేనని.. భవిష్యత్తులో అన్ని పార్టీలు కలిసి వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. డీలిమిటేషన్ విషయంలో అందరు కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ పోరాటంలో చివరకు అందరం ఒక్క దగ్గర కలుస్తామని పేర్కొన్నారు. అయితేకాంగ్రెస్ పార్టీకి డిలిమిటేషన్ పై చిత్తశుద్ధి లేదని మీడియాతో జరిగిన చిట్ చాట్ లో బీఆర్ఎస్ నేతలు మాజీ మంత్రులు హరీష్ రావు, కేటీఆర్ మాట్లాడుతూ.. అన్నారు. ఇప్పటికీ కాంగ్రెస్ పార్టీ వైఖరి ఎంటో చెప్పలేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి కేంద్రంలో అధికారం లేదు.. అధికారంలో ఉన్న బీజేపీకి మేము డీ లిమిటేషన్ పై చెప్పాల్సింది గట్టిగా చెప్తాం.. ఇవాళ్టి అఖిలపక్ష సమావేశం ఎందుకు పెట్టారో స్పష్టత లేదని వారు పేర్కొన్నారు. దక్షిణాది రాష్ట్రాలకు జరుగుతున్న వివక్ష, అన్యాయంపై మేము ఎప్పటి నుంచో పోరాటం చేస్తున్నామని హరీష్ రావు, కేటీఆర్ తెలిపారు. ఇక, దక్షిణాది రాష్ట్రాలకు జరుగుతున్న అన్యాయంపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ కంటే ముందే మేము గొంతు ఎత్తామని కేటీ-ఆర్, హరీష్ రావు చెప్పుకొచ్చారు. పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన పాలసీపై కేంద్రానికి మేము చెప్తామని తెలిపారు. అలాగే, ఈ నెల 22వ తేదీన తమిళనాడులో జరిగే దక్షిణాది రాష్ట్రాల జేఏసీ సమావేశంకు మా ప్రతినిధుల బృందం హాజరవుతుందని వెల్లడించారు.

# బీసీ బిల్లు దేశానికే రోల్ మోడల్

### అసెంబ్లీలో చర్చలో మంత్రి పొన్నం

హైదరాబాద ,మార్చి17(సాక్ష్యం):బీసీ బిల్లు దేశానికే రోల్ మోడల్ అవుతుందన్నారు మంత్రి పొన్నం ప్రభాకర్. బీసీ బిల్లుపై అసెంబ్లీలో చర్చ సందర్భంగా మాట్లాడిన ఆయన.. బ్యాక్ వర్డ్ క్లాస్ అంటే సమాజానికి బ్యాక్ బోన్ అని అన్నారు. బీసీ బిల్లును పక్కాగా రూపొందించామన్నారు పొన్నం. బీసీ బిల్లుపై 15 మంది మాట్లాడారు.. బీసీ బిల్లుపై సమగ్రంగా చర్చ జరిగిందన్నారు. బీసీ బిల్లుకు మతమపరమైన రంగు పూయొద్దన్నారు పొన్నం. బీసీ బిల్లుకు న్యాయపరమైన చిక్కులు రాకపోవచ్చన్నారు పొన్నం. బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ అంశాల్లో 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రవేశపెట్టిన బిల్లును అసెంబ్లీ ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ సందర్భంగా మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి.. బడుగులకు అండగా నిలబడ్డ ప్రతి ఒక్కరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. బడుగుల కోసం పార్టీలకు అతీతంగా ఒక్కటవడం అభినందనీయమని అన్నారు. 2017లో గత ప్రభుత్వం బీసీలకు 37శాతం రిజర్వేసన్లు కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసిందని చెప్పారు. ఆ బిల్లును గవర్నర్ కాన్సెంట్ కోసం పంపిందని, గవర్నర్ రాష్ట్ర పతికి పంపారని తెలిపారు. దానిని ఉపసంహరించుకుంటూ.. కొత్త బిల్లును పంపుతున్నట్టు- సీఎం చెప్పారు. 50??? రిజర్వేషన్లు మించొద్దనే నిబంధన ఉందని, దానిపై పార్లమెంటు-లో రాజ్యాంగ సవరణ అవసరమని సీఎం అన్నారు. ఇందుకోసం మనందరం పార్టీలకు అతీతంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని కలుద్దామని సీఎం చెప్పారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్ ప్రధాన మంత్రి అపాయింట్ మెంట్ ఇప్పించాలని సీఎం విజ్ఞప్తి చేశారు. అదే విధంగా పార్లమెంటు-లో ఎలాంటి ఇబ్బంది రాకుండా ఉండేందుకు ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని కూడా కలుద్దామని సీఎం అన్నారు. రాహుల్ గాంధీ అపాయింట్ మెంట్ కోసం పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ప్రయత్నించాలని కోరారు.




NEOGROWTH
Lending simplified. Growth amplified.

**నియోగ్రోత్ క్రెడిట్ ప్రైవేట్ లిమిటెడ్**

**నమోదిత కార్యాలయం:** టైమ్స్ స్క్వేర్, టవర్ ఇ, 9వ అంతస్తు, అంధేరి కుర్లా రోడ్, మరోల్, అంధేరి ఈస్ట్ 400059, టె: 91 22 4921 9999 www.neogrowth.in CIN: U51504MH1993PTC251544

**వేలం/అమ్మకపు నోటీసు** అనుబంధం- IV- A [నియమం 8(6) నిబంధన చూడండి]

**స్థిరాస్తుల అమ్మకానికి వేలం నోటీసు**

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 రూల్ 8(6)తో చదవబడిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 క్రింద**

నియోగ్రోత్ క్రెడిట్ ప్రైవేట్ లిమిటెడ్ (ఇకపై**"సెక్యూర్డ్ క్రెడిటార్"**గా పేర్కొనడం జరుగుతుంది) కు తనఖా పెట్టబడిన స్థిరాస్తులు SARFAESI ACT 2002 లోని సెక్షన్ 13(2) కింద దాని అధీకృత అధికారి నోటీసు జారీ చేసిన తేదీ నుండి 60 రోజుల్లోపు సెక్యూర్డ్ క్రెడిటర్‌కు రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో క్రింద పేర్కొన్న రుణగ్రహీత విఫలమైనందున సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (SARFAESI చట్టం) రూల్ 8(6) & 9 తో చదవబడిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 క్రింద వేలం అమ్మకం నిర్వహించడానికి నోటీసు ఇవ్వబడింది,

సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(1) లోని నిబంధనల ప్రకారం మరియు సెక్షన్ 13 (4) లోని నిబంధనల ప్రకారం మరియు దాని కింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుని, క్రింద పేర్కొన్న తనఖా పెట్టిన ఆస్తి యొక్క భౌతిక స్వాధీనాన్ని **నియోగ్రోత్ క్రెడిట్ ప్రైవేట్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి తీసుకున్నారు.

క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు మరియు హామీదారుల నుండి సెక్యూర్డ్ క్రెడిటర్‌కు చెల్లించాల్సిన వడ్డీ మరియు ఇతర ఒప్పంద బకాయిలతో పాటు వర్తించే వడ్డీ మరియు ఇతర ఛార్జీలు బకాయిలను తిరిగి పొందేందుకు నియోగ్రోత్ క్రెడిట్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన కింద సంతకందారు షెడ్యూల్ చేయబడిన ఆస్తిని **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా" "ఉన్నది ఉన్నట్లుగా" "ఏదయితో ఉందో అది"** ప్రాతిపదికన విక్రయించాలని నిర్ణయించారు.

| క్ర. సం. | లోన్ ఖాతా/యాప్ ID మరియు రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/గ్యారంటర్ పేరు & చిరునామా | బకాయిలు రూ. | డిమాండ్ నోటీసు తేది / స్వాధీనం తేది | రిజర్వ్ ధర / EMD |
|---|---|---|---|---|
| 1. | **Loan Account/App ID- 1176531**<br>1. **7హిల్స్ మెడికల్ అండ్ జనరల్ స్టోర్స్** (యాజమాన్య సంస్థ దాని యజమానులు/ అధీకృత సంతకం ద్వారా), 6-3-665/6 వద్ద, నిమ్స్ హాస్పిటల్ ఎదురుగా, పంజాగుట్ట, హైదరాబాద్ - 500082 తెలంగాణ,<br>2. **రేఖ,** R/o ఫ్లాట్ నెం 202, శ్రీ సాయి నివాస్, ప్రశాంత్ నగర్, కాప్రా, హైటెన్షన్, హైటెన్షన్ రోడ్, హైదరాబాద్ - 500062 తెలంగాణ ,<br>**ఇద్దరూ** : H No 4-35-487, G1, అరుంధతీ నిలయం, బాలకృష్ణ నగర్, కూకట్‌పల్లి, హైదరాబాద్ - 500072 తెలంగాణ. | రూ. 31,98,054.53/- (రూపాయలు ముప్పై ఒక లక్షల తొంభై ఎనిమిది వేల యాభై నాలుగు మరియు యాభై మూడు పైసలు మాత్రమే) 09.09.2024 నాటికి | 24.09.2024 / 23.12.2024 | రూ. 47,25,000/- (రూపాయలు నలభై ఏడు లక్షల ఇరవై ఐదు వేలు మాత్రమే) / రూ. 47,25,000/- (రూపాయలు నాలుగు లక్షల డెబ్బై రెండు వేల ఐదు వందలు మాత్రమే) |
| | **సెక్యూర్డ్ ఆస్తుల వివరణ (స్థిరాస్తి):** బాలకృష్ణ నగర్, కూకట్‌పల్లి గ్రామం, కూకట్‌పల్లి మండై మరియు GHMC కూకట్‌పల్లి సర్కిల్ కింద, మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ 500072, తెలంగాణ "అరుంధతి నిలయం" యొక్క గ్రౌండ్ ఫ్లోర్‌లోని (డోర్ నెం. 4-35-487/An/G1, PTIN నెం. 1240101214) ఫ్లాట్ బేరింగ్ నెం. G-1, దాని 900.0 చదరపు అడుగుల (సాధారణ ప్రాంతాలతో సహా) బిల్టప్ ఏరియాతో పాటు, ఇంటి నెం. 4-35-487, ప్లాట్ నెం. 35, దాని విభజించబడని భూమి వాటా 20.00 చదరపు గజాలు లేదా 16.72 చదరపు మీటర్లు విస్తీర్ణంలో (300.0 చదరపు గజాలలో), సర్వే నెం. 499లో మొత్తం భాగం మరియు పార్శిల్, మరియు సరిహద్దులు: - మొత్తం భూమికి సరిహద్దులు: - తూర్పు-26-0", వెడల్పు రోడ్డు, పశ్చిమం: - ప్లాట్ నెం. 44లో ఇల్లు, ఉత్తరం: -30'-0" వెడల్పు రోడ్డు, దక్షిణం: - ప్లాట్ నెం. 36లో ఇల్లు మరియు ఫ్లాట్ నెం. G-1కి సరిహద్దులు: - తూర్పు-ఫ్లాట్ నెం. G-2, పశ్చిమం: - ప్లాట్ నెం. 44లో ఇల్లు, ఉత్తరం: - పార్కింగ్ మరియు మెట్లు, దక్షిణం: - ప్లాట్ నెం. 36లో ఇల్లు. | | | |
| 2. | **Loan Account/App ID- 1256450 & 1260104 & 1219545**<br>1. **అక్షర బేకర్స్** (దాని యజమానులు / అధీకృత సంతకందారు ద్వారా ఒక యాజమాన్య సంస్థ), H నం -49-41615a11, పద్మ నగర్ ఫేజ్ 2 కుత్బుల్లాపూర్, హైదరాబాద్ - 500054 తెలంగాణ,<br>2. **ఉప్పల షాలిని,** H నం 6-288 P నం 60 రోడ్ నం 3 బ్యాంక్ కాలనీ, సుచిత్ర కుత్బుల్లాపూర్, హైదరాబాద్ - 500054 తెలంగాణ,<br>ఇక్కడ కూడా: Pno-521/P, పద్మ నగర్, ఫేజ్ 2, కుత్బుల్లాపూర్, హైదరాబాద్ - 500054 తెలంగాణ,<br>**ఇద్దరూ** : F నం G-4, గ్రౌండ్ ఫ్లోర్ విష్ణు మాన్య రెసిడెన్సీ, ప్రగతి నగర్, హైదరాబాద్, హైదరాబాద్ - 500072 తెలంగాణ. | రూ. 42,72,300.22/- (రూపాయలు నలభై రెండు లక్షల డెబ్బై రెండు వేల మూడు వందల మరియు ఇరవై రెండు పైసలు మాత్రమే) 09.09.2024 నాటికి | 12.09.2024 / 23.12.2024 | రూ. 49,50,000/- (రూపాయలు నలభై తొమ్మిది లక్షల యాభై వేలు మాత్రమే) / రూ. 4,95,000/- (రూపాయలు నాలుగు లక్షల తొంభై ఐదు వేలు మాత్రమే) |
| | **సెక్యూర్డ్ ఆస్తుల వివరణ (స్థిరాస్తి):** మల్లంపేట గ్రామం & జి.పి., దుండిగల్ గండిమైసమ్మ మండలం, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, తెలంగాణ, హైదరాబాద్ - 502325 1375.0 చదరపు అడుగుల (సాధారణ ప్రాంతం మరియు కార్ పార్కింగ్‌తో సహా) బిల్టప్ ఏరియాతో కూడిన "విష్ణు మాన్య రెసిడెన్సీ" యొక్క సెమీ-ఫినిష్డ్ ఫ్లాట్ నెం. G-4, (గ్రౌండ్ ఫ్లోర్‌లో) యొక్క మొత్తం భాగం మరియు పార్శిల్, 35.0 చదరపు గజాలు (1222.20 చదరపు గజాలలో) విస్తీర్ణంలో విభజించబడని భూమితో పాటు. , ప్లాట్ నంబర్లు 247, 248, 249 /పార్ట్, 258/పార్ట్, 259 & 260, సర్వే నంబర్లు 200, 203, 204, 205, 212, 213, 215/A, 229, 230, 248, 249, 250, 251, 252 & 254, వద్ద నిర్మించబడింది మరియు దీని సరిహద్దులు:- భూమికి సరిహద్దులు:- తూర్పు:-40'-0" వెడల్పు రోడ్డు, పడమర:-40'-0" వెడల్పు రోడ్డు, ఉత్తరం:- పొరుగువారి భూమి, దక్షిణం:-అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్ మరియు ఫ్లాట్ సరిహద్దులు:- తూర్పు:- ఓపెన్ టు స్కై, పడమర:- ఫ్లాట్ నం. G-3, ఉత్తరం:- కారిడార్ మరియు ఫ్లాట్ నం. G-5, దక్షిణం:- ఓపెన్ టు స్కై | | | |
| 3. | **Loan Account/App ID- 1275891 & 1276702 & 1235462**<br>**1.పద్మ యూనివర్సల్ సర్వీసెస్,** (దాని యజమానులు / అధీకృత సంతకందారు ద్వారా ఒక యాజమాన్య సంస్థ), 667, Hmt స్వర్ణపురి కాలనీ, తిరుమలగిరి, మియాపూర్, హైదరాబాద్ - 500049 తెలంగాణ, అలాగే ఫ్లాట్ నెం .101, మొదటి అంతస్తు, Sms లేక్ వ్యూ, ప్లాట్ నెం .130 మరియు 131/పార్ట్, అమీన్‌పూర్ గ్రామం, స్వర్ణపురి కాలనీ, మియాపూర్ వెదిరి పార్క్, హైదరాబాద్ - 502032 తెలంగాణ<br>**2.నవీన్ బాబు పిన్ని &**<br>**3.పిన్ని పద్మ,**<br>క్ర.సం. 2 & 3: ప్లాట్ నెం: 130, 131, & ఫ్లాట్ నెం.101, Sms లేక్ వ్యూ అపార్ట్‌మెంట్ శేరిలింగంపల్లి Hmt స్వర్ణపురి కాలనీ తిరుమలగిరి మియాపూర్ హైదరాబాద్ - 500049 తెలంగాణ. | రూ. 61,55,657.48/- (రూపాయలు అరవై ఒక లక్షల యాభై ఐదు వేల ఆరు వందల యాభై ఏడు మరియు నలభై ఎనిమిది పైసలు మాత్రమే) 23.07.2024 నాటికి | 26.07.2024 / 10.10.2024 | రూ. 52,86,500/- (రూపాయలు యాభై రెండు లక్షల ఎనభై ఆరు వేల ఐదు వందలు మాత్రమే) / రూ. 5,28,650/- (రూపాయలు ఐదు లక్షల ఇరవై ఎనిమిది వేల ఆరు వందల యాభై మాత్రమే) |
| | **సెక్యూర్డ్ ఆస్తుల వివరణ స్థిరాస్తి):** ఆంధ్రప్రదేశ్‌లోని పటాన్‌చెరు మండలం, మెదక్ జిల్లా, అమీన్‌పూర్ గ్రామంలో, జి.పి. అమీన్‌పూర్ కింద, రిజిస్ట్రేషన్ ఉప జిల్లా సంగారెడ్డి, రిజిస్ట్రేషన్ జిల్లా మెదక్ సంగారెడ్డి, హైదరాబాద్ - 502032 తెలంగాణ "SMS లేక్ వ్యూ" సెమీ-ఫినిష్డ్ రెసిడెన్షియల్ ఫ్లాట్ నెం.101, మొదటి అంతస్తు (బిల్డర్ల వాటా) కలిగిన ఆస్తి యొక్క మొత్తం భాగం మరియు పార్శిల్, ప్లాట్ నెం.130 మరియు 131/భాగంలో, సర్వే నెం.182, 183, 184, 185, 186, 187, 188 మరియు 189లలో నిర్మించబడింది, మొత్తం 400 చదరపు గజాల విస్తీర్ణంలో 50.00 చదరపు గజాల విభజించబడని వాటా, 1090 చదరపు అడుగుల ప్లింత్ ఏరియా, (సాధారణ ప్రాంతంతో సహా) ఒక కారు పార్కింగ్ స్థలం, RCCతో కప్పబడిన పైకప్పు మరియు సరిహద్దులు: తూర్పు:-కారిడార్, పశ్చిమం-ఓపెన్ టు స్కై, ఉత్తరం:-ఫ్లాట్ నం.102, దక్షిణం:-ఓపెన్ టు స్కై | | | |
| 4. | **Loan Account/App ID- 1171986 & 1173421**<br>1. **రెయిన్‌బో ఫిల్లింగ్ స్టేషన్,** (దాని యజమానులు / అధీకృత సంతకందారు ద్వారా ఒక యాజమాన్య సంస్థ) బండరైర్యాల్ గ్రామం, సైట్ నం. 191/A/A, అబ్దుల్లాపూపూర్‌మెట్, ఘట్‌కేసర్, హైదరాబాద్, - 501505 తెలంగాణ<br>**ఇక్కడ కూడా:-** ఫ్లాట్ నం.G-4, గ్రౌండ్ ఫ్లోర్, M.K. టవర్స్, సర్వే నం.114/2, బోడుప్పల్ గ్రామం మరియు గ్రామ పంచాయతీ, ఘట్‌కేసర్, మండలం, రంగారెడ్డి జిల్లా, ఉప్పల్, హైదరాబాద్, 500092 తెలంగాణ<br>2. **ఆర్థర్ పాల్ కత్తి,** 3-103/4/11, ఫ్లాట్ నం. G 4, M K టవర్స్, సరస్వతి నగర్ కాలనీ బోడుప్పల్ హైదరాబాద్ - 500092 తెలంగాణ. | రూ. 37,52,800.42/- (రూపాయలు ముప్పై ఏడు లక్షల యాభై రెండు వేల ఎనిమిది వందలు మరియు నలభై రెండు పైసలు మాత్రమే) 26.06.2023 నాటికి | 26.06.2023 / 25.01.2024 | రూ. 46,31,250/- (రూపాయలు నలభై ఆరు లక్షల ముప్పై ఒక వేయి రెండు వందల యాభై మాత్రమే) / రూ. 4,63,125/- (రూపాయలు నాలుగు లక్షల అరవై మూడు వేల ఒక వంద ఇరవై ఐదు మాత్రమే) |
| | **సెక్యూర్డ్ ఆస్తుల వివరణ స్థిరాస్తి):** బోడుప్పల్ గ్రామం మరియు గ్రామ పంచాయతీ, ఘట్కేసర్, రంగారెడ్డి జిల్లా, S.R.O ఉప్పల్ పరిధిలోని ఎం.కె. టవర్స్ యొక్క గ్రౌండ్ ఫ్లోర్‌లో, 975 చదరపు అడుగుల ప్లింత్ ఏరియాతో (సాధారణ ప్రాంతాలతో సహా) విస్తీర్ణంలో సెమీ-ఫినిష్డ్ ఫ్లాట్ నెం.జి-4 యొక్క, 30 చదరపు గజాలు లేదా 25.08 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న భూమిలో, మొత్తం 760 చదరపు గజాలు లేదా 635.36 చదరపు మీటర్ల విస్తీర్ణంలో, విభజించబడని వాటాతో సహా, కింద ఉన్న సర్వే నెం.114/2లోని ప్లాట్ నెం.9, 10, 11 & 12లో మరియు మొత్తం భూమి మరియు సరిహద్దులు ఈ క్రింది విధంగా ఉన్నాయి:-తూర్పు:-25' వెడల్పు గల రోడ్డు, పశ్చిమం:- 25' వెడల్పు గల రోడ్డు, ఉత్తరం:- ప్లాట్ నెం.8 & 13, దక్షిణం:- 30' వెడల్పు గల రోడ్డు, సెమీ-ఫినిష్డ్ ఫ్లాట్ నెం.G-4 కోసం సరిహద్దులు, గ్రౌండ్ ఫ్లోర్‌లో, తూర్పు:- ఓపెన్ టు స్కై, పశ్చిమం:-కారిడార్ & ఓపెన్ టు స్కై, ఉత్తరం:-లిఫ్ట్ & ఓపెన్ టు స్కై, దక్షిణం:- ఓపెన్ టు స్కై | | | |

**(ఎ) బిడ్‌ల సమర్పణకు చివరి తేదీ: 10.04.2025 సాయంత్రం 5:00 గంటలకు**

**(బి) బిడ్‌లు/వేలం ప్రారంభ సమయం & స్థలం: 11.04.2025 ఉదయం 10:00 గంటలకు నియోగ్రోత్ క్రెడిట్ ప్రైవేట్ లిమిటెడ్ 602, లేక్ షోర్ టవర్ 6వ అంతస్తు, రాజ్ భవన్ రోడ్, సోమాజిగూడ, హైదరాబాద్, తెలంగాణ-500082.**

**ఇతర సమాచారం కోసం, శ్రీ ప్రతీక్ వర్మ, అధీకృత అధికారి (మొబైల్ నంబర్ +91-9819325685) ను పైన పేర్కొన్న చిరునామాలో సంప్రదించవచ్చు.**

**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 రూల్ 8(6) & 9(1) ప్రకారం చట్టబద్ధమైన 30 రోజుల నోటీసు**

రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/గ్యారంటర్లు/తనఖాదారులు వేలానికి ముందు తాజా వడ్డీ మరియు అనుబంధ ఖర్చులతో పాటు పైన పేర్కొన్న మొత్తాన్ని చెల్లించాలని ఇందుమూలంగా తెలియజేయబడుతున్నాయి, లేకుంటే పైన పేర్కొన్న తనఖా పెట్టిన ఆస్తి వేలం వేయడం జరుగుతుంది మరియు మిగిలిన బకాయిలు ఏవైనా ఉంటే వడ్డీ/ఖర్చుతో తిరిగి పొందబడతాయి.

**తేది: 18.03.2025**
**ప్రదేశం: తెలంగాణ**

**అధీకృత అధికారి**
**మెస్సర్స్ నియోగ్రోత్ క్రెడిట్ ప్రైవేట్ లిమిటెడ్**

# గుడిబండ గ్రామంలో ఘనంగా 25వ బొడ్రాయి వార్షికోత్సవం



**కోదాడ మార్చి 17** మండల పరిధి లోని పాత గుడిబండ గ్రామంలో 25వ బొడ్రాయి స్థాపిత వార్షికోత్సవ సందర్భంగా సోమవారం ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఏర్పాటు చేసిన జలాభిషేకం కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దకాపు ఎలమర్తి జానకిరామ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ కోదాడ కోదాడ పిఏసిఎస్ ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, తుమాటి నాగిరెడ్డి, నవరొత్తంరెడ్డి, ఇర్ల వెంకట్రాంరెడ్డి, వాచేపల్లి వెంకటేశ్వర రెడ్డి, చింత సత్యనారాయణ రెడ్డి, ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, ఇర్ల వెంకట నర్సిరెడ్డి, వంక వెంకట్ రెడ్డి, మట్ట కృష్ణారెడ్డి, గాయం వీరారెడ్డి,తూమాటి రాఘవరెడ్డి, ఇర్ల నారపురెడ్డి, శివాచారి తదితరులు పాల్గొన్నారు.

# పీడీఎస్ బియ్యం పట్టివేత



**కోదాడ మార్చి 17 (సాక్ష్యం)** అక్రమంగా రవాణా చేస్తున్న 3 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యంను పట్టుకున్నట్లు కోదాడ రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి సోమవారం తెలిపారు. తమ్మరబండపాలెంకు చెందిన సుల్తాని రాము అక్రమంగా ఆటోలో పీడీఎస్ బియ్యంతరలిస్తుండగా రామాపురం క్రాస్ రోడ్డు వద్ద పట్టుకున్నట్లు తెలిపారు. మైల రామిరెడ్డి డిప్యూటీ తహసిల్దార్ పిర్యాదు మేరకు సుల్తాని రాము పై కేసు నమోదు చేసినట్లు కోదాడ రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి తెలిపారు.

# ఆత్మీయతకు, ఐక్యతకు క్రీడా సాంస్కృతిక పోటీలు



**కోదాడ మార్చి 17 (సాక్ష్యం)** కోదాడలో జరుగుతున్న రాష్ట్రస్థాయి విశ్రాంత ఉద్యోగుల క్రీడా సాహిత్య సంస్కృతిక పోటీలు ఆత్మీయతకు ఐక్యతకు ప్రతీకగా నిలుస్తాయని విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దామోదర్ రెడ్డి ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య అన్నారు. సోమవారం కోదాడ పబ్లిక్ క్లబ్ ఆడిటోరియం మైదానంలో రసవత్వంగా నడుస్తున్న క్రీడా సాంస్కృతిక పోటీలను, పర్యవేక్షించి మాట్లాడారు భారతదేశ చరిత్రలోనే కోదాడ లో మొట్టమొదటిసారిగా తెలంగాణ రాష్ట్ర స్థాయి క్రీడా సాంస్కృతిక సాహిత్య పోటీలు నిర్వహించడం చరిత్రలో మైలురాయిగా నిలుస్తుంది అన్నారు. జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సుదర్శన్ రెడ్డి బొల్లు రాంబాబు, యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, అక్కిరాజు వెంకట్రావు, విద్యాసాగర్ రావు, భ్రమరాంబ, రఘు, ఓరుగంటి రవి తదితరులున్నారు.

# భగవంతురెడ్డిని నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు



**సాక్ష్యం వలిగొండ యాదాద్రి జిల్లా** వలిగొండ మండలం లోని సంగెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బద్దం సంజీవరెడ్డి తండ్రి బద్దం భగవంతు రెడ్డి సోమవారం సాయంత్రం మృతి చెందాడు. కాగా వలిగొండ మండల కాంగ్రెస్ నేతలు భగవంతు రెడ్డి పార్థివదేహానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, వలిగొండ పట్టణ అధ్యక్షుడు కంకల కిష్టయ్య, సీనియర్ నాయకులు బత్తిని సహదేవ్, నాయకులు చిలుకూరు సత్తిరెడ్డి, కొండూరు భాస్కర్, కాసుల వెంకటేశం, కొండూరు సాయి, పాలకూర వెంకటేశం, ప్రమోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మజ్జిగ పాకెట్లు అందజేత



**కోదాడ మార్చి 17 (సాక్ష్యం)** కోదాడ వాసవి క్లబ్ ఆధ్వర్యం లో సోమవారం కోదాడ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు,గర్భిణీ స్త్రీలకు,బాలింతలకు 200 మందికి మజ్జిగ ప్యాకెట్లను క్లబ్ అధ్యక్షులు సేకు శ్రీనివాసరావు అందజేశారు. ఆయన మాట్లాడుతూ దాత మదర్ డైరీ డిస్ట్రిబ్యూటర్ కందిబండ నాగేశ్వరరావు, విజయలక్ష్మి సహకారంతో అందించినట్లు తెలిపారు. హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ దశరథ్ నాయక్ మాట్లాడుతూ వాసవి క్లబ్ అందిస్తున్న సేవలు గొప్పవి అని కొనియాడారు. పత్తి నరేందర్, వెంపటి ప్రసాద్, ఐపిసి పబ్బా గీత దేవి, డి పి సి ఇమ్మడి సతీష్ బాబు, ఆర్ సి బెలిదే భరత్, ఆర్ ఇ సి కొండూరు మాధవి, ఆర్ఎస్ రీజియన్ 9 బండారు శ్రీనివాసరావు,డాక్టర్ శ్రీరంగం లక్ష్మణ్, హాస్పిటల్ నర్సులు పాల్గొన్నారు

# భక్తుల ఇంటి వద్దకే భద్రాద్రి శ్రీ సీతారాముల కల్యాణ తలంబ్రాలు

* నర్సంపేట ఆర్ టీసి డిపో మేనేజర్ ప్రసూనలక్ష్మి



**నర్సంపేట మార్చి17 (సాక్ష్యం న్యూస్ ) :** టిజిఎస్ ఆర్టీసీ నర్సంపేట డిపో లాజిస్టిక్స్ ద్వారా భక్తులకు ఇంటి వద్దకే భద్రాచలం శ్రీ సీతా రాముల కళ్యాణ తలంబ్రాలు బుకింగ్ చేసుకునే అవకాశం కల్పించినట్లు డిపో మేనేజర్ ప్రసూనలక్ష్మి తెలిపారు. భక్తులు తలంబ్రాల బుకింగ్ కొరకు నర్సంపేట బస్టాండ్ యందు గల కార్గో డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ నరెందర్ ను లేదా కార్గో ఏజెంట్ వద్ద 151రూపాయలు చెల్లించి బుకింగ్ చేసి రశీదు పొందగలరని తెలిపారు. శ్రీ సీతా రాముల కళ్యాణం అనంతరం మీ ఇంటికి కార్గో ఏజెంట్స్ ద్వారా తలంబ్రాలు అందజేయడం జరుగుతుందన్నారు. భద్రాచలంలోని శ్రీ సీతా రాముల కళ్యాణానికి వెళ్ళ లేని భక్తులు ఇట్టి సదావకాశాన్ని వినియోగించుకుని శ్రీ సీతారాముల ఆశీస్సులు పొందగలరని తెలిపారు. తలంబ్రాల బుకింగ్ కొరకు 9154298763 , 9704991357 గల నంబర్లను సంప్రదించగలరని తెలిపారు.

# ఆత్మారాములును అభినందించిన సిద్ది పేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ



**సిద్దిపేట సాక్ష్యం న్యూస్ :** సిద్దిపేట అదనపు జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా సాదుల ఆత్మరా ములు ను నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జిఓ ఆర్టి నెం 210 1032025 న జారిచేయడం జరి గింది.ఈ సందర్భంగా సోమవారం రోజు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ జిఓ కాపీ ని క్యాంపు కార్యాలయం లో సాదుల ఆత్మ రాములు కు అందజేయడం జరిగింది.సాదుల ఆత్మారాములు తన నియమానికి సహకరించిన జిల్లా దామోదర రాజనర్సింహ,కొండా సురేఖ,పొన్నం ప్రభాకర్ కి,జగ్గారెడ్డి కి, ముఖ్యంగా నియోజవర్గం కాంగ్రెస్ పా ర్టీ ఇంచార్జి పూజల హరికృష్ణ కి,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టి.నర్సా రెడ్డి కి ,చెరుకు శ్రీనివాస్ రెడ్డి కి ధన్యవాదా లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అసి స్టెంట్ గవర్నమెట్ ప్లిడర్ ఎండీ రఫి యిద్దిన్,డీసీసీ లీగల్ సెల్ జీవన్ రెడ్డి, న్యాయవాదులు రేణుక,బైరి ప్రవీణ్, సాదుల సాయి ప్రతాప్,రాకేష్ తదిత రులు పాల్గొన్నారు.

# బెట్టింగ్‌కి అలవాటు పడి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు

* బెంట్టింగ్ లపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగింది
* పోలీస్ కమిషనర్ డాక్టర్ బి అనురాధ



**సిద్దిపేట సాక్ష్యం న్యూస్:** యువత,విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్,గేమ్ యాప్లకి అలవాటు పడి అప్పులపాలై ప్రాణాల మీదకు తెచ్చు కుంటున్నారని,అక్రమ బెట్టింగ్ యాప్స్ లలో బెట్టింగ్ కి పాల్పడిన ,ఆన్లైన్ గేమింగ్ యాప్ లలో గేమ్స్ ఆడిన, ప్రోత్సాహించిన కఠిన శిక్షలు తప్పవని పోలీస్ కమిషనర్ హెచ్చరించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ నేటి సమాజంలో సాంకేతిక పరిజ్ఞానం,సోషల్ మీడియా ప్రభావం బాగా పెరిగింది,ప్రతిఒక్కరికీ ఇంటర్నెట్ అందుబాటులో ఉండడం, కొన్ని సందర్భాల్లో అవగాహన లోపం వల్ల చాలామంది ప్రజలు,యువత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అన్నారు.మోసపూరిత ప్రకటనలు, సందేశాలు చూసి మోసపోతున్నారు, ఆన్లైన్ బెట్టింగులు పెట్టడం,ఆన్లైన్ లో పెయింగ్ గేమ్స్ ఆడటం,గుర్తింపు లేని అంతర్జాల సంస్థల్లో డబ్బు పెట్టుబడుల వల్ల చాలామంది ఆర్థిక నష్టాల బారిన పడుతున్నారని తద్వారా జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని తెలిపినారు.అవగాహన లేక అత్యాశకు పోయి ఆన్లైన్ నందు పెట్టుబడులు పెట్టడం వల్ల కూడా ప్రజలు మోసాలబారిన పడుతున్నారు,బెట్టింగ్ యాప్ లు చాలా ప్రమాదకరమైనవి,వీటిల్లో ఒక్క సారి చిక్కుకుంటే బయటకు రావడం ఇబ్బంది అవుతుంది,యాప్ నిర్వాహ కుల నుండి బెదిరింపులు వస్తాయి అన్నారు.తక్కువ సమయంలో ఎక్కు వ డబ్బులు సంపాదించవచ్చన్న భ్రమ లో యువత,విద్యార్థులు అక్రమ బెట్టిం గ్ యాప్స్,గేమింగ్ యాప్స్ కి బానిస లుగా మరి అప్పులపాలపై ప్రాణాలకు మీదకు తెచ్చుకొని విలువైన ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు.ముఖ్యంగా సోషల్ మీడియా ఇన్ఫ్లున్సర్లు సోషల్ మీడియాలో వీటిని ప్రోత్సహించడం వల్ల యువతలో దీని వ్యసనం పెరుగు తోందని వీటి కట్టడికి జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరు గుతుందన్నారు.అక్రమ బెట్టింగ్ యాప్స్ లలో బెట్టింగ్ కిపాల్పడిన, ఆన్లైన్ గేమింగ్ యాప్ లలో గేమ్స్ ఆడిన,ప్రోత్సాహించిన కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. ఆన్లైన్ బెట్టింగ్,గేమింగ్ యాప్ లు ఆయా యాప్ నిర్వహకుల సూచనల మేరకే ఆపరేట్ చేయబడుతాయని, ఆన్లైన్ గేమింగ్ మాటున ప్రమాదకర మాల్ ప్రాక్టీస్ ఉంటుంది ఫెక్ లింక్స్ తో వ్యక్తి గత సమాచారం, అకౌంట్ వివరాలు తెలుసుకొనే అవకాశం ఉన్నందున గేమింగ్ యాప్ ల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.ఈఅక్రమ బెట్టింగ్ యాప్లను సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేసే ఎవరిపైనా ఉపేక్షించేది లేదని ప్రజలు,యువత అప్రమత్తంగా ఉండి, ఇటువంటి కార్యకలాపాలపై వెంటనే డయల్ 100 కు, స్థానిక పోలీస్ వారికి సమాచారం అందిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.జిల్లాలో సోషల్ మీడియా ఇన్ఫ్లుఎన్సర్లు బాధ్యతా యుతంగా వ్యవహరించాలని,అక్రమ బెట్టింగ్ యాప్లకు సంబంధించి ప్రచారాన్ని చేయవద్దని,ఆన్లైన్ బెట్టింగ్ ,ఆన్లైన్ గేమ్స్ వలన కలిగే పరిణామాల గురించి ప్రజలకు అవ గాహన కల్పించడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు.

# ఎంఎస్ఎంఈ ఇన్నోవేటివ్ స్కీమ్ కింద సిద్ధిపేటలో ఐపిఆర్ అవగాహన




**సిద్దిపేట సాక్ష్యం న్యూస్:** ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖ పరిధిలో ని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ మైక్రో, స్మాల్,అండ్ మీడియం ఎంట్ప్రైజెస్ (ఎన్ ఐ ఎంఎస్ఎంఈ) దాని మేధో సంపత్తి ఫెసిలిటేషన్ సెంటర్ (ఐపీఎ ఫ్సీ) ద్వారా సిద్దిపేటలోని సెట్విన్స్ క్యాంపస్లో మేధో సంపత్తి హక్కుల (ఐపిఆర్) అవగాహన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించింది. ఈ కార్యక్రమాన్ని భారత ప్రభుత్వ అభివృద్ధి కమిషనర్ (డీసీఎంఎస్ ఎంఈ) ఎంఎస్ ఎంఈ ఇన్నోవేటివ్ స్కీమ్ కింద స్పాన్సర్ చేసింది,దీనికి ఎంప్యానెల్ ఐపీఎ ఫ్సీఐ మార్కెటింగ్ భాగస్వామి అయిన శాస్త్రిత్ ఇన్ఫోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ మద్దతు ఉంది.ఈ కార్యక్రమంలో 70 మంది ఔత్సాహిక మరియు ఇప్పటికే ఉన్న వ్యవస్థాప కులు ఉత్సాహంగా పాల్గొన్నారు.మేధో సంపత్తి హక్కులు (ఐపిఆర్) మరియు వ్యాపార వృద్ధి మరియు ఆవిష్కరణల ను ప్రోత్సహించడానికి రూపొందించిన వివిధ ప్రభుత్వ మద్దతు పథకాల ప్రా ముఖ్యతపై వారికి అవగాహన కల్పిం చడం లక్ష్యంగా పెట్టుకున్నారు.ఐపీఎ ఫ్సీలి అధిపతి మరియు ఎన్ ఐఎం ఎస్ఎంఈ లో ఫ్యాకల్టీ సభ్యురాలు వి స్వప్న మాట్లాడుతు...ట్రేడ్మార్క్లు, పేటెంట్లు,కాపీరైట్లు మరియు పారిశ్రా మిక డిజైన్లపై దృష్టి సారించి మేధో సంపత్తి హక్కులపై వివరణాత్మక సెషన్ నిర్వహిస్తున్నమని.వ్యాపార విజయం కోసం ఆవిష్కరణలను రక్షించడం మరియు ఐపిఆర్ ని ఉప యోగించడం యొక్క ప్రాముఖ్యతను ఆమె చెప్పారు. జి.సుదర్శన్ మాట్లాడుతూ .... ఎంఎస్ఎంఈ పథకాలపై అంతర్దృష్టితో కూడిన సెషన్ను నిర్వహించారు. వ్యవస్థాపకులకు మద్దతు ఇవ్వడానికి ఎంఎస్ఎంఈ ఇన్నోవేటివ్ స్కీమ్ కింద అందుబాటులో ఉన్న వివిధ ఆర్థిక ప్రోత్సాహకాలు,నైపుణ్య అభివృద్ధి కార్య క్రమాలు మరియు సబ్సిడీలను వివరిం చారు.

# సంగారెడ్డి జిల్లా రైతు సంఘం మహాసభలను విజయం చేయాలి




ఏ ఐకే ఎస్

**సాక్ష్యం న్యూస్ సదాశివపేట** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలోతెలంగాణ రైతు సంఘం సంగారెడ్డి జిల్లా మహాసభలను ఈనెల 24 తేదీన సదాశివపేటలో జరుపుటకు సంఘం నిర్ణయించింది జరిగిందని తెలంగాణ రైతు రాష్ట్ర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రభు లింగం గౌడ్ ఈరోజు సదాశివపేటలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలోప్రకటించారు ఇట్టి కార్యక్రమానికి అధ్యక్షత సంగారెడ్డి జిల్లా రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె విష్ణు వర్ధన్ రెడ్డి అధ్యక్ష వహించారు ఈ నెల 24 జరిగే జిల్లా మహాసభలకు జిల్లా నుంచి అధిక సంఖ్యలో రైతులు విద్య వేత్తలు యువకులు మహిళా రైతులు పాల్గొని మహా సభాను జయప్రదం చేయాలని కోరారు ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి షఫీ అహ్మద్ ఎం తాజుద్దీన్ పాల్గొన్నారు

# పలు కుటుంబాలకు ఆర్థిక సాయం



**సాక్ష్యం న్యూస్, శివంపేట.**శివంపేట్ మండల కేంద్రంలోని దంతాన్ పల్లి గ్రామానికి చెందిన కన్నారం బుచ్చయ్య కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడం జరిగింది గ్రామస్తుల ద్వారా విషయం తెలుసుకున్న ప్రియతమ నాయకుడు ఆపద్బాంధవుడు శివంపేట్ మండల్ పాక్స్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి వారి కుటుంబానికి తన సొంత డబ్బులు 5000 లు,అదే గ్రామానికి చెందిన గొల్ల బాలయ్య కుటుంబాన్ని పరామర్శించి 5000 లు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు గొల్ల లింగం మరియు గ్రామ కాంగ్రెస్ నాయకులు యువకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లి గొన్నయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం

అందజేసిన బీసీ రాష్ట్ర నాయకులు బండారి గంగాధర్!!



**సాక్ష్యం న్యూస్, శివంపేట.** శివంపేటమండల కేంద్రంలోని పిల్లుట్ల గ్రామానికి చెందిన పిల్లి గోనయ్య మరణించిన విషయం తెలుసుకున్న బిసి రాష్ట్ర నాయకులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నిధి మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్ పిల్లి గొన్నయ్య మృతదేహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది అలాగే వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చీ అంత్యక్రియలకు ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది. అలాగే వారి కుటుంబానికి ఎలాంటి ఇబ్బందులు ఉన్న నాతోని సహాయ సహకారాలు అందిస్తానని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో బండారి ముత్యాలు గుల్లయ్య గారి కిష్టయ్య పిల్లి చంద్రయ్య పిల్లి రామాంజనేయులు కానుకుంట బాలయ్య మాజీ విద్యా కమిటీ చైర్మన్ పిల్లి మధు పిల్లి నరసింహులు పిల్లి మధు గుర్రాల గణేష్ బి జి ఆర్ యువసేన అధ్యక్షులు కుమ్మరి నాగరాజు బండారి సాయి కిరణ్ పిల్లి శివకుమార్ పిల్లి చంద్రయ్య కానుకుంట నర్సింలు తదితరులు పెద్దలు పాల్గొన్నారు.

# నూతన వదూవరులను ఆశీర్వదించిన మోకుదెబ్బ నాయకులు




**నర్సంపేట మార్చి17(సాక్ష్యం న్యూస్ ) :** వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం చలపర్తి గ్రామంలో అనగోని కీ.శే. రమాదేవి తిరుపతి కుమారుడు ప్రవీణ్ గౌడ్ హర్శిక గౌడ్ ల వివాహ రిసెప్షన్ కార్యక్రమం సోమవారం జరిగింది.ఈ వేడుకకు గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మాజీ సొసైటీ అధ్యక్షులు దూపటి ఆనంద్ గౌడ్ ,ముల్కపురి సారంగపాణి గౌడ్, వరంగల్ జిల్లా గోపా జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెర కుమారస్వామీ గౌడ్ , మోకుదెబ్బ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పంజాల వెంకట్ గౌడ్ , మోకు దెబ్బ ఖానాపురం మండల అధ్యక్షులు మేరుగు గంగాధర్ గౌడ్,పోశాల వెంకటేశ్వర్లు గౌడ్ , హెల్త్ అసిస్టెంట్ గోడిశాల భాస్కర్ గౌడ్ ,తదితరులు పాల్గొన్నారు.

# బురహాన్ పురంలో నూతన శివాలయం శంకుస్థాపన



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చ్ 17 సాక్ష్యం న్యూస్**మహబూబాబాద్ జిల్లామరిపెడ మండలం బురహాన్ పురం గ్రామంలో గ్రామస్తుల నిర్ణయం మేరకు సోమవారం రోజు న నూతన శివాలయం శంకుస్థాపన నిర్వహించడం జరిగింది ఉదయం:09:09 నిమిషాలకు గ్రామస్తుల సమక్షంలో అత్యంత అంగరంగ వైభవంగా కోరిన కోర్కెలు తీర్చే శివపార్వతులను బురహాన్ పురం గ్రామంలో ప్రజలకు శుభ పరిణామాలు జరగాలని గ్రామంలో విద్యలకు విద్య వ్యాపారస్తులకు వ్యాపారం రైతులకు పంటలు వివిధ వృత్తుల్లో ఉన్నటువంటి గ్రామ ప్రజలకు శుభ పరిణామాలు జరగాలని సుఖశాంతులతో ఉండాలని గ్రామ ప్రజలు మాట్లాడుతూ అన్నారు కార్యక్రమంలో బురహాన్ పురం గ్రామ ప్రజలు వివిధ గ్రామాల నుండి అతిథులకు గ్రామస్తులు శాలువాతో సన్మానం చేశారు.

# విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు పెన్నులు పంపిణీ..!!



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 17 సాక్ష్యం న్యూస్** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని అనంతారం శివారు మోడల్ స్కూల్లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు బోడ రాహుల్ గారి జ్ఞాపకార్థం విద్యార్థులకు ప్యాడ్లు పెన్నులు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బోడ బావుసింగ్ నాయక్, బోడ రమేష్ నాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ పదవ తరగతి చదువుతున్నవిద్యార్థులు భవిష్యత్తులో ఉన్నంత స్థాయిలో ఎదగాలని పై చదువులు మంచిగా చదువుకోవాలని ఉపాధ్యాయులు చెప్పిన విధంగా నడుచుకోవాలని ఇప్పుడు కష్టపడి చదివితే భవిష్యత్ సుఖంగా ఉంటుందని అన్నారు. మన తల్లిదండ్రులు కష్టపడి చదివిస్తున్నారు వారి యొక్క కష్టం వృధా కాకుండా సమయపాలన పాటించి చదువుపై దృష్టి సాధించాలని కోరడం జరిగింది. చదువుకుంటే మంచి ఉద్యోగాలు వస్తాయి అలాగే వ్యాపార రంగంలో రాణించవచ్చు ఇలాంటి మంచి కార్యక్రమం చేయాలంటే అందరూ ముందుకు రారు చదువు విలువ ఏంటిదో నాకు తెలుసు కాబట్టి నేను మీకు ఈ సహాయం చేయాలని ముందు రావడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ డి ఉపేందర్ రావు ,బోడ అనిల్ కుమార్, , మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడిగా జనార్ధన్ రావు



**కోదాడ మార్చి 17 (సాక్ష్యం)** సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షుడిగా జల్లా జనార్దన్ రావును నియమిస్తూ సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు సోమవారం నియమక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నూతన జిల్లా ఉపాధ్యక్షుడిగా జల్లా జనార్దన్ రావు మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన వారందరికి ధన్యవాదాలు తెలిపారు. సంఘం బలోపేతానికి కృషి చేస్తానన్నారు. కట్టమూరి ఉదయ్ కుమార్, నాగన్న, ఓరుగంటి పురుషోత్తం, ఉడతా విశ్వనాథం, గరి నే నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# తై బజారు,గింజల మార్కెట్ వేలంపాట

'మొత్తంగా ఆదాయం రూ.5.29 లక్షలు



**సాక్ష్యం (పాపన్నపేట మార్చ్ 17)** పాపన్నపేట గ్రామపంచాయతీ కార్యాలయంలో సోమవారం తైబజారు,గింజల మార్కెట్ గూర్చి వేలం పాట నిర్వహించారు.తై బజారు రూ.5.06 లక్షలకు అప్సర్,గింజల మార్కెట్ రూ. 23 వేలకు కిషన్ రెడ్డి హక్కుని పొందారు.ఈకార్యక్రమంలో ప్రత్యేక అధికారిడిఎల్ పివో సురేష్ బాబు,ఇంచార్జ్ ఎంపీవో పరమేశ్వర్,గ్రామ పంచాయతీ కార్యదర్శి నాయిమ్,మాజీ ఎంపిటీసీ ఆకుల శ్రీనివాస్,మాజీ సర్పంచ్ గురుమూర్తి గౌడ్ కో ఆప్షన్ గౌస్ మాజీ ఉపసర్పంచ్ ఎండి కలీం మియా తదితరులు ఉన్నారు.

# క్రైమ్ డీసీపీగా బాధ్యతలు చేపట్టిన జనార్ధన్



**ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :** వరంగల్ పోలీస్ కమిషనరేట్ క్రైమ్ డీసీపీగా జనార్ధన్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. 1989 ఎస్ఐ బ్యాచ్కు చెందిన జనార్ధన్ వరంగల్, ఖమ్మం, సీఐడీ విభాగాల్లో వివిధ హోదాల్లో పని చేశారు. తెలంగాణ నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్లో అదనపు ఎస్పీగా పని చేస్తున్న జనార్దన్కు డీసీపీగా పదోన్నతి కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసింది.ఈ మేరకు ఆయన వరంగల్ పోలీస్ కమిషనరేట్ క్రైమ్స్ డీసీపీగానియామకమయ్యారు.

# ఏఈయు డివిజన్ అధ్యక్షుడిగా తొట్ల హరిప్రసాద్ గౌడ్



**నర్సంపేట మార్చి 17 (సాక్ష్యం న్యూస్ ) :** వరంగల్ జిల్లా నర్సంపేట డివిజన్ స్థాయి అగ్రి ఎంప్లాయిస్ యూనియన్ సమావేశం నల్లబెల్లి మండలం మద్ధి మేడారం నాగరాజుపల్లిలో జరిగింది. ఈసందర్భంగా అధ్యక్షులుగా తొట్లహరిప్రసాద్ గౌడ్ ,ఉపాధ్యక్షులుగా లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి కుమార్ , కార్య వర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఖానాపురం మండలంలోని మంగళ వారి పేట గ్రామానికి చెందిన తొట్ల హరిప్రసాద్ గౌడ్ అగ్రి ఎంప్లాయిస్ యూనియన్ నర్సంపేట డివిజన్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనంద సందర్భంగా పలువురు శాలువలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ ఎంప్లాయిస్ తొట్ల వెంకన్న, నగేష్, సుభాష్, వీరన్న, రాజేందర్, రత్నం, రమేష్, సురేష్, నవీన్, శివ, సంజీవ, సురేష్, సతీష్, రంజిత్, లింగన్న తదితరులు పాల్గొన్నారు.

# వజ్రోత్సవ వేడుకలకు లక్ష విరాళం అందజేసిన వెంకన్న



**ములుగు ప్రతినిధి మార్చి 17 సాక్ష్యం న్యూస్** వజ్రోత్సవ వేడుకల నిర్వహణను విజయవంతంగా కొనసాగించేందుకు మన వజ్రోత్సవ కమిటీ కన్వీనర్ 1982 83 బ్యాచ్ పూర్వ విద్యార్థి ఇర్సవడ్ల వెంకన్న రూ.1లక్ష ను సోమవారం కమిటీకి అందచేశారు. కార్యక్రమంలో హస్సన్ ,నామ కరం చందు గాంధీ నూక ప్రభాకర్, తుమ్మ మల్లారెడ్డి .కునూరు అశోక్ తాడురి రఘు,నూతి రమేష్ , బోలసాని గౌరీ శంకర్ కందుకూరి సుధాకర్, పాలకుర్తి శ్రీనివాస్, పెండ్యాల సతీష్ , సర్వ వెంకన్న కుమారస్వామి, పాల్గొన్నారు. కమిటీ తరపున యిర్సవడ్ల వెంకన్న కి కృతజ్ఞతలు.

# నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి

- స్వయం ఉపాధి కోసం ఒక్కొక్కరికి ₹3 లక్షలు అందించనున్నా రాష్ట్ర ప్రభుత్వం.

-కాంగ్రెస్ పార్టీ నాయకులు చిటమట రఘు



**ములుగు ప్రతినిధి మార్చి 17 సాక్ష్యం న్యూస్** నిరుద్యోగాన్ని పరిష్కరించడానికి ఒక మైలురాయి చర్యలో భాగంగా, తెలంగాణ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం 2025ను ఆవిష్కరించింది , దీని ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనారిటీ వర్గాలకు చెందిన 5 లక్షల మంది నిరుద్యోగ యువతకు ₹ 3 లక్షల ఆర్థిక సహాయం అందిస్తోంది . స్వయం ఉపాధి అవకాశాలు మరియు ఆర్థిక సాధికారత లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది అని యువత సాధికారత కోసం ప్రభుత్వ దార్శనికతఈ పథకం తెలంగాణ సమ్మిళిత వృద్ధికి నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. వ్యాపారాలు ప్రారంభించడానికి యువతకు వనరులను సమకూర్చడం ద్వారా, రాష్ట్రం వీటిని లక్ష్యంగా పెట్టుకుంది:నిరుద్యోగిత రేటును తగ్గించండి.స్థానిక వ్యవస్థాపకతను ప్రోత్సహించండి.సామాజికఆర్థిక స్థిరత్వాన్ని బలోపేతం చేయండి.చిటమట రఘు మాట్లాడుతూ, 'ఈ చొరవ ఆశను పునరుద్ధరించడం మరియు అణగారిన వర్గాలను ఉద్ధరించడానికి ఆచరణాత్మక పరిష్కారాలను అందించడం గురించి' అని అన్నారు కావున మండలం లోని యువతి యువకులు అందరూ దరఖాస్తులు చేసుకోవాలని దీనికి స్థానిక కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తమ తమ గ్రామాల్లో ఉన్న యువతి యువకులకు తెలియచేయాలని మండల అధ్యక్షుడు రఘు అన్నారు

# అనంతపురంలో 'గౌతు లచ్చన్న' విగ్రహం పెట్టాల్సిందే...

ఎమ్మెల్యే దగ్గుబాటికి వినతిపత్రం సమర్పించిన జై ఈడిగ సంఘం నేతలు...

భావితరాలకు ఆదర్శప్రాయుడు సర్దార్ గౌతు లచ్చన్న : గోపాల్ గౌడ్



**బ్యూరో ఇంచార్జీ (పి.సురేష్ బాబు) : సాక్ష్యం** సోమవారం నాడు అనంతపురం అర్బన్ శాసనసభ్యులు దగ్గుబాటి వెంకటేశ్వర రావు ప్రసాద్ ను ఆంధ్రప్రదేశ్ జై ఈడిగ సంక్షేమ సంఘం నేతలు మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగింది. వివరాల్లోకెళ్తే కల్లు గీతకార్మికుల ముద్దుబిడ్డ, స్వాతంత్ర సమరయోధుడు,జీవో నెంబర్ 16 రూపకర్త,రాజకీయ దురంధరుడు కీర్తిశేషులు సర్దార్ గౌతు లచ్చన్న కాంస్య విగ్రహాన్ని భావి తరాలకు ఆదర్శంగా చాటి చెప్పుటకు అనంతపురం నగరం నడిబొడ్డున ఏర్పాటు చేయుటకు ప్రభుత్వం తరపున అనుమతులు లభించుటలో సహాయ పడవలసిందిగా స్థానిక శాసనసభ్యుల్ని వినతిపత్రం ద్వారా అందజేయడమైనది.ఈ కార్యక్రమానికి ముఖ్య భూమిక పోషించిన ఎం గోపాల్ గౌడ్ ని సంఘం ముఖ్య నేతలు అభినందనలు తెలిపారు.

# భూ అక్రమణా అంటూ అనుచిత వ్యాఖ్యలు సరికాదు

మాజీ సర్పంచ్ నూకల కిషన్ రెడ్డి



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చ్ 17 సాక్ష్యం న్యూస్** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం గుండెపుడి గ్రామంలో మాజీ సర్పంచి నూకల కిషన్ రెడ్డి పై ఆదివారం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో బయ్య సోమన్న అనే వ్యక్తి భూ అక్రమణా అంటూ అనుచిత వ్యాఖ్యలు చేసిన వారి పై కేసు నమోదు చేయాలని సోమవారం వారి పై కేసు నమోదు చేయాలని మాజీ సర్పంచ్ కిషన్ రెడ్డి అన్నారు. గుండెపుడి గ్రామంలో పాఠశాల, దేవాలయం, హరితహారం పార్కు, క్రీడా ప్రాంగణం, వారి యొక్క సొంత భూమిని డొనేషన్ చేశారు. ఎక్కడ కూడా భూ ఆక్రమణలు గ్రామ ప్రజలకు అండదండగా ఉంటూ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా చేశారు. ఆదివారం ప్రెస్ మీట్ పెట్టి బయ్య సోమన్న మతిస్థిమితం పోయి మాట్లాడుతూ తప్పుడు ఆరోపణలు చేసిన అతనిపై కఠిన చర్యలు తీసుకుంటూ పరువు నష్టం కింద వారిపై కేసు పెడుతున్నామని ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేసిన వారిపై సహించేది లేదని పట్టా భూములను పట్టుకొని భూ అక్రమములు చేసిండంటూ తప్పుడు ఆరోపణలు చేసిన వ్యక్తి బుద్ధి త్వరలోనే చెప్తామని అన్నారు. 220 గుంటల భూమి సర్వే నెంబర్లు2/2 ఉన్నది అది పట్టా భూమి మా అక్కకి ఇచ్చిన భూమి ఆ అద్దుల్లోకి పోయి వీడియో తీస్తూ తప్పుడు ఆరోపణలు చేస్తూ తప్పుడు సమాచారం మీడియాకు ఇస్తూ ఇలాంటి వ్యక్తులకు తగిన బుద్ధి చెబుతామని అన్నారు. వారి వెంటనూకల సుధీర్ రెడ్డి,గుండగాని రమేష్, అశోక్ బోడపట్ల, శ్రీను బోడపట్ల, రేఖ నరేష్, లింగాల మహేందర్, గుండగాని మల్లయ్య, బర్మవత్ బిక్ష, పులుసు వేంకన్నా, పులుసు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# పెన్ను,పరీక్ష ప్యాడ్ల పంపిణీ చేసిన బానావత్ వెంకటేశ్వర్లు నాయక్

విద్యార్థుల్లో మనోధైర్యాన్ని పెంపొందించాలి 'మురికిమళ్ళ' విద్యా కమిటీ చైర్మన్ ...



**బ్యూరో ఇంచార్జీ (పి.సురేష్ బాబు) : సాక్ష్యం** సోమవారం నాడు పుల్లలచెరువు మండలం మురికిమళ్ళ ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సిద్ధమైనా విద్యార్థిని,విద్యార్థులకు స్వచ్ఛందంగా మురికిమళ్ళ ఆశ్రమ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ 'బానావత్ వెంకటేశ్వర్లు నాయక్ ' అందించడం జరిగింది.ఈ నేపథ్యంలో భాగంగా ఏర్పాటుచేసిన విద్యార్థుల ఆత్మీయ సమావేశాన్నికీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల కోసం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేయడం అభినందనీయమన్నారు.ప్రభుత్వ పాఠశాల చదివే విద్యార్థులు అంటేనే నిరుపేద విద్యార్థులు చదువుకుంటారని వారికి ప్రోత్సాహం ఇవ్వడం చాలా గొప్ప విషయమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. బయన్న,ఉపాధ్యాయులు భూమని.అంకన్న, వెంకటరమణ,బొజ్జ బయన్న,మాధురి, మల్లేశ్వరి,సునీత,లక్ష్మీ ,గ్రామ నాయకులు పులిచెర్ల చిన్న బయన్న,బాణావత్ బాలు నాయక్,విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలి



జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టొప్పో



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చ్ 17 సాక్ష్యం న్యూస్** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టొప్పో సంబంధిత అధికారులను ఆదేశించారు.మహబూబాబాద్ కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో (రెవెన్యూ) అదనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మాచారితో కలసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వివిధ సమస్యల పరిష్కారం నిమిత్తం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో సంబంధిత విభాగాల వారితో సమన్వయ పరుస్తూ దరఖాస్తుదారులకు దిశా, నిర్దేశము చేసి పరిష్కరించాలని అధికారులకు సూచించారు. మహబూబాబాద్ పట్టణానికి చెందిన జర్పుల జ్యోతి లక్ష్మి తనకు వివాహమై ఇద్దరు పిల్లలు నాపై ఆధారపడి ఉన్నారని, తను వికలాంగురాలినని, ఆసరా పెన్షన్ మాత్రమే నాకు ఆసరా అని కానీ నా ఇద్దరు పిల్లలతో ఆసరా పెన్షన్ సరిపోక ఇబ్బంది పడుతున్నానని బ్రతుకు దెరువుకు, ఆర్థిక ఇబ్బందులు గట్టెక్కేందుకు ఏదైనా ఉపాధి ఇప్పించగలరని కోరారు.మహబూబాబాద్ పట్టణం లోని 4వ వార్డు గాంధీపురానికి చెందిన గందమల్ల నర్సయ్య గుమ్మూనురు శివారు లోని 287 సర్వే నందు ఉన్న తన 3 ఎకరాల 6 గుంటల భూమిలో 2 ఎకరాల 6 గుంటల భూమిలో మునిసిపల్ అధికారులు అక్రమంగా నర్సరీ, గుంతలు తీస్తున్నారని తనకు న్యాయం చేసి తన భూమిని ఇప్పించాలని కోరారు.మహబూబాబాద్ పట్టణంలో పలు ప్రయివేటు విద్యాసంస్థలలో బెస్ట్ ఆవేలబుల్ స్కీం ద్వారా ప్రవేశం పొందిన విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వం ద్వారా విద్యార్థుల బిల్స్ రావడం లేదని ఇంటికి పంపించారని సమస్య పరిష్కరించి న్యాయం చేయాలని కోరారు.
దంతాలపల్లి మండల కేంద్రానికి చెందిన సోమారపు లింగయ్య దంతాలపల్లి సూర్యపేట ప్రధాన రహదారిలో మద్యం షాపు ఉండడం వలన దగ్గర్లోని నివాస ప్రాంత ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని అట్టి షాపును తరలించి నివాస ప్రాంత ప్రజలకు న్యాయం చేయాలని కోరారు. ఈ విధంగా వివిధ శాఖల కు చెందిన (69 ) మొత్తం దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పి సీఈఓ పురుషోత్తం, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డిసిఓ వెంకటేశ్వర్లు, సిపిఓ సుబ్బారావు, ఎడి సర్వే ల్యాండ్ నరసింహ మూర్తి, జిల్లా సివిల్ సప్లై అధికారి ప్రేమ్ కుమార్, హార్టికల్చర్ అధికారి మరియన్న, గ్రౌండ్ వాటర్ డిడి సురేష్, వెల్ఫేర్ అధికారిని ధనమ్మ, మత్స్య శాఖాధికారి వీరన్న, మైనార్టీ వెల్ఫేర్ అధికారి శ్రీనివాస్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ మదన్ మోహన్, వివిధ మండలాల డిప్యూటీ తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# దక్కన్ డ్రైవ్ కేసులో పరువు పోయిందని హత్య



**సాక్ష్యం (పాపన్నపేట మార్చ్ 17)** ముగ్గురు నిందితుల రిమాండ్..పాపన్నపేట: డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వ్యక్తులకు కోర్టు జరిమానా విధించింది. ఆ జరిమానా తమకు అవమాన భారంగా భావించి, జరిమానా పడడానికి ఒక వ్యక్తిని కారణగా భావించి అతడికి బాగా మద్యం తాగించి ముగ్గురు వ్యక్తులు కలిసి హత్య చేసిన కేసును పోలీసులు విజయవంతంగా చెదించారు. ఈ కేసుకి సంబంధించిన వివరాలను మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డి పాపన్నపేట ఎస్ ఐ శ్రీనివాస్ గౌడ్ తో కలిసి విలేకరులకు వెల్లడించారు. మార్చి 08 నాడు ఏడుపాయల ప్రాంతంలో సంగారెడ్డికి చెందిన గౌరెల్లి వినోద్ రెడ్డిని ముగ్గురు నిందితులు పథకం ప్రకారం హత్య చేశారన్నారు. హత్య జరిగిన 20 రోజుల ముందు నిందితులు మద్యం సేవించి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పట్టుబడ్డారు.కోర్టులో జరిమానా చెల్లించి వాహనాలను విడుదల చేసుకున్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ లో పోలీసులకు పట్టుబడ్డప్పుడు మృతుడు వినోద్ రెడ్డి దురుసు ప్రవర్తన కారణంగానే తమకు జరిమానా పడిందని, ఆ విషయం అవమానంగా భావించారు. వినోద్ రెడ్డి కారణంగానే తమ పరువు పోయిందని భావించిన నిందితులు అతనిపై పగ పెంచుకొని ఎలాగైనా హత్య చేయాలని పథకం రచించారు. ఇందులో భాగంగానే ముందస్తుగా పథకం వేసుకొని ఏడుపాయల ప్రాంతంలో మద్యం సేవించిన అనంతరం వినోద్ రెడ్డి మత్తులో ఉండగా నిందితులు నవీన్ తల వెనుక భాగంలో బలంగా కొట్టాడు. అనంతరం బేగరి రాములు కట్టెతో నుదుటిపై కొట్టాడు. రమణాచారి ఛాతిపై కాలితో తన్నాడు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడ్డ వినోద్ రెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు.హత్యకు ఉపయోగించిన కర్రను నిందితులు నీటిలో పారేసి అక్కడి నుంచి పరారయ్యారు. ఈ కేసులో ఏ1 గా ఉన్న వడ్ల నవీన్ కుమార్ (24) పాపన్నపేట మండల పరిధిలోని రామతీర్థం గ్రామానికి చెందిన వ్యక్తి కాగా, ఏ2 గా ఉన్న కమ్మరి రమణ చారి (32) సంగారెడ్డి పట్టణంలోని మారుతినగర్, ఏ3 గా ఉన్న బేగరి రాములు (40) సంగారెడ్డి శ్రీ నగర్ కాలనీకి చెందిన వారీగా సీఐ తెలిపారు. నిందితులను కోర్టులో హాజరు పరచి రిమాండ్ కి తరలించారు. నిందితులు, భాదితుడికి చెందిన సెల్ ఫోన్స్, 2 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసినట్టు వెల్లడించారు. కేసును విజయవంతంగా చేధించిన మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్ రెడ్డి నేతృత్వంలోని పోలీస్ బృందాన్ని జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి అభినందించారు.

# చిన్నబోనాల గురుకులంలో విద్యార్థినిపై కుక్క దాడి..

ఘటనపై ఆవేదన వ్యక్తం చేసిన కేటీఆర్

సిరిసిల్ల రూరల్ : రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చిన్న బోనాల బాలిక గురుకుల పాఠశాలలో సోమవారం విద్యార్థినిపై కుక్క దాడి చేసింది. ఈ దాడిలో విద్యార్థి నీ తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే.. వీర్నపల్లి మండలం అడవి పదిర గ్రామానికి చెందిన గొట్టిముక్కుల డేవిడ్ రాజ్ కృపారాణి దంపతుల కూతురు సువర్ణ (10) చిన్న బోనాల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 5వ తరగతి చదువుతున్నది ఈ రోజు సాయంత్రం సమయంలో బాత్రూమ్కి వెళ్లేందుకు తరగతి గది నుంచి బయటకు వచ్చిన సమయంలో కుక్క ఒక్కసారిగా విద్యార్థినిపై దాడి చేసింది. ఈ ఘటనలో విద్యార్థికి తీవ్ర గాయాలయ్యాయి. విద్యార్థిని కేకలు వేస్తూ పరుగులు తీయగా..

తోటి విద్యార్థినులు చెదరగొట్టడంతో ప్రాణాల నుంచి బయటపడింది. ఆ తర్వాత విద్యార్థిని హుటాహుటినా ఏరియా ఆసుపత్రికి తరలించారు. పాఠశాలలో కుక్కల దాడిపై తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని బహుజన సమాజ్ పార్టీ వీర్నపల్లి మండల అధ్యక్షుడు గజ్జెల ప్రశాంత్ డిమాండ్ చేశారు.

# ఆత్మహత్యలు వద్దు జీవితం ముద్దు

డి.జి.పి. డాక్టర్ జితేందర్ పిలుపు.

పోలీసులకై రాష్ట్రవ్యాప్తఆత్మహత్యల నివారణ సదస్సులు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చ్ 17 సాక్ష్యం న్యూస్జీవితం జీవించడానికే, ఆత్మహత్యలకు పాల్పడవద్దని, కష్టాలు ఎదురైనప్పుడు ధైర్యంతో ఎదుర్కొని ముందుకు సాగాలని పోలీస్ బాస్, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జితేందర్ పిలుపునిచ్చారు. సోమవారం నాడు హైదరాబాదు లో ఆత్మహత్యల నివారణ కమిటీ , సైకాలజిస్ట్ ల సంఘం సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల్లో ఆయా జిల్లా పోలీసు అధికారుల సహకారంతో పోలీసుల కు చేపట్టబోయే ఆత్మహత్యల నివారణ సదస్సుల కరపత్రాలు బ్రోచర్లను విడుదల చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ జితేందర్ మాట్లాడుతూ ఆత్మహత్య ప్రయత్నం చేసుకునే వ్యక్తుల పట్ల, సమాజం స్వాంతన చేకూర్చి మానసిక ధైర్యాన్ని నింపాలని, తనకి ఎవరూ లేరనే అగాధాన్ని పూడ్చే ప్రయత్నంతో భరోసా నింపాలని, కష్టాల్లో ఉన్న వ్యక్తికి తనకు ఉన్న అన్ని దారులు మూసుకుపోయినప్పుడే ఆత్మహత్య ప్రయత్నం అనే దారి తెరుచుకుంటుందని, ఆ ప్రమాదకర క్షణంలో మేమున్నామంటూ భరోసా నిస్తే బయటపడతారని తెలిపారు. గత పది సంవత్సరాలుగా సైకాలజిస్ట్ డాక్టర్ అశోక్ పరికిపండ్ల ఆత్మహత్యల నివారణకు కృషి చేస్తూ ఇప్పటివరకు 28 మంది జీవితాలను కాపాడటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ యస్.పి. రమణబాబు, పోచం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమమే మా ధ్యేయం..

* పట్టణంలోని ప్రతి జర్నలిస్ట్ ప్రెస్ క్లబ్ సభ్యత్వం తీసుకోవాలి
* ప్రెస్ క్లబ్ ఆధునీకరణ కు తోడ్పాటు అందించాలి.
* ఫైమెన్ కమిటీ సభ్యులు



మహబూబ్ నగర్ ప్రతినిది సాక్ష్యం మార్చి 17: మహబూబ్ నగర్ పట్టణంలో గల జర్నలిస్టుల ప్రెస్ క్లబ్ సభ్యత్వాలను తీసుకోవాలని ప్రెస్ క్లబ్ ఫై మెన్ కమిటీ సభ్యులు కోరారు. సోమవారం గత జిల్లా కలెక్టర్ వెంకట్రావు వేసిన ఫై మెన్ కమిటీ నేతృత్వంలోనే సభ్యత్వ నమోదు, ప్రెస్ క్లబ్ ఆధునీకీకరణకు మార్గదర్శకాలు ఎన్నికల ప్రక్రియ పూర్తిచేయాలని స్థానిక శాసనసభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డి సూచించిన నేపథ్యంలో.. 5 మెన్ కమిటీ రెండు పర్యాయాలు సమావేశాలు నిర్వహించుకొని ముందుకు వచ్చిందని చెప్పారు.ఫై మెన్ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేసి జర్నలిస్ట్ ల సంక్షేమం కోసం కొన్ని విధి విదానాలు రూపొందించింది. జర్నలిస్ట్ ల సంక్షేమమే మా ధ్యేయమని ప్రెస్ క్లబ్ అధినీకరణ చేసుకోవడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని తెలిపారు. ఇందులో ముఖ్యంగా ప్రెస్ క్లబ్ ఆధునీకరణ, జర్నలిస్ట్ ల సంక్షేమం కోసం గ్రూపు ఇన్స్యూరెన్స్ ఇంకా ఎన్నో ఉన్నత ఆలోచనలతో నిర్ణయం తీసుకొని మీ ముందుకు వచ్చింది.ప్రెస్ క్లబ్ సభ్యత్వాలు తీసుకుని జర్నలిస్ట్ లు అందరూ ప్రెస్ క్లబ్ ఆధునీకరణకు తోడ్పడాలని కోరారు.మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జర్నలిస్ట్ గా పనిచేస్తూ ఇక్కడి నుండి అక్రిడిటేశన్ కార్డు పొందిన వారు మాత్రమే ప్రెస్ క్లబ్ సభ్యత్వానికి అర్హులు అని తెలిపారు. ప్రభుత్వం నూతనంగా అక్రిడిటేషన్ కార్డులు జారీ చేస్తే వారు కూడ స్థానికంగా ఆధార్ కార్డు ఉన్న వారికి సభ్యత్వం తీసుకునుటకు అర్హులని , జర్నలిస్ట్ ల సభ్యత్వాలు నిరంతర ప్రక్రియ అని తెలిపారు. ప్రెస్ క్లబ్ సభ్యత్వాల కోసం జర్నలిస్ట్ మిత్రులు ప్రెస్ క్లబ్ కు వచ్చి మాత్రమే సభ్యత్వాలు తీసుకోవాలి.. అక్రిడిటేషన్ కార్డు జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు తప్పని సరి. ప్రెస్ క్లబ్ సభ్యత్వానికై కమిటీ నిర్ణయించిన 1000 రూపాయలు చెల్లించి రసీదు పొందాలన్నారు.రసీదు లేకుండా డబ్బులు చెల్లించరాదన్నారు.ప్రెస్ క్లబ్ సభ్యత్వాలకు పరిది తేదీలు 17 3 2025 నేటి నుండి 1752025 వరకు మాత్రమే తీసుకుంటామన్నారు.కొంత మంది పాత్రికేయులు స్థానికంగా పని చేస్తూ అక్రిడిటేశన్ కార్డులు ఐ & పి ఆర్ నుండి పొంది ఉండి మహబూబ్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లో స్థానికంగా ఆధార్ కార్డు ఉన్న వారు ,ప్రెస్ క్లబ్ రిజిస్ట్రేషన్ ప్రకారం ప్రెస్ క్లబ్ లో పాత సభ్యత్వం ఉన్న సభ్యులు తమ తమ సభ్యత్వాలు రినీవల్ చేసుకోవాలని, స్థానిక ఆధారు కార్డు ఉన్నవారు మాత్రమే అర్హులన్నారు.
సభ్యత్వ విషయంలో ఇంకా ఎవరైనా ప్రెస్ క్లబ్ సభ్యత్వం కావాలని కోరితే/ ఏదైనా సమస్యలు ఉంటే ఫై మెన్ కమిటీ ని సంప్రదించాలన్నారు. తదుపరి కమిటీ నిర్ణయం తీసుకొని సభ్యత్వాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు.
ప్రెస్ క్లబ్ ఆధునీకరణ జర్నలిస్ట్ ల సంక్షేమం కోసం మాత్రమే 5 మెన్ కమిటీ పై విధి విధానాలు రూపొందించింది.. కావున జర్నలిస్ట్ మిత్రులు అందరూ స్వాగతించాలన్నారు. ఇప్పటికే మనం 20 సంవత్సరాలుగా సభ్యత్వాలు లేక నష్టపోయామని ప్రెస్ క్లబ్ సభ్యత్వాలకు నోచుకోలేదన్నారు. ఇక నుండి ప్రెస్ క్లబ్ సభ్యత్వాలు నిరంతర ప్రక్రియగా చేస్తున్నామన్నారు. జర్నలిస్ట్ ల సంక్షేమమే పరమావధిగా బైలా రూపొందిస్తున్నాం ... ప్రతి రెండు సంవత్సరాలకు ఒక సారి ఎన్నికలు నిర్వహించేలా విధి విధానాలు పొందుపరుస్తున్నామన్నారు. ప్రెస్ క్లబ్ లో ఉన్న ఫౌండర్ సభ్యులు కమిటీ రెండు సంవత్సరాలు దాటిన తర్వాత నూతన కమిటీ కి ఎన్నికలు నిర్వహిస్తారు అని తెలిపారు. సీనియర్ పాత్రికేయ మిత్రులు ప్రెస్ క్లబ్ నిర్మాణం కోసం కష్టపడిన సభ్యులను అందరినీ గౌరవిస్తామన్నారు. అందరం కలసి ఒక్కటిగా ప్రెస్ క్లబ్ ను ఆధునీకరించుకుందామన్నారు. ప్రెస్ క్లబ్ అనేది యూనియన్ లకు అతితమైనదని అందరూ కలసి మెలసి ప్రెస్ క్లబ్ ను ఆధునికరించుకుందామని పిలుపునిచ్చారు. ఎవరైనా మిత్రులు ప్రెస్ క్లబ్ సభ్యత్వ విషయంలో ఇంకా ఏదైనా సూచనలు సలహాలు ఇవ్వాలంటే లేక రూపంలో ఇవ్వవచ్చని తెలిపారు. సభ్యత్వాలు రోజు ప్రెస్ క్లబ్ లో ఉదయం 10.30 గంటల నుండి 11.30 గంటల వరకు మాత్రమే ఇవ్వబడును అన్నారు.

ఫైవ్ మెన్ కమిటీ సభ్యులలో సీనియర్ పాత్రికేయులు పి రవికుమార్, గాజుల బస్వరాజు , గుముడాల గోవర్ధన్ గౌడ్, జెమిని శేఖర్, వాకిట అశోక్ కుమార్ లు ఉన్నారు.

## భగవంతు రెడ్డికి నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు



**సాక్ష్యం వలిగొండ యాదాద్రి జిల్లా :** వలిగొండ మండలం లోని సంగెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బద్దం సంజీవరెడ్డి తండ్రి బద్దం భగవంతు రెడ్డి సోమవారం సాయంత్రం మృతి చెందాడు. కాగా వలిగొండ మండల కాంగ్రెస్ నేతలు భగవంతు రెడ్డి పార్థివదేహానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, వలిగొండ పట్టణ అధ్యక్షుడు కంకల కిష్టయ్య, సీనియర్ నాయకులు బత్తిని సహదేవ్, పాలకుర్ల వెంకటేశం, చిలుకూరుసత్తిరెడ్డి, కొండూరు భాస్కర్, కాసుల వెంకటేశం, కొండూరు సాయి, ప్రమోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సీఐని మర్యాదపూర్వకంగా కలిసిన బీజేపీ నాయకులు

కోదాడ పట్టణ సిఐగా నూతనంగా భాధ్యతలు చేపట్టిన శివశంకర్ నాయక్ ని జిల్లా బిజెపి నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసినారు. మల్లెబోయిన వెంకటేష్ బాబు, జల్లా జనార్ధన్ రావు, కథగోజు నాగేంద్ర చారి, ఆర్ఎస్ఎస్ అంబటి సుధాకర్ రెడ్డి కలిసి సీఐకి పుష్పగుచ్ఛం అందించారు.



# రంజాన్‌లో ఖర్జూరం ఎందుకు తింటారో తెలుసా?



### ఫాస్టింగ్ అనంతరం ఖర్జూరం తినడం వల్ల కలిగే ప్రయోజనాలు?

ఉపవాసాన్ని విరమించేటప్పుడు ఎక్కువ మంది తీసుకునే వాటిలో డ్రై ఫ్రూట్ ఖర్జూరం ఒకటి. ఇందులోని పోషక విలువల కారణంగా రంజాన్ నెలలో ముస్లిం సోదరులు ఎక్కువగా తీసుకోవడమే కాకుండా, పవిత్ర ఆహారంగానూ భావిస్తారు. ఇంకా మహిళల ఆరోగ్యానికీ ఖర్జూరాలు ఎంతో మేలు చేస్తాయని అంటున్నారు. వీటిని రోజువారీ ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల కలిగే లాభాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం!పోషకాలు సమృద్ధిగా : ఖర్జూరంలో శరీరానికి అవసరమైన అన్ని ముఖ్యమైన పోషకాలుంటాయి. పీచు పదార్థం, పొటాషియం, మెగ్నీషియం, ఐరన్‌లతో పాటు జింక్, కాల్షియం, వంటి ఖనిజ లవణాలను అందిస్తూ శక్తిస్థాయుల్ని కాపాడుతూ, బీపీని నియంత్రణలో ఉంచుతాయి. గ్లూకోజ్, ఫ్రక్టోజ్, సుక్రోజ్ లాంటి సహజ కార్బోహైడ్రేట్స్ ఉండటంతో ఉపవాసం అవ్వగానే తీసుకొంటే శరీరానికి తక్షణ శక్తిని ఇచ్చి, నీరసాన్ని పోగొడతాయి. కార్బోహైడ్రేట్స్ వద్దనుకునేవాళ్లకు మెరుగైన ప్రత్యామ్నాయమిది. కొద్దిగా నీళ్లు కలిపి పేస్ట్‌గా తయారుచేసి పంచదార వాడాల్సిన చోట అంతే మోతాదులో దీన్ని వాడితే తియ్యదనానికి తియ్యదనంతో పాటు ఆరోగ్యానికి ఆరోగ్యం అందుతుంది.అధిక మోతాదులో పీచు పదార్థం : ఫ్లేవనాయిడ్స్, ఫినోలిక్ యాసిడ్స్, కెరోటినాయిడ్స్ లాంటి యాంటీ ఆక్సిడెంట్‌లు అధికంగా ఉంటాయి. ఇవి మధుమేహం, కొన్ని రకాల క్యాన్సర్లు, కంటి సంబంధ సమస్యలు, గుండె జబ్బుల్ని తగ్గిస్తాయి. ముఖ్యంగా వీటిల్లోని పొటాషియం, మెగ్నీషియం గుండెకు రక్షణగా నిలుస్తాయి.

ఖర్జూరాల్లోని అధిక మోతాదులో ఉండే పీచు పదార్థంతో జీర్ణవ్యవస్థకు ఎంతో మేలు చేస్తుంది. కొవ్వు శాతాన్ని తగ్గించి అధిక బరువుని నియంత్రిస్తుంది. పక్షవాతం, టైప్ 2 మధుమేహం నుంచి రక్షణ కల్పిస్తుంది. ఖర్జూరంలో ఉండే గ్లైసమిక్ ఇండెక్స్ కారణంగా మధుమేహ బాధితులు మూడుకంటే ఎక్కువ తినకపోవడం మేలు.గర్భిణులకీ ఇవి మేలే: తొమ్మిదో నెలలో వీటిని తిన్నవారిలో కాన్పు సులభంగా జరుగుతుంది అంటోంది ఓ అధ్యయనం. వీటిలోని మూలకాలు ఆక్సిటోసిన్‌ను ఉత్తేజపరచడమే అందుకు కారణమట. కాన్పు సమయంలో ఆక్సిటోనిన్ చాలా కీలకం. అయినా, వైద్యుల సలహామేరకు వీటిని తీసుకోవడం మంచిది. ప్రసవానంతరం కూడా వేగంగా కోలుకునేలానూ చేస్తాయి.మెదడు చురుకుగా : ఖర్జూరంలో ఉండే ప్లాంట్ హార్మోన్లు, సి, ఈ విటమిన్లు చర్మ ఆరోగ్యాన్ని కాపాడతాయి. మెదడులో ఇంటర్ల్యూకిన్6లాంటి వాపు కారకాలు ఉంటాయి. ఇవి నాడీవ్యవస్థకు హాని చేస్తాయి. ఐఎల్ 6ను తగ్గించడంలో ఖర్జూరం మెరుగ్గా పనిచేస్తుంది. ఫలితంగా మతిమరుపు, ఆల్జీమర్స్ ముప్పులను నివారించవచ్చు. వీటిలోని కెరాటినాయిడ్స్, పాలీఫినాల్స్, ఫైటోస్టెరాల్స్ నాడీకణాల వాపుని నివారించి నాడీ వ్యవస్థకు సంబంధించిన సమస్యల్ని ఆపుతాయి. కొత్త కణాల ఉత్పత్తికి సాయపడతాయి. తద్వారా నేర్చుకునే, గుర్తుంచుకునే నైపుణ్యాలు పెరుగుతాయి. వీటిలోని బీటాడి గ్లుకేన్ అనే ఫైబర్ కణతులు ఏర్పడటాన్ని నిలువరిస్తాయి. తద్వారా కోలన్ ,ఊపిరితిత్తులు, రొమ్ము ఇలా విభిన్న రకాల క్యాన్సర్ల నివారణలో సాయపడతాయి. కెరాటినాయిడ్స్ వల్ల కణాల డీఎన్ఏకు రక్షణ పెరుగుతుంది.ఖర్జూరం ఎందుకు తింటారో తెలుసా? ఖర్జూరాలలో అధికంగా నీటి శాతం ఉంటుంది. ఇది ఒక రోజు ఆహారం, పానీయాలకు దూరంగా ఉన్నవారిలో హైడ్రేషన్కు సహాయపడుతుంది. ఉపవాసం సమయంలో శారీరక విధులను నిర్వహించడానికి, నిర్జలీకరణాన్ని నివారించడానికి చాలా ముఖ్యమైనది. వీటిలో ఉండే చక్కెరలు సులభంగా జీర్ణమవుతాయి. ఒకరోజు ఉపవాసం విరమించిన అనంతరం వీటిని తినడం వల్ల జీర్ణ అసౌకర్యాన్ని నివారించవచ్చు. ఖర్జూరాల్లో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి కడుపులో వచ్చే మంటను తగ్గించడంలో దోహదపడుతుంది. వీటిలో సహజ చక్కెరలు, ఫైబర్లు ఉండటం వల్ల స్థిరమైన శక్తిని అందిస్తుంది. అంతేకాకుండా రక్తంలో చక్కెర స్థాయి వేగంగా పెరగకుండా, తగ్గిపోకుండా ఉంటుంది. ఇంకా రోజులో ఎప్పుడైనా తీసుకునే వెసులుబాటు వీటికి ఉంది. రోజుకి 35 ఖర్జూరాలు తీసుకుంటే కావాల్సిన పోషకాలు అందుతాయి.

# హాట్ సమ్మర్‌లో కూల్ కూల్ డ్రింక్స్ ఇవి తాగితే డీహైడ్రేషన్‌కు చెక్!

### ఎండవేడిమి నుంచి ఉపశమనం పొందాలనుకుంటున్నారా? ఇవి ట్రై చేస్తే బెటర్ అంటున్న నిపుణులు

భానుడి ప్రతాపం రోజురోజుకీ పెరిగిపోతుంది. సూర్యుడు నిప్పులు కురిపిస్తున్నాడు. ఉదయం 9 నుంచి సాయంత్రం 5 వరకు అడుగు బయట పెట్టాలంటే ప్రజలు జంకుతున్నారు. ఈ నేపథ్యంలోనే తప్పని సరి పరిస్థితుల్లో బయటకు వెళ్లినవారు ఎండవేడిమి నుంచి ఉపశమనం పొందటానికి రకారకాల పండ్ల రసాలు తాగుతుంటారు. అయితే ప్రస్తుతం మండుతున్న ఎండలను ఎదుర్కోవడానికి, తక్షణ శక్తిని పొందేందుకు ఈ పానీయాలను ట్రై చేయండి!

తక్షణ శక్తి : ఎండలో బయటకు వెళ్లి ఇంటికి వచ్చిన తరువాత ఎన్ని నీళ్లు తాగిన దప్పిక తీరదు. ఇలాంటి సమయంలో ఎండవేడి నుంచి ఉపశమనం పొందలన్నా, తక్షణ శక్తి కావాలన్నా పెరుగులో కొద్దిగా జీలకర్ర, కొత్తిమీర తరుగు, పుదీనా కలిపి మజ్జిగ చేసి తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

శరీరానికి చలవ : ఎండ నుంచి ఉపశమనం పొందేందుకు శరీరానికి చలవ అందించేందుకు సబ్జా గింజలు ఎంతగానో తోడ్పడతాయట. సబ్జాల ద్వారా చల్లదనమే కాకుండా మరెన్నో ఆరోగ్యపరమైన లాభాలు ఉన్నాయని అంటున్నారు. మండుతున్న ఎండలు కారణంగా బాడీ డీ హైడ్రేషన్‌కు గురి అవుతుంది. దాన్ని నుంచి ఉపశమనం పొందాలంటే సబ్జా గింజలను నానబెట్టిన నీళ్లల్లో తేనె, నిమ్మరసం కలిపి తీసుకుంటే శరీరానికి చలవ చేసి బాడీ డీహైడ్రేషన్‌కు గురి కాకుండా ఉంటుందని తెలిపారు.

సబ్జా నీరు

వడదెబ్బ తగలకుండా: ముఖ్యంగా ఎండలో ఎక్కువసేపు తిరిగితే వడ దెబ్బ తాకే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. దీని బారిన పడకుండా ఉండాలంటే శరీరానికి అధిక మోతాదులో ఎలక్ట్రోలైట్ల కలిగి ఉన్న కొబ్బరి నీళ్లు తాగాలని అంటున్నారు. వీటిలో ఉండే మెగ్నీషియం, సోడియం వడదెబ్బ నుంచి తట్టుకోవడానికి కావాల్సిన శక్తిని సమకూరుస్తాయి.



వేడిమి నుంచి రక్షణ : ఎండాకాలంలో చల్లచల్లగా పండ్ల రసాలు తాగుతూ ఉంటాం. మామిడి, కర్బూజ, ద్రాక్ష, యాపిల్, అరటి, సపోటా లాంటి రకరకాల పండ్లను అప్పటికప్పుడు జ్యూస్ చేసుకుంటూ ఉంటారు. పండ్ల రసాలు శక్తిని అందించడంతో పాటు ఎండ వేడిమి నుంచి తట్టుకునేందుకు సాయపడతాయని అంటున్నారు. చక్కెర లేకుండా చేసిన జ్యూస్‌లను తీసుకోవడం ఉత్తమమని సూచిస్తున్నారు.

జ్యూస్

శరీరం చల్లబడేలా : ఇంకా లస్సీ తాగడం వల్ల శరీరాన్ని వేగంగా చల్లబరుస్తుందని అంటున్నారు. తేనె, జీలకర్ర, యాలకులు కలిపి చిలికిన లస్సీని తీసుకుంటే ఎండ వల్ల కలిగే ఇబ్బంది తగ్గుతుందని చెబుతున్నారు.

నిమ్మ షర్బత్ : రోగనిరోధక శక్తిని వేగంగా పెంచి తక్షణ శక్తిని అందించే నిమ్మకాయను తేనె కలిపి తీసుకోవాలి. దీంట్లో నానబెట్టిన సబ్జా గింజలనూ కలపొచ్చు. ఈ షర్బత్ వడదెబ్బ నుంచి సంరక్షిస్తుంది. అంతే కాకుండా శరీరంలో వేడిని తగ్గించడానికి లక్షణాలు పుష్కలంగా ఉంటాయి. నిమ్మకాయ నీటిని రోజు తాగడం వల్ల బాడీ ఎప్పుడూ హైడ్రేటెడ్‌గా ఉండటంతో పాటు హానికరమైన టాక్సిన్ల నుంచి కూడా తప్పించుకోవచ్చు.

నిమ్మ షర్బత్

పుల్లగా తియ్యగా : పచ్చి మామిడిని ఉడకబెట్టి రసం తీసి పంచదార, జీలకర్ర, నల్ల ఉప్పు, పుదీనా కలిపి పానీయం తయారు చేస్తారు. ఇది పుల్లగా తియ్యగా ఉంటుందని.. పంచదార ఇష్టం లేని వారు తేనె వాడొచ్చని సూచిస్తున్నారు.

# అరటిపండును పరగడుపున తింటే ప్రమాదమా?

సీజన్‌తో సంబంధం లేకుండా ఏడాది మొత్తం అందుబాటులో ఉండే అరటిపండు అంటే చాలా మందికి ఇష్టం ఉంటుంది. ముఖ్యంగా ధర తక్కువగా ఉండడం, రుచికరంగా, ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉండడం వల్ల ఎక్కువ మంది తినేందుకు ఆసక్తి చూపిస్తుంటారు. మరి అరటిపండును ఉదయం తినవచ్చా? రాతిపూట తింటే మంచిదా? అనే అనుమానాలు చాలామందిలో వస్తుంటాయి. ఈ నేపథ్యంలోనే వీటికి సమాధానాలు ఇప్పుడు తెలుసుకుందాం.

ఉదయం లేదా సాయంత్రం తింటే బెటర్

అరటిపండ్లను ఉదయం లేదా సాయంత్రం తీసుకోవడం చాలా మంచిదని పలువురు నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా ఉదయం అల్పాహారం సమయంలో అరటిపండును తీసుకోవడం మరింత మంచిదని సూచిస్తున్నారు. ఉదయం ఇతర ఆహార పదార్థాలతో కలిపి తీసుకోవడం వల్ల ప్రయోజనం ఉంటుందని వెల్లడిస్తున్నారు.

అరటిపండు

అయితే, రాత్రి పూట మాత్రం అరటిని తీసుకోవద్దని సలహా ఇస్తున్నారు. రాత్రిపూట జీవక్రియ అత్యల్పంగా ఉంటుందని.. ఇందులోని ట్రిప్టోఫాన్ అనే అమైనో ఆమ్లం నిద్రను నియంత్రించే సెరోటోనిన్ అనే



పదార్థాన్ని ఉత్పత్తి చేస్తుందని వెల్లడిస్తున్నారు. అలాగే రాత్రి తింటే శ్లేష్మం ఉత్పత్తిని పెంచుతుందని.. అందుకే దగ్గు ఉన్నవారు రాత్రి తీసుకోకూడదని చెబుతున్నారు. అరటిపండును ఉదయం లేదా సాయంత్రం తీసుకుంటేనే ఎక్కువ లాభాల ఉంటాయని వివరిస్తున్నారు.

పరగడుపున తినకూడదు

అయితే కొంతమంది పరగడుపున లేదా ఎలాంటి ఆహారం తీసుకోక ముందు అరటిపండును తింటారు. అయితే, ఇలా తినడం మంచిది కాదని నిపుణులు సూచిస్తున్నారు. అరటిలో ఆమ్ల స్వభావం కలిగి ఉంటుందని.. ఖాళీ కడుపుతో తీసుకోవడం వల్ల జీర్ణక్రియపై ఒత్తిడిని కలిగిస్తాయని వివరిస్తున్నారు. అందుకే ఇతర ఆహార పదార్థాలతో కలిపి తీసుకుంటే మంచిదని సలహా ఇస్తున్నారు.

అరటిపండు వల్ల ఉపయోగాలెన్నో

అరటిపండులో ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు, పొటాషియం, మెగ్నీషియం, అమినో యాసిడ్, ట్రిప్టోపాన్ గుణాలు పుష్కలంగా ఉంటాయని నిపుణులు అంటున్నారు. ఇవి సెరోటోనిన్ అనే రసాయనాన్ని విడుదల చేసి... ఆందోళనను తగ్గించే యాంటీ డిప్రెసెంట్గా పనిచేస్తాయని వెల్లడిస్తున్నారు. బరువు తగ్గడం, గుండె, కిడ్నీ ఆరోగ్యం, జీర్ణక్రియను మెరుగుపర్చడంలో ఇవి ఎంతగానో సహాయపడతాయని తెలిపారు. ముఖ్యంగా బాగా పండిన అరటిపండులో స్టార్చ్ పూర్తిగా విరిగిపోయి తీపి ఎక్కువగా ఉంటుందని తెలిపారు. వీటిని తీసుకోవడం వల్ల తక్షణ శక్తిని శరీరానికి అందుతుందని వెల్లడిస్తున్నారు.

# ఆడ, మగవాళ్లలో వారికే ఎక్కువ నష్టం!



సీజన్‌తో సంబంధం లేకుండానే జనాలు కూల్స్ డ్రింక్స్, సాఫ్ట్ డ్రింక్స్ విపరీతంగా తాగేస్తుంటారు. అలాంటిది సమ్మర్‌లో మరింత ఎక్కువగా తీసుకుంటారు. కానీ, తరచూ కూల్ డ్రింక్స్ తాగడం ఆరోగ్యానికి ఏమాత్రం మంచిది కాదని హెచ్చరిస్తున్నారు నిపుణులు. అమెరికా పరిశోధకులు నిర్వహించిన ఓ రిసెర్చ్‌లో స్వీట్ డ్రింక్స్ వల్ల డయాబెటిస్‌తోపాటు గుండెజబ్బుల ముప్పు ఎక్కువగా పొంచి ఉందని వెల్లడైంది. ఆ పరిశోధనకు సంబంధించిన పూర్తి వివరాలు ఈ స్టోరీలో తెలుసుకుందాం.కూల్ డ్రింక్స్ వినియోగం మీద అమెరికా టఫట్స్ యూనివర్సిటీ పరిధిలోని పరిశోధకుల బృందం రీసెర్చ్ చేపట్టింది. ఈ పరిశోధన 'నేచర్ మెడిసిన్అనే జర్నల్‌లో ప్రచురితమైంది. అందుకు సంబంధించిన రిపోర్టు కోసం ఇక్కడ క్లిక్ చేయండి.ఈ అధ్యయనం ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా తియ్యటి పానీయాల(స్వీట్ డ్రింక్స్) వినియోగం కారణంగా ప్రతి సంవత్సరం 2.2 మిలియన్ కొత్త టైప్ 2 డయాబెటిస్ కేసులు, 1.2 మిలియన్ కొత్త కార్డియోవాస్కులర్ కేసులు నమోదవుతున్నట్టు అంచనా వేశారు. ముఖ్యంగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఈ కేసుల సంఖ్య అధికంగా ఉన్నట్లు కనుగొన్నారు.సాఫ్ట్‌డ్రింక్స్ లేదా డైట్ సోడా ఇలా ఏ శీతల పానీయం తీసుకున్నా వాటి తయారీలో ఎక్కువగా చక్కెర, రసాయనాలు వాడతారు. ఈ డ్రింక్స్ ఆరోగ్యానికి చేటు చేస్తాయని చెబుతున్నారు. ఇలాంటి పానీయాలు వేగంగా జీర్ణమవుతాయి. ఫలితంగా తక్కువ పోషక విలువలతో రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. దీంతో టైప్ 2 డయాబెటిస్ వచ్చే అవకాశం ఉంటుందంటున్నారు పరిశోధకులు. అలాగే, స్వీట్ డ్రింక్స్ తరచూ తీసుకోవడం కారణంగా ఇన్సులిన్ వ్యవస్థ కూడా సరిగా పని చేయదు. శరీరంలో క్యాలరీలు పెరిగిపోతాయి. దీంతో బరువు పెరిగే ఛాన్స్ ఉంటుంది. బరువు పెరగడం వల్ల గుండె సమస్యల ముప్పు పెరుగుతుందని పరిశోధకుల్లో ఒకరైన డారియష్ మొజాఫారియన్ పేర్కొన్నారు.కూల్‌డ్రింక్స్ ఎక్కువగా తీసుకోవడం కారణంగా మధుమేహం, గుండె జబ్బులు మాత్రమే కాకుండా అధిక రక్తపోటు, ఫ్యాటీలివర్ ముప్పు పొంచి ఉంటుందని హెచ్చరిస్తున్నారు. శీతల పానీయాల వినియోగం వల్ల మహిళల కంటే పురుషుల్లో సైడ్ ఎఫెక్ట్స్ ఎక్కువగా ఉంటాయని పరిశోధకులు చెబుతున్నారు. కాబట్టి, ఎవరైనా సరే వీలైనంత వరకు స్వీట్ డ్రింక్స్‌కి దూరంగా ఉండడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

# జొన్న రొట్టెలు తింటే షుగర్ తగ్గుతుందా?

మారిన జీవనశైలి, ఆహారపు అలవాట్ల వల్ల చిన్న వయసులోనే మధుమేహం బారిన పడుతున్నారు. దీంతో షుగర్ జబ్బును అదుపులో ఉంచుకునేందుకు ఓ వైపు మందులు వాడుతూనే.. మరోవైపు ఆహార నియమాలు పాటిస్తుంటారు. ఇందుకోసం మనలో చాలా మంది జొన్న రొట్టెలను తినడాన్ని అలవాటు చేసుకుంటున్నారు. వీటిని తినడం వల్ల రక్తంలో గ్లూకోజ్ నియంత్రణలో ఉంటుందని నమ్ముతారు. మరి ఈ నమ్మకంలో నిజమెంత? నిజంగానే జొన్న రొట్టెలతో షుగర్ తగ్గుతుందా? ఇప్పుడు తెలుసుకుందాం.

'వరి బియ్యం తినేవారిలో త్వరగా జీర్ణమై రక్తంలో గ్లూకోజ్ స్థాయి పెరుగుతుంది. గోధుమలను తీసుకున్నా షుగర్ లెవల్స్ అలానే ఉంటాయి. కానీ, అదే సమయంలో జొన్నలు, రాగులు, సజ్జలు, అవిసెలు, క్వినోవా, ఓట్స్ ఏది తిన్నా సరే కాస్త ఆలస్యంగా జీర్ణం అవుతాయి. ఫలితంగా అంత త్వరగా రక్తంలో గ్లూకోజ్ స్థాయులు పెరగవు. అయితే, వీటన్నింటిలో గ్లైసెమిక్ స్థాయులు ఒకేలా ఉంటాయి. ముఖ్యంగా రాగుల్లో మరింత ఎక్కువగా ఉంటుంది.'

డాక్టర్, పీవీ రావు, సీనియర్ డయాబెటాలజిస్ట్

కానీ, ఆహారపు అలవాట్ల ఆధారంగా వీటిని తీసుకోవాలని డాక్టర్ పీవీ రావు సూచిస్తున్నారు. అలవాటు లేని పదార్థాలను తీసుకోవడం వల్ల అనేక సమస్యలు వస్తాయని హెచ్చరిస్తున్నారు. దీని వల్ల జీర్ణవ్యవస్థపై తీవ్ర ప్రభావం పడుతుందని అంటున్నారు. ముఖ్యంగా కొవ్వు పదార్థాలు జీర్ణం కాకుండానే కాలేయంలోకి చేరిపోతున్నాయని తెలిపారు. ఫలితంగా ఫ్యాటీ లివర్ లాంటి జబ్బులు వస్తున్నాయని చెబుతున్నారు. ఇలా అనవసరంగా ప్రయోగాలు చేసి.. అలవాటు లేని పదార్థాలు తీసుకుని ఇబ్బందులు పడవద్దని సలహా ఇస్తున్నారు. ఇలా తీసుకోవడం వల్ల తాత్కాలికంగా షుగర్ తగ్గినా.. దీర్ఘకాలంలో ప్రమాదాలు తలెత్తే అవకాశం ఉందని వెల్లడిస్తున్నారు. అందుకే ఈ ఆహార ప్రయోగాలకు దూరంగా ఉండాలని వివరిస్తున్నారు.

జొన్న రొట్టెలు గ్లైసెమిక్ ఇండెక్స్ అంటే?

మనం ప్రతి రోజు తీసుకునే ఆహారంలో ఉండే కార్బోహైడ్రేట్స్ వల్ల రక్తంలోని చక్కెర స్థాయిలు పెరుగుతుంటాయని నిపుణులు అంటున్నారు. ఇలా రక్తంలో చక్కెర స్థాయి ఎంత మేర పెరుగుతుందో తెలిపే కొలమానాన్నే గ్లైసెమిక్ ఇండెక్స్ అని పిలుస్తుంటారు. ఇలా మనం తీసుకునే ఆహారంలో చక్కెర స్థాయి 55కు మించకుండా ఉండే తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ అని, 5669 మధ్య ఉంటే మధ్యస్థ, 70కి మించి ఉంటే అధిక గ్లైసెమిక్ ఇండెక్సా పేర్కొంటారు.



## లూయిస్ అంధుల ఆదర్శ పాఠశాలలో చిన్నారులకు భోజన వితరణ

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :
లంక శ్రీవల్లిపుట్టిన రోజు సందర్భంగా శ్రీవల్లి తల్లిదండ్రులు వరంగల్ లో గల లూయిస్ అంధుల ఆదర్శ పాఠశాలలోని చిన్నారులకు సోమవారం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. లంక శివ కుమార్ – నాగలక్ష్మి దంపతుల కుమార్తె లంక శ్రీవల్లి పుట్టిన రోజు సందర్భంగా




లంక శివ కుమార్ – నాగలక్ష్మి దంపతుల సహకారంతో యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో వరంగల్ లో గల లూయిస్ అంధుల ఆదర్శ పాఠశాలలో ఉన్న చిన్నారులకు 390వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లంక శివ కుమార్ – నాగలక్ష్మి, లంక (శ్రీవల్లి, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, కానిస్టేబుల్ బొట్టు కమలాకర్, కోలా రాజేష్, కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), కానిస్టేబుల్ బొట్టు కమలాకర్, కోలా రాజేష్, ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెల సుమన్, అలువల పృథ్వీ, ఉప్పలపల్లి రాజ్ కుమార్, మునిగాల రాంప్రసాద్, ఊరటి రవికుమార్, సృజన, జ్యోతి, భావన, బిటుకూరి యాకయ్య, పాలకుర్తి విష్ణు, ఎస్.కె ముస్తఫా, లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ (హైకోర్ట్ అడ్వకేట్), యాద రవి కుమార్, చెలిమల్ల అశోక్ కుమార్, తూనం రాము, సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్, మండల భూపాల్, మోడెం రాజశేఖర్ గౌడ్, నాగవెల్లి కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారించండి

బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్) :
ప్రజా ఫిర్యాదుల పరిష్కారం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు.



సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కమిషనర్ పాల్గొని ప్రజల నుండి వినతులను స్వీకరించి, వాటిపరిష్కార నిమిత్తం వివిధ విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా ఎస్ఈ ప్రవీణ్ చంద్ర సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఐయలజెస్ట్ మాధవ రెడ్డి హెచ్ ఓ లు రమేష్ లక్ష్మారెడ్డి ఇన్చార్జి సి పి రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్లు ప్రసన్న రాణి, రాజేశ్వర్, పన్నుల అధికారి రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## లేబ్రాసి డబ్బులు చెల్లించండి కొత్త సర్వేలు చేస్తాం

ఆశ వర్కర్ల సమస్యలపై అసెంబ్లీలో చర్చించాలి.

నారాయణఖేడ్ నియోజకవర్గం మార్చ్ 17(సాక్ష్యం న్యూస్ )
లేప్రాసి పాత బకాయిలు చెల్లించాలని సోమవారం నిజాంపేట్ మండలం, ఎదుట సిఐటియూ ఆధ్వర్యంలో ఆశ వర్కర్లు ధర్నా చేపట్టారు. అనంతరం మెడికల్ ఆఫీసర్ జవేరియా సూపర్వైజర్ రాజీ గార్ల కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు నారాయణఖేడ్ డివిజన్ కార్యదర్శి, నల్లపల్లి రమేష్ మాట్లాడుతూ ఆశా



వర్కాలకు గత మూడు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న లేప్రాసి మరియు సంవత్సరం నుండి పల్స్ పోలియో పాత బకాయిలు చెల్లిస్తేనే కొత్త సర్వేలు చేస్తామని అన్నారు.ప్రభుత్వం అధికారంలోకి రాకముందు పర్మినెంట్ చేస్తామని 18000 జీతం పెంచుతామని ప్రమాద బీమా వర్తింప చేస్తామని ఉద్యోగస్తులగా గుర్తిస్తామని మరణించిన అనంతరం మట్టి ఖర్చులు రిటర్మెంట్ బెనిఫిట్స్ ఈఎస్ఐపిఎఫ్ సౌకర్యాలు కల్పిస్తామని అనేక హామీలు ఇచ్చిన అధికారంలో రాగానే పట్టించుకోవడం లేదన్నారు ఇప్పటికైనా ఆశ వర్కర్ల సమస్యలపై అసెంబ్లీ సమావేశంలో చర్చించే సమస్యలు పరిష్కారం చేయాలని లేనియెడల భవిష్యత్తు ప్రభుత్వంపై ఉద్యమ కార్యచరణ నిర్వహిస్తామని సిఐటియు ఏరియా కార్యదర్శి రమేష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కరస్ గుత్తి ఆశ యూనియన్ అధ్యక్షురాలు రేష్మ లక్ష్మి రేణుక తదితరులు పాల్గొన్నారు

# దళిత బంధు సాధన సమితి పేరుతో దళితులను మోసం చేస్తున్న కోగిల మహేష్

**తన స్థాయిని మరిచి మాట్లాడుతున్నారు**

**దళిత బంధు సాధన సమితి పేరుతో దళితులను మోసం చేస్తున్న కోగిల మహేష్**

**తన స్థాయిని మరిచి మాట్లాడుతున్నారు**

ములుగు ప్రతినిధి,
మార్చి 17సాక్ష్యం న్యూస్ :
ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ కి సవాల్ విసిరే స్థాయి నీది కాదని రోజుకో పార్టీ మారుస్తూ, పూటకో వేషం కట్టి దళితుల పేరుతో మోసం చేసే వ్యక్తి కోగిల మహేష్ గతంలో కాంగ్రెస్ పార్టీలో ఉంటూనే కాంగ్రెస్ పార్టీ నేత నల్లెల కుమారస్వామి ని మోసగించిన చరిత్ర కోగిల మహేష్ దిని వాపోయారు.మా జిల్లా అధ్యక్షుడు అశోక్ ని విమర్శించే స్థాయి నీది కాదు. స్థాయి తెలుసుకుని మాట్లాడాలన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే దళితుడిని సిఎం చేస్తానని చెప్పిన కెసిఆర్ ఎందుకు చేయలేదని దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తానని చెప్పి దళితులను మోసం చేసినపుడు మీరు ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు.ఎన్నికల ముందు దళితులందరికి దళిత బంధు ఇస్తానని చెప్పి కెసిఆర్ మోసం చేసినపుడు నీ పోరాటం ఎటు వెళ్ళింది. అన్నారు.ప్రతి ఇంటికి ఉద్యోగం ఇస్తానని నమ్మించిన కెసిఆర్ గద్దెనెక్కిండు ఇంటికొక ఉద్యోగం ఏమైంది. నిరుద్యోగ యువతను మోసం చేసింది బిఆర్ఎస్ పార్టీ కాదా అన్నారుమిషన్ కాకతీయ, మిషన్ భగీరథ పేర్లతో తెలంగాణ రాష్ట్ర ప్రజా ధనాన్ని దోచుకున్న కుటుంబం కల్వకుంట్ల కుటుంబం. అన్నారు.లిక్కర్ స్కాంలో పట్టుబడి జైలుకి వెళ్ళిన ఘనత కెసిఆర్ బిడ్డ కవితది కాదా అంటూ బి



ఆర్ ఎస్ పార్టీ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో నాణ్యత లేని ప్రాజెక్టును కట్టి కోట్ల స్కాం చేసిన ఘనత బి.ఆర్.ఎస్.పార్టీది.అన్నారు కెసిఆర్ గోదావరి పరివాహక ప్రాంతంలోని గ్రామాలు వరద ముంపుకు గురి అయి పంట నష్టం జరిగితే నష్ట పరిహారం ఎందుకు చెల్లించలేదనీదుముంటే పది సంవత్సరాల పాలనపై చర్చకు సిద్ధమైతే రా అంటూ సవాల్ విసిరారు ములుగు జిల్లా కేంద్రంలో ఏర్పాటు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుల ముఖ్య సమావేశానికి ములుగు పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొగిల రాంబాబు విచ్చేసి బి.ఆర్.ఎస్.పార్టీ యువజన నాయకుడు కోగిల మహేష్ తన స్థాయిని మరిచి మాట్లాడుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల కోరిక మేరకు తెలంగాణ రాష్ట్రాన్ని తల్లి సోనియమ్మ ఇస్తే, మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చింది కెసిఆర్ కాదా, అప్పులకుప్పగా రాష్ట్రాన్ని మార్చి అభివృద్ధి అని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. అసలు అభివృద్ధి అంటే ఏంటో బి.ఆర్.ఎస్.పార్టీ నాయకులకు తెలిసే తెలియదో అని, తెలంగాణ రాష్ట్రం వచ్చాక దళితుడిని సిఎం చేస్తానని మోసం చేసిన పార్టీ బి.ఆర్.ఎస్.పార్టీ, దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తానని చెప్పి మోసం చేసిన పార్టీ, ఎస్సి, ఎస్టి బ్యాక్లాగ్ పోస్టులు కూడా ఇవ్వకుండా దళితుల అభివృద్ధిని తుంగలో తొక్కిన ఏకైక వ్యక్తి కెసిఆర్ గత పదేళ్ల పాలనలో దళితుల భూములు గుంజుకుని కనీసం నష్ట పరిహారం కూడా కట్టించని పార్టీ బి.ఆర్.ఎస్.పార్టీ, అడుగడుగునా దళితులను మోసం చేస్తూ, దళితులకు అన్యాయం చేస్తూ, దళితుడిని డిప్యూటీ సిఎం చేసి వెంటనే తీసివేసి అవమానించిన ఏకైక పార్టీ బి.ఆర్.ఎస్. పార్టీ, అలాంటి పార్టీలో దళితుల పేర్లు చెప్పుకుంటూ, స్వార్థపూరిత బుద్ధితో, తన రాజకీయ ఎదుగుదల కోసం మహేష్ ఏది పడితే అది మాట్లాడితే ఊరుకునే ప్రసక్తి లేదని అన్నారు. మహేష్ నిజంగా మీకు దమ్ముంటే చర్చకు రండి కేజీ టూ పీజీ ఉచిత విద్య ఏమైంది అని, ఇంటికో ఉద్యోగం ఏమైంది అని, గోదావరి కరకట్ట కోసం 133 కోట్లు బి.ఆర్.ఎస్.పార్టీ మంజూరు చేస్తే ఎందుకు కరకట్ట ప్రారంభించలేదు అని, బీసీ బంధు, గిరిజన బంధు, మైనారిటీ బంధులు ఎక్కడికి వెళ్ళాయి అని, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ పథకాల వెనుక ప్రజా ధనాన్ని ఎలా దోచుకున్నారు అని, కాళేశ్వరం ప్రాజెక్టు మీద ఎన్ని వేల కోట్ల స్కాం జరిగిందో బయటపెట్టడానికి చర్చకు రండి నేను ఎల్లప్పుడూ సిద్ధం నువ్వు సిద్ధం అయితే చెప్పు నేను వస్తా ప్రతి ఒక్క విషయం గురించి చర్చించుకుందాం అని సవాల్ విసిరారు. అనుక్షణం దళితులను మోసగించిన పార్టీలో మీరు మీ స్వలాభం కోసం చేరి, మా జిల్లా అధ్యక్షులు అశోక్ ని విమర్శిస్తే సహించేది లేదని అన్నారు. ఒకసారి నీ స్థాయిని నువ్వు గుర్తు చేసుకో అంతేకాని, నీ స్థాయిని మరిచి మాట్లాడకు అని సూచించారు. గతంలో మీరు కాంగ్రెస్ పార్టీలో ఉంటూనే సొంత పార్టీ నేతను ఓడించిన చరిత్ర నీది అది ములుగు ప్రజలందరికీ తెలుసని, ఇవ్వాళ మీరు అశోక్ గురించి మాట్లాడటం సిగ్గు చేటు అని అన్నారు. గత పదేళ్ల పాలనలో మీ బి.ఆర్.ఎస్.పార్టీ అధికారంలో ఉన్నప్పుడు దళిత బంధు ఎందుకు ఇవ్వలేదో చెప్పండి, మీ ప్రభుత్వంలో రాని దళిత బంధు కోసం పాపం అమాయకులైన దళితులను వెంటబెట్టుకుని దళిత బంధు పేరుతో వారిని మోసం చేయకు అని అన్నారు. ఇప్పటికీ అయిన మా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 15 నెలల పాలన గురించి నేను చర్చకు సిద్ధం, దమ్ముంటే మీ బి.ఆర్.ఎస్.పార్టీ పదేళ్లలో అమలు కాని పథకాల పైన నువ్వు చర్చకు సిద్ధం అయితే రా అని బహిరంగ సవాల్ విసిరారు.ఈ కార్యక్రమంలో ములుగు మండల దళిత కాంగ్రెస్ అధ్యక్షులు మట్టెవాడ తిరుపతి, ఎస్.సి. సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బోడ రఘు, ఎస్.సి.సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓరుగంటి అనిల్, పట్టణ ఉపాధ్యక్షులు బోడ సతీష్, శ్రావణ్, సారయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిలో చేపట్టినపూ అక్రమ నిర్మాణాలు కూల్చివేయాలి

హౌతాహశీల్దార్ కు వినతి పత్రం అందజేసిన సిపిఎం నాయకులు

నర్సంపేట మార్చి 17
(సాక్ష్యం న్యూస్ ) :
నర్సంపేట పట్టణంలోని సర్వేనంబర్ 121హెప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మిస్తున్నహాకట్టడాలను కూల్చివేసి, భూ కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలనిహా నర్సంపేట మండల తహశీల్దార్హా కార్యాలయంలో సిపిఎం ఆధ్వర్యంలోహా వినతి పత్రం అందజేశారు. సిపిఎం నర్సంపేట మండల పట్టణ కార్యదర్శులు కోరబోయిన కుమారస్వామి హన్మకొండహశ్రీధర్ లు మాట్లాడుతూ ప్రభుత్వ భూములను కాపాడంలో అధికారుల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ పేదవారికి ఒక న్యాయంగా ధనవంతులకు ఒక న్యాయంగాహా మున్సిపాలిటీహాహెవెన్యూ అధికారులు వ్యవహరిస్తున్నారని విమర్శించారు.హా నర్సంపేట పట్టణంలోహాహుపేద నిరుపేద కుటుంబాలు స్థలం కొనుగోలు చేసి నివాసం ఉండడానికి ఇల్లు కట్టుకుంటుంటే ప్రభుత్వ భూమి అని అనుమతులు లేవనిహాఅధికారులు కూల్చివేసిన ఘటనలు అనేకంగా ఉ న్నాయన్నారు. అలాంటిది ప్రభుత్వ భూమి 121 సర్వే నంబర్ లో ఓ ఉన్నత ప్రభుత్వ ఉద్యోగి వ్యక్తి రాత్రికి రాత్రిహా బోరు వేసి పిల్లర్స్ తో అక్రమ నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు.అట్టి నిర్మాణంపైహాఫిర్యాదు చేసిన అధికారులు కన్నెత్తి చూడకపోవడం దారుణమన్నారు. పేదోడు ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకుంటే ఆగా మేఘాలమీదహాఅధికారులు వచ్చిహా పేదోళ్ళపైహాకేసులు పెట్టి భయానక



వాతావరణ నెలకొంటుందన్నారు.సర్వే నెంబర్ 121 ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు చేపడుతుంటే ఫిర్యాదు చేసినహాఅక్రమ నిర్మాణాన్ని కూల్చేయకుండా వారిపై కేసులు నమోదు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం వెనుకహాఆంతర్యం ఏమిటి అని ప్రశ్నించారు.ప్రభుత్వ భూములను కాపాడకుండా భూకబ్జాదారులకు వంత పాడడం సరికాదని హితవు పలికారు.నర్సంపేట పట్టణంలో ప్రభుత్వ కార్యాలయాలకుహా సొంత భవనాలు నిర్మాణాలు లేక అద్దె భవనాలల్లో విధులు నిర్వహిస్తున్నారన్నారు.అనేక మంది నిలువ నీడ లేని పేదలు ఉన్నారని అన్నారు.హాకబ్జాకు గురైన ప్రభుత్వ భూములను గుర్తించి ప్రభుత్వం స్వాధీనం చేసుకునిహాహాప్రభుత్వ అవసరాలకు ఉపయోగించాలని 121 సర్వే నంబర్ లో అక్రమ కట్టడాలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు గడ్డమీది బాలకృష్ణ, నాయకులు జగన్నాథం కార్తీక్, ఐటిపాముల వెంకన్న, దాసరి నరేష్,జాటోత్ వీరన్న, పసునూరి మహేష్, రమేష్ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ నూతన సీపీ సన్ ప్రీత్ సింగ్ కు బిజేపీ శుభాకాంక్షలు

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ):
వరంగల్ పోలీస్ కమీషనర్ గా సన్ ప్రీత్ సింగ్ (ఐపిఎస్) ఐటీవల బాధ్యతలుస్వీకరించారు.కాగా భారతీయ జనతా పార్టీ సీనియర్ జాతీయ నాయకులు,వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు,వన్నాల శ్రీరాములు,బీజేపీ రాష్ట్ర నాయకులు ఎడ్ల అశోక్



రెడ్డి,హన్మకొండ జిల్లా ప్రజా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ గజ్జెల్లి శ్రీరాములు లు సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.శాంతి భద్రతల పరిరక్షణలో సన్ ప్రీత్ సింఘ్ రాణించాలని,సంఘ విద్రోహశక్తులకు కట్టడి చేయడంలో పోలీసింగ్ అమలు చేయాలని వారు ఆకాంక్షించారు.సన్ ప్రీత్ సింగ్ విధినిర్వహణలో విజయం సాధించాలని పరిస్థితులు అనుకూలంగా సహకరించాలని,మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని తక్కెళ్లపల్లి రాజేశ్వర్ రావు,వన్నాల శ్రీరాములు తదితరు.

## ప్రజావాణి ఫిర్యాదులను త్వరితంగా పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :
ప్రజావాణిలో స్వీకరించిన దరకాస్తులు త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగినహాప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి డిఆర్ఓ



విజయలక్ష్మిలతో కలిసి జిల్లావ్యాప్తంగా ప్రజలహాండి పలు సమస్యలపై మొత్తంహా దరఖాస్తులు రాగా, వాటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ ప్రజల సమస్యలను మానవతా దృక్పథంతో పరిష్కరించాలనిహాసంబంధితహాధికారులను ఆదేశించారు.నేటి ప్రజా వాణిలో రెవెన్యూ శాఖ కు సంబంధించి 20, పోలీసు శాఖ 11, వైద్య ఆరోగ్య శాఖ 7, పౌర సరఫరాల శాఖ 7, కలెక్టరేట్ 6, జిడబ్ల్యూఎంసి -6, హౌసింగ్ శాఖ – 4 ధరఖాస్తులు, వివిధ శాఖలకు సంబంధించిన పలు సమస్యల పై దరఖాస్తులు స్వీకరించారు.ప్రభుత్వ నిబంధనల మేరకు పరిష్కరించలేని దరఖాస్తులను ఆయా దరఖాస్తుదారులకి స్పష్టంగా తెలియపరచాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.సీఎం ప్రజావాణిలో స్వీకరించిన సంబంధిత శాఖల వారీగా పెండింగ్ లో ఉ న్న దరఖాస్తులను పరిశీలించి సకాలంలో పరిష్కరించాలని అధికారులను కలెక్టర్ సూచించారు.అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మండల ప్రత్యేక అధికారులతో వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చేపడుతున్న చర్యలు,విద్యుత్ సరఫరా, రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ విందుల ఏర్పాటు తదితర అంశాలపై మండలాల వారీగా కలెంకకర్ల సమీక్షించి సమర్థవంతంగా నిర్వహించుటకు అధికారులకు పలు సలహాలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిఆర్డిఓ కౌసల్య దేవి, ఆర్డీఓ లు , జిల్లా అధికారులు, తహశీల్దార్లు, తదితరులుహాపాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

సాక్ష్యం న్యూస్ సదాశివపేట
సంగారెడ్డి జిల్లా తారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో ఎన్ఎస్ఎస్ విభాగాలు వృక్షాలను మరియు చెత్తాచెదారాన్ని శ్రమదానము ద్వారా తొలగించడం జరిగిందని, స్వచ్ఛమైన పరిసరాలను ఏర్పరచి పర్యావరణ పరిరక్షణకు అందరూ పాటుపడాలని తెలిపినారు. మనము ప్రతి వస్తువును ఉ పయోగించేటప్పుడు ప్లాస్టిక్ సంచులను ఉ పయోగించడం చేసుకున్నామని, ఇది పర్యావరణానికి హాని చేయడమే కాకుండా జంతు జాలానికి ప్రమాదకరమైన పరిస్థితులను తీసుకొని వచ్చిందని,




,ఎన్సిసి మరియు వృక్షశాస్త్ర విభాగము ఆధ్వర్యంలో బిస్లరీ కంపెనీ, ఇండియా వారి సహాయముతో నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె ఎస్ ఎస్ రత్న ప్రసాద్ తెలిపినారు. పరిశుభ్రమైన పరిసరాలను ఏర్పరచి ,భవిష్యత్తు తరాలకు అందించే బాధ్యత నేటి యువతరానిదే అని, అందులో భాగంగా కేంద్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛత ఈ సేవా కార్యక్రమాన్ని కళాశాలలో నిర్వహించడం జరిగిందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాలలో బిస్లరీ కంపెనీ ప్రైవేట్ ఇండియా వారి సహకారంతో ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల కలుష్యం పెరిగి క్యాన్సర్ వంటి ప్రమాదకరమైన వ్యాధుల బారిన ప్రజలు పడడం చాలా బాధాకరమని తెలిపినారు. కావున ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్, దాని సంబంధిత పదార్థాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉ పయోగించరాదని, దాని బదులుగా మట్టిలో కరిగిపోయే కాగితపు సంచులను, జూట్ బ్యాగులను వాడడం అలవాటుగా చేసుకోవాలని, దినవల్ల ఆరోగ్యకరమైన జీవితమే కాకుండా పర్యావరణంలో సమతుల్యత ఏర్పడుతుందని తెలిపినారు. ప్లాస్టిక్ వ్యర్థాలను తినడం వల్ల పశువులు మరణించి వాటి సంఖ్య చాలా తగ్గిందని, పశుసంపదలకు ప్రమాదకరమైన పరిస్థితులు ఏర్పడ్డాయని, వాటి మనుగడ ప్రశ్నార్థకంగా మారిందని, దీనికి ఒకటే మనము మనమందరము ప్లాస్టిక్ ఉ పయోగాన్ని పూర్తిగా తగ్గించుకోవాలని తెలిపినారు. ప్రస్తుతము ఉన్నటువంటి ప్లాస్టిక్ వ్యర్థాలు తగ్గడానికి కొన్ని వందల సంవత్సరాలు పడుతుందని, ఇది మనము ఆధునీకరణ, పారిశ్రామికీకరణల పేరుతో చేసుకున్న చెడు అని తెలిపినారు. యువతరం అనుకుంటే దేనినైనా సాధించగలరు కాబట్టి ప్లాస్టిక్ పదార్థాల వినియోగముపై ప్రజలలో అవగాహన పెంచవలసిన బాధ్యత యువత దమీదనే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిస్లరీ కంపెనీ సౌత్ జోనల్ అసిస్టెంట్ మేనేజర్ దినకరన్ తెలిపినారు. అనంతరము ఈ కార్యక్రమములో పాల్గొన్న విద్యార్థులకు ప్లాస్టిక్ వ్యర్థాలతో చేసిన టీ షర్ట్ లను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ శ్రీమతి నిర్మల, డాక్టర్ జగదీశ్వర్, ఎన్సిసి అధికారి డాక్టర్ విజయ, వృక్షశాస్త్ర విభాగ అధిపతి డాక్టర్ ఎస్ విజయ, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ సదయ కుమార్, డాక్టర్ వాణి, డాక్టర్ జ్యోత్స్న, డాక్టర్ సుమతి దేవి, అధ్యాపకులు డాక్టర్ సరోజినీ చక్రవర్తి, డాక్టర్ అనురాధ, బిస్లరీ కంపెనీ కి చెందిన ఎస్ ఆర్ ఎగ్జిక్యూటివ్ బాల స్వైదబాబు, సంగారెడ్డి మున్సిపల్టీ చెందిన ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ నరేష్, శానిటరీ ఇన్స్పెక్టర్ అంజనేలురావు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం విద్యపై ప్రత్యేక దృష్టితో పీఎం శ్రీ పథకం

### పీఎం శ్రీ ఎంపికైన మోడల్ పాఠశాలకు సందర్శించిన బీజేపి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ రాణా ప్రతాప్ రెడ్డి

నర్సంపేట మార్చి 17 (సాక్ష్యం న్యూస్ ) :
ప్రధానమంత్రి స్కూల్ ఆఫ్ రైజింగ్ ఇండియా ద్వారా ఎంపికైన వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం అమీనాబాద్ మోడల్ స్కూల్ నుహా భారతీయ జనతా పార్టీహావరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డిహా సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా రాణా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్యపై ప్రత్యేక దృష్టితో విద్య ద్వారా వ్యక్తి నిర్మాణం తద్వారా జాతి నిర్మాణం జరిగి సౌశీల్యవంతమైన భారత్ కోసం జాతి జీవనంలో నీతి నిజాయితీ అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం విద్యార్థులకు ప్రాథమిక స్థాయిలోనే నాణ్యమైన విద్య అందించడానికి భవిష్యత్ తరాలు నైపుణ్య వృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం పీఎం శ్రీహాపథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఈ పథకంలో ఎంపికైన పాఠశాలకు ఐదు సంవత్సరాల కాలంలో ఒక కోటి రూపాయల మౌలిక వసతుల కోసం విద్యార్థుల మేధోసంపతి పెంపుకు కృషి పెంపొందించడం కోసం ఖర్చు చేస్తుందన్నారు. ప్రతి సంవత్సరానికి 20 లక్షలు, వీటిలో ప్రతి విద్యార్థిని విజ్ఞాన విహారయాత్రకు తీసుకెళ్ళడం , ఏకరూప దుస్తులను పాఠ్యపుస్తకాలను ఉచితంగా అందించడం సైన్స్ మ్యాథ్స్ లాబరేటరీలను ఏర్పాటు చేయడం , విద్యార్థుల క్రమశిక్షణ కోసం ఎన్ సీసీ ని ఏర్పాటు చేస్తుందన్నారు. అలాగే ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులకు ఉపకార వేతనాలు అందిస్తుంది, రుచికరమైన పౌష్టికమైన భోజనం అందిస్తుంది. డిజిటల్ క్లాసుల రూమ్ లు లాబరేటరీలు ఏర్పాటు చేస్తుందన్నారు. విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకొని భావి భారతంలో ఉత్తమ పౌరులుగా పారిశ్రామికవేత్తలుగా వాణిజ్యవేత్తలుగా యువతను







ప్రేరేపించే విధంగా ఆదర్శంగా నిలవాలని అకాంక్షించారు. మీ ప్రాంతంలో పాఠశాలను ఎంపికకు కృషిచేసిన పాఠశాల ప్రిన్సిపాల్ కి ఉపాధ్యాయుల బృందానికి బిజెపి కృతజ్ఞతలు తెలియజేస్తుందన్నారు. ఈ పథకానికి మంజూరు చేసినహా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి నర్సంపేట భారతీయ జనతా పార్టీ తరుపున ధన్యవాదాలు తెలియజేశారు. డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ద్వారా అటల్ దిక్కరింగ్ ల్యాబ్ ల కోసం పది లక్షల రూపాయల నిధులను కూడా అనేక పాఠశాలకు మంజూరు చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పీఎం శ్రీ ఎంపికైన పాఠశాలకు కూడా నిర్వహణ నిధులు ప్రతి ఏటా ఇచ్చినట్టుగానే ఈ విద్యా సంవత్సరం కూడా ఇవ్వాలనిహాడిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ చెన్నారావుపేట మండల అధ్యక్షులు దామరుప్పుల శేఖర్ , జిల్లా కౌన్సిల్ సభ్యులు దుంక దువ్వహారంజిత్ , సీనియర్ నాయకులు వనపర్తి మల్లయ్య ,హాబీజేవైఎం నాయకులు జూలూరి మనీష్ గౌడ్హాజిల్లా బీజేవైఎం ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్ హాబీజేవైఎం జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు, సీనియర్ నాయకులు మురహరి విజయ్హా మండల బీజేవైఎం అధ్యక్షులు కొంకటి నవీన్ రెడ్డి, భానోత్ రాజేందర్, మండల నాయకులు కీసరి సాంబరాజు, లక్ష్మీనారాయణ , కాటి హరీష్ , మామిడాల రమేష్ , హరికృష్ణ , గణేష్ , శ్రీనాథ్ , నరేష్ , సంతోష్ , నరేష్,భవాని శంకర్హా కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ పంఢ్ చెక్కులను పంపిణీ చేసిన - సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి

సిద్దిపేట సాక్ష్యం న్యూస్ :
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ల ఆధ్వర్యం లో తామంతా నిరంతరం ప్రజల శ్రేయస్సు కోసం పనిచేస్తున్నామని,సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పేద బడుగు బలహీన వర్గాల వారికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్నామని సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ



చైర్మన్ కేడం లింగమూర్తి అన్నారు.కష్టకా లంలో వివిధ అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొం ది,అనంతరం ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకున్న చెర్ల అంకిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన తి మ్మాపురం శ్రీకర్,చంద్లపూర్ గ్రామానికి చెందిన బాల్లింగ్ ప్రవలిక లబ్ధిదారులకు మంత్రి క్యాంప్ కార్యాలయంలో చెక్కు లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చెక్కులు అందుకున్న లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్ర మంలో సిద్దిపేట నియోజకవర్గ యువ జన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అజ్జు యాదవ్,కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ సి ద్దిపేట జిల్లా కార్యదర్శి చిక్కుడు అనిల్ కుమార్,చిన్నకోడూరు మండలం యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చింతల రాజు యాదవ్ ఎన్ఎస్ఐ విద్యార్థులు బైరోజు రాకేష్,తిమ్మా పురం రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యా దులకు సత్వరమే పరిష్కారం చూపాలి

### –జిల్లా కలెక్టర్ ఎం మను చౌదరి

సిద్దిపేట సాక్ష్యం న్యూస్ :
సోమవారం సమీకృత జిల్లా కార్యాల యాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి





ఫిర్యాదు లు,వినతులను జిల్లా అదనపు కలె క్టర్లు గరిమా అగ్రవాల్,అబ్దుల్ హమీద్ లతో కలిసి జిల్లా కలెక్టర్ స్వీకరించా రు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మా ట్లాడుతూ.. సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వస్తారని,అధి కారులు వారి శాఖల వారిగా స్వీకరిం చిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.అర్జీలను పెండింగ్‌లో పెట్ట కుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరు పుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.కాగా ప్రజా వాణి కార్యక్రమానికి మొత్తం 43 ఫిర్యా దులు,వాటిని వెంటనే సంబంధిత అధి కారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగ రాజ మ్మ,డిఆర్డిఓ జయదేవ్ ఆర్య,వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో పూర్తిగా విఫలం!!

సాక్ష్యం న్యూస్, శివంపేట.
శివంపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాజా రమణ గౌడ్ అధ్యక్షతన పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.



ఈ సందర్భంగా మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజా రమణ గౌడ్, జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా మాట్లాడుతూ అసాధ్యమైన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా బారాస నాయకుల దిష్టిబొమ్మలను తగలబెట్టడం సమంజసం కాదు అని హెచ్చరించారు. అభివృద్ధి కార్యక్రమాలలో పోటీపడాలి కానీ దిష్టిబొమ్మలను తగలబెట్టడం బూతులు తిట్టడం తగదు అని కాంగ్రెస్ నాయకులకు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్, నర్సాపూర్ ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ గొర్రె వెంకట్ రెడ్డి స్థానిక శివంపేట గ్రామ మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, మండల బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొత్తపేట యాద గౌడ్ గ్రామ అధ్యక్షులు ముదగల లక్ష్మీ నరసయ్య, మండలంలోని వివిధ గ్రామాల బిఆర్ఎస్ పార్టీనాయకులు, తదితరులు విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు.

# ఆస్తి, నీటి పన్నుల సేకరణలో నిర్దేశిత లక్ష్యాన్ని సాధించండి

### గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి

### కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖడ్

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో (సాక్ష్యం న్యూస్ ) :
ఆస్తి, నల్లా పన్నుల వసూళ్లలో నిర్దేశిత లక్ష్యాన్ని అంకిత భావంతో సాధించాలని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు.సోమవారం మేయర్ జి డబ్ల్యూ ఎం సి కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడ్ తో కలిసి 2024 -25 ఆర్థిక సంవత్సరంలో పన్నుల సేకరణ, ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కరణ పురోగతిని, రంజాన్ పండుగ సందర్భంగా బల్దియా ఆధ్వర్యంలో ఏర్పాట్లపై సమీక్షించి వేగవంతంగా నిర్వహించుటకు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ కమిషనర్లు పన్నుల సేకరణ పై సర్కిళ్ల వారీగా సమీక్షిస్తూ 2024 -25 ఆర్థిక సంవత్సరంలో 118.06 కోట్ల రూపాయల సేకరణ లక్ష్యం కాగా ఇప్పటివరకు 51 శాతంతో 60. 17 కోట్ల రూపాయలు సేకరించడం జరిగిందన్నారు.నీటి పన్ను లక్ష్యం రూ 30.18 కోట్లు కాగా, కేవలం 79 లక్షల రూపాయలు సేకరించడం జరిగిందన్నారు. పన్నుల వసూళ్లకు కేవలం పక్షం రోజుల సమయం మాత్రమే మిగిలి ఉన్నదని, కనీసం 85 శాతం పన్నుల సేకరణే లక్ష్యంగా అంకిత భావంతో సమష్టిగా కృషి చేయాలన్నారు.కాజిపేట, కాశిబుగ్గ సర్కిళ్ల పరిధిలో ప్రతి సర్కిల్ నుండి గుర్తించిన వంద మంది బడా బకాయిదారులకు రెడ్ నోటీసులు ఇదివరకు అందజేయడం జరిగిందని, పన్ను చెల్లించని పక్షంలో నిబంధనల మేరకు కఠినంగా వ్యవహరించి ప్రాపర్టీస్ లను సీజ్ చేయాలని ఆదేశించారు. కమర్షియల్,అపార్ట్మెంట్స్, రెసిడెన్షియల్ లలో పెండింగ్ లో ఉన్న నల్లా పన్ను చెల్లించని వారిని వెంటపడి సేకరించాలని ఆదేశించారు. మేయర్ గుండు సుధారాణి ఎల్ఆర్ఎస్ పురోగతిపై సమీక్షించగా, జిడబ్ల్యుఎంసి పరిధిలో భూముల క్రమబద్ధీకరణకు లక్ష దరఖాస్తులు రాగా వాటిలో 14, 088 మంది క్రమబద్ధీకరించుకొనుటకు ఫీజులు చెల్లించారని, 680 మందికి క్రమబద్ధీకరణ ధ్రువపత్రాలు అందజేయడం అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగర ప్రజలు ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ ప్రభుత్వం కల్పించిన సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మేయర్ కోరారు. 26 ఆగస్టు 2020 కు ముందు కచ్చా లేఅవుట్ చేసినవారు వాటిలో ప్లాట్లు కొనుగోలు చేసిన వారు, ఎల్ ఆర్ ఎస్ కొరకు దరఖాస్తు చేసుకున్న వారు ముందుకు వచ్చి 25% రిబేట్ తో ఈనెల 31 తేదీలోగా ఫీజులు చెల్లించి క్రమబద్ధీకరించుకోవాలని అన్నారు.బల్దియా వ్యాప్తంగా 10 ప్రాంతాల్లో సహాయక కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రతి కేంద్రం నుండి ప్రతిరోజు ఆర్పీలు ఫోన్ల ద్వారా ఎల్ఆర్ఎస్ ధరకాస్తుదారులకు ఫీజులు చెల్లించి ప్లాట్లను క్రమబద్ధీకరించుకోవాలని కోరడం జరుగుతుందన్నారు. దీనికి తోడుగా వివిధ ప్రచార మాధ్యమాలు, హెూల్డింగ్ ల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించాలనిసూచించారు.జీడబ్ల్యూఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడ్ మాట్లాడుతూ బల్దియా పరిధిలో



ఏర్పాటుచేసిన పది హెల్ప్ డెస్క్ ల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించడంతోపాటు ఎల్ ఆర్ ఎస్ పై వారికి ఉన్న సందేహాలను నివృత్తి చేస్తూ త్వరితంగా ఫీజు చెల్లించి క్రమబద్ధీకరించుకునే విధంగా ప్రోత్సహించాలని సూచించారు.రంజాన్ పండుగ ఏర్పాట్లపై మేయర్ సమీక్షిస్తూ గత సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం కూడా ముస్లిం సోదరులకు ఇబ్బందులు కలగకుండా బల్దియా ఆధ్వర్యంలో మసీదులకు, ఖబ్రస్తాన్ లకు లైటింగ్ లు, ఈద్గాలో పరిశుభ్రం చేయడం, తదితర ఏర్పాట్లు చేయాలని అధికారులను మేయర్ ఆదేశించారు.వేసవి దృష్ట్యా కుక్కల బెడద నివారణ నిమిత్తం కార్పొరేటర్ల సహకారంతో ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడంతో పాటు పలు ప్రాంతాల్లో కుక్కల కొరకు నీటి తొట్టిలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కమిషనర్ జోన, ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర, సీఎం హెచ్ ఓ డాక్టర్ రాజారెడ్డి, ఇన్చార్జిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్లు రవీందర్, ప్రసన్న రాణి, రాజేశ్వర్, టాక్సేషన్ ఆఫీసర్ రామకృష్ణ, ఇంజనీరింగ్ టౌన్ ప్లానింగ్, ఎలక్ట్రికల్, రెవెన్యూ, తదితర విభాగాల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# నీటి సరఫరాలో అవాంతరాలు లేకుండా చూడండి

### నగర మేయర్ గుండు సుధారాణి

ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రతినిధి (సాక్ష్యం న్యూస్ ) :
వేసవి కాలం దృష్ట్యా ప్రజలకు నీటి సరఫరాలో అవాంతరాలు లేకుండా చూడాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు.సోమవారం బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే తో కలిసి మేయర్ నగర పరిధి లోని వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్ బాలాజీ నగర్ ఖాజీపేట విష్ణుపురి సోమిడి లో గల ఈ ఎస్ ఎల్ ఆర్ ల ను క్షేత్ర స్థాయి లో పరిశీలించి సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈసందర్భంగా మేయర్ కమిషనర్ లు వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్ ను సందర్శించి నీటి సరఫరా తీరు శుద్ధీకరణ విధానం ను అడిగి తెలుసుకొని ఫిల్టర్ బెడ్ నుండి ఎన్ని ప్రాంతాలకు నీరు సరఫరా జరుగుతుందని అడిగి తెలుసుకున్నారు.వడ్డేపల్లి జంక్షన్ కు చేరుకొని జంక్షన్ విస్తరణకు తీసుకోవాల్సిన చర్యలు గురించి టౌన్ ప్లానింగ్ అధికారులతో చర్చించి ఎన్ జీ ఓస్



కాలనీ వైపు ప్రజల సౌకర్యార్థం రోడ్ కు అడ్డం గా ఉన్న ఎలక్ట్రికల్ పోల్ ను తొలగించాలని అధికారులను ఆదేశించారు. బాలాజీ నగర్ ఖాజీపేట విష్ణుపురి లోని ఈ ఎస్ ఎల్ ఆర్ లను సందర్శించి స్థానిక కార్పొరేటర్ ను నీటి సరఫరా తీరు గురించి అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. బల్దియా కాకుండా ఇతర డిపార్ట్మెంట్ వారు అభివృద్ధి పనులు చేపట్టే క్రమం లో బల్దియా నుండి ఎన్ ఓ సి పొందిన తర్వాతే పనులు చేపట్టేలా చూడాలని అధికారులకు సూచించారు. అనంతరం సోమిడి రోడ్డులో వాటర్ సప్లై సరఫరా తీరును పరిశీలించారు.ఈకార్యక్రమంలో కార్పొరేటర్లు సిరంగి సునీల్ విజయ శ్రీ రజాలే ఎస్ ఈ ప్రవీణ్ చంద్ర సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి హెచ్ ఓ రమేష్ ఈ ఈ లు మహిందర్ మాధవి లత డి ఈ లు సారంగం కార్తీక్ రెడ్డి ఏ ఈ సరిత తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశం నిర్వహించిన - జిల్లా కలెక్టర్ ఎం మను చౌదరీ

సిద్దిపేట సాక్ష్యం న్యూస్ :
సోమవారం సమీకృత జిల్లా కార్యాల య సముదాయం లోని కాన్ఫరెన్స్ హాల్ లో ఎలక్షన్ కమీషన్ ఆఫ్ ఇండి యా ఆదేశాల



ప్రకారం గుర్తింపు పొంది న రాజకీయ పార్టీ ప్రతినిధులతో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ అమీద్ తో కలిసి జిల్లా కలెక్టర్ ఎం మను చౌదరీ సమావేశం నిర్వహించారు.ఈ సమావే శం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా మార్గ దర్శకాల ప్రకారం ప్రతి సంవత్సరం 18 సంవత్సరాలు నిండిన యువత ఓటర్ నమోదు చేసుకునేలా చూడాలని తెలి పారు.ఎలక్ట్రోరల్ రోల్ లో ఫోటో,అడ్ర స్ ఇతరత్రా అప్డేట్ చేసేందుకు సహక రించాలని సూచించారు.అలాగే అవస రమైన చోట కొత్త పోలింగ్ స్టేషన్ ఏర్పాటు మరియు పోలింగ్ స్టేషన్ మార్పు ఇతరత్రా విషయాల కోసం బీ ఎల్ ఓ లకు రాజకీయ పార్టీల తరపున బూత్ లెవెల్ ఏజెంట్లను కేటాయించాలని తెలిపారు.ఈ సమావేశంలో భారతీయ జనతా పార్టీ,సిపిఎం,కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## భూ అక్రమణా అంటూ అనుచిత వ్యాఖ్యలు సరికాదు

### మాజీ సర్పంచ్ నూకల కిషన్ రెడ్డి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మార్చ్ 17 సాక్ష్యం న్యూస్
మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం గుండెపుడి గ్రామంలో మాజీ సర్పంచి నూకల కిషన్ రెడ్డి పై ఆదివారం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో బయ్య సోమన్న అనే వ్యక్తి బింగి రమేష్ భూ అక్రమణా అంటూ అనుచిత వ్యాఖ్యలు చేసిన వారి ఇద్దరిపై కేసు నమోదు చేయాలని సోమవారం వారి ఇద్దరిపై కేసు నమోదు చేయాలని



మాజీ సర్పంచ్ కిషన్ రెడ్డి అన్నారు. గుండెపుడి గ్రామంలో పాఠశాల, దేవాలయం, హరితహారం పార్కు, క్రీడా ప్రాంగణం, వారి యొక్క సొంత భూమిని డొనేషన్ చేశారు. ఎక్కడ కూడా భూ ఆక్రమణలు గ్రామ ప్రజలకు అండదండగా ఉంటూ గ్రామ అభివృద్ధి లక్ష్యంగా చేశారు. ఆదివారం ప్రెస్ మీట్ పెట్టి బయ్య సోమన్న మతిస్థిమితం పోయి మాట్లాడుతూ తప్పుడు ఆరోపణలు చేసిన అతనిపై కఠిన చర్యలు తీసుకుంటూ పరువు నష్టం కింద వారిపై కేసు పెడుతున్నామని ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేసిన వారిపై సహించేది లేదని పట్టా భూములను పట్టుకొని భూ అక్రమములు చేసిండంటూ తప్పుడు ఆరోపణలు చేసిన వ్యక్తి బుద్ధి త్వరలోనే చెప్తామని అన్నారు. 2-20 గుంటల భూమి సర్వే నెంబర్లు2/2 ఉన్నది అది పట్టా భూమి మా అక్కకి ఇచ్చిన భూమి ఆ అద్దుల్లోకి పోయి వీడియో తీస్తూ తప్పుడు ఆరోపణలు చేస్తూ తప్పుడు సమాచారం మీడియాకు ఇస్తూ ఇలాంటి వ్యక్తులకు తగిన బుద్ధి చెబుతామని అన్నారు.

వారి వెంటనూకల సుధీర్ రెడ్డి,గుండగాని రమేష్, అశోక్ బోడపట్ల, శ్రీను బోడపట్ల, రేఖ నరేష్, లింగాల మహేందర్, గుండగాని మల్లయ్య, బర్మావత్ బిక్ష, పులుసు వేంకన్నా, పులుసు చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మవిశ్వాసంతో పరీక్షలను రాయండి

### సైకాలజిస్ట్ పోగు అశోక్

ఈనెల 21 నుండి రాష్ట్రవ్యాప్తంగా పదవ తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్షలను రాయబోతున్నారు. ఈ సమయంలో విద్యార్థులలో తెలియని భయం, ఒత్తిడి ఉండే అవకాశం ఉంటుంది. కాబట్టి విద్యార్థులు పరీక్షలు అంటే ఎలాంటి భయం లేకుండా, ఒత్తిడి లేకుండా ఆత్మవిశ్వాసంతో సిద్ధం కావాలని తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ పోగు అశోక్ విద్యార్థులకు సూచిస్తున్నారు. నేను బాగా చదవగలను, నేను పరీక్షలను బాగా రాయగలను, నాకు మంచి ఫలితాలు వస్తాయి, అనే ఆశావాహ దృక్పథంతో, మీ మీద మీకు నమ్మకం కలిగి ఉండాలని,



మీ మీద మీకు విశ్వాసం ఉండాలని, మహోన్నత విశ్వాసాల నుండి మహత్తర విజయాలు సాధించబడతాయి అని, ఆత్మవిశ్వాసం మీ ఆయుధమైతే విజయం మీ బానిస అవుతుందని, ప్రతి సబ్జెక్టును ప్రణాళిక ప్రకారం ఇష్టపడి చదవాలి, ఆసక్తితో చదవడం వల్ల అద్భుత ఫలితాలు వస్తాయి. ఆసక్తి ఉంటే ఏ శక్తి మిమ్మల్ని ఆపలేదు అని చెబుతున్నారు. విద్యార్థులు ఈ సమయంలో మనసులో ఎలాంటి నెగటివ్ ఆలోచనలు దరిచేరనీయకుండా, తాము గతంలో సాధించిన విజయాలు, సందర్భాలను గుర్తుకు చేసుకుంటూ ఉండాలి. దీనివలన విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెరిగి ఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలు రాయగలుగుతారు. పట్టుకుంటే పాదరసంలా జారిపోయే సమయం అత్యంత విలువైనదిగా గ్రహించి బంగారంలో ఉన్న ప్రతి చిన్న కణానికి ఎంతటి విలువ ఉందో ఇప్పుడు మీ ముందున్న ప్రతిక్షణం అంతే విలువైనదిగా భావించి, సమయపాలన పాటించి పరీక్షలకు సిద్ధం కావాలి. ఈ సమయంలో విద్యార్థులు మీ యొక్క సమయాన్ని వృధా చేసే సెల్ ఫోన్లు టీవీలు చాటింగ్ లకు, సోషల్ మీడియాకు దూరంగా ఉండాలి. సాగిపోయే కాలం మీ కోసం ఆగిపోదు, కరిగిపోయే ప్రతిక్షణం మీకోసం పెరిగిపోదు, అందుకే కాలం వెంట పరిగెత్తు విజయాలను సాధించు అని మహాత్ముడు అన్న మాటలను స్ఫూర్తిగా తీసుకుంటూ ప్రతి విద్యార్థి పరీక్షలు అద్భుతంగా రాయాలని సూచిస్తున్నారు. ఈ సమయంలో విద్యార్థులు ఆహారం విషయంలో జాగ్రత్త వహించాల్సి ఉంటుంది సాత్విక ఆహారం- శాఖాహారం తొందరగా జీర్ణమయ్యే ఆహారాన్ని తీసుకోవడం మంచిది. ఫాస్ట్ ఫుడ్, జంక్ ఫుడ్ లకు దూరంగా ఉండాలి. మధ్య మధ్యలో తగినంత నీటిని తీసుకోవడం ఉత్తమం. ఈ సమయంలో విద్యార్థులు ఎవరైనా ఒత్తిడికి లోనైతే, పరీక్షలంటే భయం కలిగినట్లయితే వాటిని తొలగించడానికి తెలంగాణ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ విద్యార్థులకు తోడ్పాటును అందిస్తుందని, విద్యార్థులు 9391117100,9440890073 ఫోన్ నెంబర్లను సంప్రదించి తమ ఒత్తిడిని,భయాన్ని తొలగించుకోవచ్చు అని సైకాలజిస్ట్ పోగు అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు.

## విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణీ

### జిల్లా కలెక్టర్ దివాకర్ టిఏస్

రాష్ట్రీయ బాల స్వస్థ్య కార్యక్రమం లోని భాగంగా కంటి సెలు కంటి చూపు లోపాలను గుర్తించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థినులకు ,కంటి అద్దాల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఏస్ ప్రారంభించారు. రాష్ట్రీయ బాల సస్త్య కార్యక్రమంలో భాగంగా ఈరోజు



జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ కంటి చేఅద్దాలను పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ ,,విద్యార్థులను ,ఉద్దేశించి మాట్లాడుతూ,కంటిలోపాలను కంటి అద్దాలతో పాటు, పోషకాహార మైన ఆకు కూరలు, గుడ్లు ,చేపలు పాలు, పండ్లను ఎక్కువగా తీసుకోవాలని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు మాట్లాడుతూ జిల్లాలో మొదటి రెండు ఐస్క్రీనింగ్ కార్యక్రమాలను జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలల నిర్వహించి 1427 మంది పిల్లలను గుర్తించి కంటి అద్దాల కొరకు మూడవ స్క్రీనింగ్ నిర్వహించి 1219 మంది జాబితాను ప్రభుత్వానికి అందజేశాము. ఆర్ బి ఎస్ కే ప్రోగ్రాం లోని వైద్యాధికారులు మరియు సిబ్బందితో అన్ని ప్రభుత్వ ఆశ్రమ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు కంటి అద్దాల పంపిణీ జరుపుతామని డిఎంహెచ్ఓ గోపాలరావు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్బిఎస్కె జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ రణధీర్, ములుగు ప్రధాన ఆస్పత్రి కంటి నిపుణులు డాక్టర్ ప్రవీణ్ రెడ్డి ,డెమో. సంపత్ డాక్టర్. శ్రీలత, డాక్టర్. మల్లికార్జున్ , పాఠశాలల అధ్యాపకులు, హాస్టల్ వార్డెన్ ,ఆర్ బి ఎస్ కే సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి

### అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు

ములుగు ప్రతినిధి మార్చి 17సాక్ష్యం న్యూస్

ప్రజా ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి సందర్భంగా జిల్లాలో వివిధ ప్రాంతాల



నుండి వచ్చిన ప్రజలు 19 పిర్యాదులు సమర్పించారని, వాటిలో ధరణి కి సంబంధించిన భూ సమస్యలు, ఇందిరమ్మ ఇండ్లు, ఉద్యోగ ఉపాధి, ఆసరా పెన్షన్లు, ఇతర శాఖలకు సంబంధించిన సమస్యల పై దరఖాస్తులు సమర్పించారని తెలిపారు. ప్రజావాణి ద్వారా వచ్చిన పిర్యాదులను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలనీ అధికారులకు ఆదేశించారు. భూ సమస్యలకు సంబంధించిన పిర్యాదులను సంబంధిత అధికారులకు పంపి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ద్వారా సులభతర విద్యా బోధన

### పైలెట్ ప్రాజెక్టు కిందనేటి నుండి జిల్లాలోని 05 ప్రాథమిక పాఠశాలలో ఏఐ ద్వారా విద్య బోధన ప్రారంభం.

ములుగు ప్రతినిధి
మార్చి 17సాక్ష్యం న్యూస్

పాథమిక ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ కృత్రిమ మేధను వినియోగిస్తూ సులభతరంగా విద్యార్థులకు విద్యాబోధన అందిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు.సోమవారం గోవిందరావు పేట మండలం చల్వాయి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో ఏర్పాటుచేసిన ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (కృత్రిమ మేధ) తో విద్య బోధన ను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ప్రారంభించారు.ఈ సందర్భంగా విద్యార్థులు కంప్యూటర్ లో చేస్తున్న తెలుగు, ఆంగ్లానికి సంబంధించిన ప్రమాణాలను పరిశీలించారు. గణితంలో సంఖ్యా భావనలు కూడికలు, తీసివేతలు, గుణకారాలు, బాగాహారాలు, తెలుగులో విద్యార్థులు చేస్తున్న ప్రమాణాలను కలెక్టర్ పరిశీలించి తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకునేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో ప్రభుత్వ పాఠశాలలో విద్య బోధన చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. అందులో భాగంగా పైలెట్ ప్రాజెక్టు కింద ఈరోజు జిల్లా వ్యాప్తంగా 05 ప్రభుత్వ పాఠశాలలో ఏఐ సహకారంతో వర్చువల్ రియాల్టీ విధానములో పాఠాలు చెప్పేలా ప్రారంభించుకున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే 3 నుండి 5 తరగతి విద్యార్థులకు కనీస విద్య ప్రమాణాలు, అభ్యాసన సామర్థ్యాలను పెంచే లక్ష్యంగా ఏఐ ద్వారా బోధిస్తున్నట్లు తెలిపారు.

దీనిపై ఆయా పాఠశాలల



ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులకు శిక్షణ కూడా ఇవ్వడం జరిగిందన్నారు.ఇప్పటికే ఆరు జిల్లాల్లో పైలెట్ ప్రాజెక్టుగా కార్యక్రమాన్ని ప్రారంభించగా అక్కడ మంచి ఫలితాలు ఇచ్చినందున రాష్ట్రంలోని మిగతా జిల్లాలతో పాటు ములుగు జిల్లాలో కూడా ఈరోజు నుండి అమలు చేస్తున్నట్లు తెలిపారు.పదవ తరగతి విద్యార్థులతో ఇష్ట గోష్టి.విద్యార్థులు లక్ష్యసాధన కై శ్రమించాలి.భయం వీడి.. పట్టుదలతో చదవాలి.మంచి ఫలితాలతోనే ఉన్నత అవకాశాలు.ఎస్ ఎస్ సి పరీక్షలు జీవితానికి టర్నింగ్ పాయింట్.పదవ తరగతి పరీక్షలకు వచ్చే 4 రోజులు చాలా ముఖ్య మైనవి - బాగా చదవాలి. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలి. 10వ తరగతిలో 100% ఫలితాలు

సాధించాలి.విద్యార్థుల స్టడీ అవర్స్ ను పరిశీలించిన కలెక్టర్.పదవ తరగతి విద్యార్థుల స్టడీ అవర్స్ ను పరిశీలించి విద్యార్థులను ప్రోత్సహించి, పదవ తరగతిలో 100% ఫలితాలు సాదించాలని జిల్లా కలెక్టర్ అన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ పరీక్షలు అంటే భయం వీడి పట్టుదలతో చదవి మెరుగైన ఫలితాలు సాధించాలని తల్లిదండ్రులకు, తమ ఊరికి, ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదవడం వల్ల మంచి ఫలితాలు సాధించవచ్చునీ తద్వారా లక్ష్యం మేరకు ఉద్యోగాలు సాధించే అవకాశం ఉంటుందని అన్నారు. విద్యార్థుల స్టడీ అవర్స్ తీరును గమనించి ఉపాధ్యాయులను అభినందించారు. విద్యార్థులతో మాట్లాడుతూ భయం వీడాలని, పరీక్షల సమయంలో మానసిక

ఆందోళన పడవద్దని పరీక్షలు ప్రశాంత



వాతావరణం లో రాయాలని లక్ష్యంతో చదివి తల్లిదండ్రుల కలల సహకారాన్ని నిలబెట్టాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కలెక్టర్ ఇస్తా గోష్టిగా మాట్లాడారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు అడిగి తెలుసుకొని వారి సామర్థ్యాన్ని పరిశీలించారు. ప్రభుత్వ పరంగా వారికి అందించిన పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఇతర వసతులను పరిశీలించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. పాఠశాలలో సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని సూచించారు.అనంతరం జెడ్ పి హెచ్ ఎస్, కె జి వి బి స్కూలు విద్యార్థిని

విద్యార్థులకు ఉచిత కంటి అద్దాల పంపిణీ చేసి కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు కంటి లోపం లేకుండా ఉండాలంటే సమీకృత ఆహారమును తీసుకోవాలని ఎక్కువగా ఫ్రూట్స్ క్యారెట్స్ తీసుకొని ఆరోగ్యమును జాగ్రత్తగా ఉన్నట్లయితే ప్రతి కాంపిటీషన్లో సులభంగా విజయం సాధించవచ్చునని తెలిపినారు.

ఈ కార్యక్రమంలో డి ఈ ఓ పాణిని, డా. శ్రీనివాస్, డా. జయ ప్రద, ఎం ఈ ఓ దివాకర్, ఎం పి డి ఓ జవహర్ రెడ్డి, తహసిల్దార్ సృజన్, ఏ ఎం ఓ మల్లారెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు హట్కర్ సమ్మయ్య, చల్వాయి ప్రాథమిక పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ ముంజల విజయ, ఉన్నత పాఠశాల చైర్మన్ తెల్ల హరిత ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గుడిసెవాసులకు విద్యుత్, మంచినీళ్ళకై పాదయాత్ర

**రెండు సంవత్సరాలనుండి చెలిమనీళ్ళే**

**దిక్కుచిమ్మ చీకట్లో ఆదివాసులు**

**పేదలకు గుక్కెడు మంచినీళ్లు అందించాలి**

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు.యస్ వీరయ్య**

ములుగు ప్రతినిధి మార్చి 17సాక్ష్యం న్యూస్

ములుగు జిల్లా వాజేడు మండలం లో పూసురు రెవిన్యూ గ్రామం లో ని ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న పేదలు,




ఆదివాసులకు మంచి నీళ్లు, విద్యుత్ సమస్య పరిస్కారం చేయాలనీ సిపిఎం పార్టీ వాజేడు మండల కమిటీ ఆధ్వర్యంలో ఉదయం 7 గంటలకు ప్రారంభం అయినా పాదయాత్ర కాలినడకన 12:30 కి ఏటూరునాగారం చేరుకుంది. ప్రారంభం లో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు యస్ వీరయ్య పాదయాత్ర కు మద్దతు తెలిపి పాదయాత్ర లో పాల్గొని గుడిసెవాసులతో ఐటీడీఏ కార్యాలయం కు చేరుకోవడం జరిగింది ,అనంతరం ఏటూరునాగారం ఐటీడీఏ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించటం జరిగింది.. అనంతరం ఐటీడీఏ పిఓ మేడం కు సమస్యలతో కూడిన వినతిపత్రం అందించారుసమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఐటిడిఏ పిఓ హామీ ఇచ్చారుమంచినీళ్లు, విద్యుత్ సమస్య పరిష్కరానికి ఉన్నతధికారులతో మాట్లాడి ఆర్డబ్ల్యూఎస్, విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి అంచనాలు వేయించి పరిష్కరిస్తాం ఎంపీడీఓ గ్రామపంచాయతీ అధికారులతో మాట్లాడి ట్యాంకర్లతో ప్రతిరోజు మంచినీళ్లు సరఫరా చేస్తాం, ప్రజలు ఉన్నచోట మంచినీళ్లు ఇవ్వాల్సిన

బాధ్యత ప్రభుత్వానిది అని ప్రాజెక్ట్ అధికారి హామీ ఇచ్చారు అన్నారు అనంతరం వాజేడు మండల కార్యదర్శి కొప్పుల రఘుపతిరావు.. అధ్యక్ష తన జరిగిన సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు యస్ వీరయ్య.మాట్లాడుతూ ఆదివాసులు , పేదలు గుక్కెడు మంచినీళ్ల కోసం 20 కిలో మీటర్లు నడవసిన దుస్థితి ఉందంటే ఛిగ్గుపడాల్సి వస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వ నీకు ఛిగ్గుచేటని వారు మాట్లాడుతూ అన్నారు , మండల కేంద్రానికి రెండు కిలో మీటర్ల దూరం లో ఉన్న ఆదివాసులకు ఇతర పేదలకు చెలిమనిరె ఆధారం అంటే బాధేస్తుందని , ఈ ప్రభుత్వానికి ఇంతకంట్టే అవమాన పడే విషయం ఇంకేముంటుందని ,గ్రామ పంచాయితీ అధికారులతో అయినా మంచినీళ్లు ఏర్పాటు చేయకపోవటం చూస్తుంటే పేదల పట్ల ప్రభుత్వానికి ఎంత శ్రద్ధ ఉందో అర్థం అవుతుందని వారు మాట్లాడుతూ అన్నారు , ఎన్నికల కు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేస్తాం అని హామీ ఇచ్చిందని ఆ గ్యారంటీ లలో ఇంటి జాగా లేని పేదలకు జాగా ఇచ్చి ఏందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తాం అని హామీ ఇచ్చి ఎన్నికలలో గెలిచాకా హామీ విస్మరించ్చిందని , పేదలు రెండు సంవత్సరాలనుండి గుడిసెలు వేసుకొని నివాసం ఉంటుంటే వారి సమస్యలు పంటించుకోక పొగ కాళీ చేయాలనీ ఒత్తిడి చేయటం ఈ ప్రభుత్వానికి ఏ మాత్రం సరైంది కాదని వారు అన్నారు ప్రభుత్వ వైఖరి చూస్తుంటే ఓడ దాటే వరకు ఓడ మల్లయ్య ఓడ దాటాక బోడ మల్లయ్య ల ఉందని ప్రభుత్వం పేదల సమస్యలు పట్టనట్లు వ్యవహరిస్తుందని ఇక కేంద్రం లో ఉన్న మోడీ ప్రభుత్వం పేదల నడ్డి విరిసి సంపన్నులకు దోచిపెడుతుందని , సంపన్నుల కు రాయితీలు ఇవ్వడమే పనిగా పెట్టుకుందని భారత దేశంలోని 100 కోట్ల పై చిలుకు పేదలు ఖర్చు పెట్టుకుంటానికి తగిన ఆర్థిక స్తోమత లేదని దుర్భర స్థితిలో బతుకుతున్నారని ఒకవైపు లెక్కలు చెబుతుంటే దేశంలో ఉన్న సంపదను రాయితీల పేరుతో

సంపన్నులకు వరాలు ఇస్తుందని ఇంటి జాగా లేక ఇల్లు లేక పేదలు రోడ్డెక్కి పోరాట మార్గం పడుతుంటే రాష్ట్రంలో ఉన్న ఇద్దరు కేంద్ర మంత్రులు ఏ గాడిద పళ్ళు తోముతున్నారని వాజేడు లోని ఆదివాసులకు నీళ్లు లేక అల్లాడుతుంటే వీళ్ళ సమస్యలు మోడీకి పట్టవా అని రాష్ట్రంలోని ఇద్దరు కేంద్ర మంత్రులకు పట్టవా అని వారు మాట్లాడుతూ విమర్శించారు,ఇకనైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కళ్ళు తెరిచి పేదలకు ఆదివాసులకు కనీస అవసరాలు అయినా ఇల్లు ఇంటిజాగా మంచినీళ్లు విద్యుత్తు డ్రైనేజీ రోడ్లు ఇతర సమస్యలను పరిష్కరించడం పై దృష్టి పెట్టాలని లేని ఎడల వాజేడు నుంచి ఐటిఐ కు వచ్చిన పాదయాత్ర రేపు ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు అక్కడ పరిష్కారం హైదరాబాదు రాజధాని వరకు చేపడతామని వారు హెచ్చరించారు ఇకనైనా ప్రభుత్వాలు కళ్ళు తెరవాలని స్వాతంత్రం వచ్చి ఈన్ని ఎల్లా కాలంలో ఇంకా పేదలు ఆదివాసులు ఇల్లు ఇంటి జాగా కోసం రోడ్డు ఎక్కి అడగాల్సిన దుస్థితి ఉందని వీటికి ప్రభుత్వం ప్రభుత్వ విధానాలే కారణమని ఇకనైనా ప్రభుత్వాలు కళ్ళు తెరవాలని పేదల సమస్యలు గుర్తించాలని వారు ప్రభుత్వానికి హితావ్ పలికారు, పోరాటం ద్వారా



మాత్రమే సమస్యలు పరిష్కారం అవుతాయి సిపిఎం జిల్లా కార్యదర్శి బి రెడ్డి సాంబశివ. ఈ ధర్నా కార్యక్రమం ఉద్దేశించి సాంబశివ మాట్లాడుతూ సంవత్సరంపై నుండి పేదల పోరాటం కొనసాగుతుందని మంచినీళ్ల కోసం 20 కిలోమీటర్ల నడవాల్సిన దుస్థితి ఆదివాసులకు నేలకొందన్నారుప్రభుత్వం సమస్యలు పరిష్కారం చేయకపోతే మన పోరాటం కొనసాగించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పోరాటాల ద్వారా మాత్రమే సమస్యలు పరిష్కారం అయితే తప్ప ప్రభుత్వాల దయ దక్షణాలు తో కావని వారు మాట్లాడుతూ ఉన్నారు.ఈ ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి దావూద్ పొదిళ్ల చిట్టిబాబు జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి చిరంజీవి గొంది రాజేష్ జజ్జరి దామోదర్ గుగ్గిళ్ళ దేవయ్య బచ్చల కృష్ణ బాబు పూణెం కృష్ణ బాబు బత్తుల సంతోష్ నరేష్ గౌరారపు చంద్రశేఖర్ తోలే ముత్తయ్య తల్లడి ఉదయ పాయంకుమారి శాంత కుమారి రామలక్ష్మి శారద కురసం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజావాణి అర్జీలను అధికారులు త్వరగా పరిష్కరించాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

ఉమ్మడి వరంగల్ జిల్లా బ్యూరో
(సాక్ష్యం న్యూస్ ) :

వివిధ సమస్యలపై ప్రజావాణి కార్యక్రమంలో



ప్రజల నుండి వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు త్వరగా పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను కలెక్టర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు స్వీకరించారు.జిల్లాలోని పలు మండలాలకు చెందిన ప్రజలు వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజావాణి కార్యక్రమంలో 76 అర్జీలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన వివిధ సమస్యలను పెండింగ్ లో లేకుండా త్వరగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు.ఈకార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, ముఖ్య ప్రణాళిక అధికారి సత్యనారాయణ రెడ్డి, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, ఇతర జిల్లా అధికారులతో పాటు పలువురు తహశీల్దార్లు పాల్గొన్నారు.

## నష్టపరిహారం నేరుగా రైతు అకౌంట్లో జమ

ములుగు ప్రతినిధి మార్చి 17సాక్ష్యం న్యూస్

జిల్లా కేంద్రంలో సోమవారం కలెక్టరేట్ విడియో సమావేశ మందిరం లో జిల్లా కలెక్టర్ ఆదేశానుసారము మొదటి విడత గా మొక్కజొన్న విత్తన ఉత్పత్తికి సంబంధించిన కంపెనీల యొక్క రిప్రజెంటేటివ్స్, ఆర్గనైజర్లు, రైతు ప్రతినిధులతో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సురేష్ కుమార్ తొ కలసి ఆర్డిఓ వెంకటేష్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశంలో కంపెనీలు




సింజంట, బేయర్ కంపెనీ దిగుబడి వ్యత్యాసం కి మొత్తము నష్టపరిహారం ఇవ్వడానికి సూత్రపాయంగా అంగీకరించారు. అదేవిధంగా రైతు ప్రతినిధులు అదనంగా నష్టపరిహారం ఇవ్వాలని కోరినారు. ఇట్టి నివేదికని ప్రభుత్వానికి సమర్పించిన తర్వాత నాలుగైదు రోజుల్లో ఒక నిర్ణయం తీసుకొని నష్టపరిహారము నేరుగా రైతుల అకౌంట్లో జమ చేయుట కొరకు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో జర్నలిస్టుకు తీవ్ర గాయాలు

**-బాధితుడిని పరామర్శించిన టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర నేతలు**

హైదరాబాద్, మార్చి 17సాక్ష్యం న్యూస్:

రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సీనియర్ జర్నలిస్టు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక కార్యదర్శి బీవీ శేఖర్ ను





పలువురు ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు పరామర్శించారు. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం,పిల్లి రాంచందర్, కోశాధికారి రాచమల్ల వెంకటేశ్వర్లు, సీనియర్ జర్నలిస్టు గోవర్ధన్ తదితరులు సోమవారం ఎల్బీనగర్ లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బీవీ శేఖర్ ను పరామర్శించారు. ఈ సందర్భంగా జరిగిన ప్రమాద పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈనెల 12వ తేదీ సాయంత్రం బీవీ శేఖర్ అంబర్ పేటలోని తన ఇంటి నుంచి ద్విచక్ర వాహనంపై వెళుతుండగా రోడ్డుపైన వాటర్ వర్క్స్ అధికారులు తవ్వి వదిలేసిన గుంతలో పడిపోయాడు. ఈ ప్రమాదంలో ఆయన కాలు విరిగింది. వెంటనే ఆసుపత్రికి తరలించగా రెండు రోజుల క్రితం ఆపరేషన్ చేశారు.

## అసెంబ్లీలో సెల్ ఫోన్ మాట్లాడరాదు

### సభ్యులకు డిప్యూటి స్పీకర్ రఘురామ సూచన
### పిహెచ్‌సిలపై దృష్టి పెట్టామన్న మంత్రి సత్యకుమార్

అమరావతి,మార్చి17(సాక్ష్యం): ఏపీ అసెంబ్లీ సమావేశాలు క్వశ్చన్ అవర్‌తో ప్రారంభం అయ్యాయి. నెల్లూరు జిల్లాలో నీటి సమస్య, పశు వైద్య కళాశాలపై క్వశ్చన్ అవర్‌లో చర్చ జరిగింది. అయితే అసెంబ్లీలో కొంతమంది సభ్యులు ఫోన్ మాట్లాడుతుండడంను డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు గమించారు. అత్యవసర పరిస్థితి అయితే ఫోన్ బయటకు వెళ్లి మాట్లాడాలని, ఫోన్‌ను సభ్యులు సైలెంట్‌లో పెట్టుకోవాలని సూచించారు. ఇది విజ్ఞప్తి అని, విజ్ఞప్తులు ఒకటి రెండు సార్లు మాత్రమే ఉంటాయని డిప్యూటీ స్పీకర్ హెచ్చరించారు. అసెంబ్లీలో జామర్లు పెట్టాలని సభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు అనగా.. మన బలహీనత జామర్లపైకి నెట్టొద్దని డిప్యూటీ స్పీకర్ సమాధానం ఇచ్చారు. అసెంబ్లీలో పీహెచ్‌సీలపై వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పందించారు. పీహెచ్‌సీల నిర్మాణంపై దృష్టి పెట్టామని, ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్‌లో భాగంగా పీహెచ్‌సీల ఆధునికీకరణ జరుగుతుందన్నారు. వెంటనే ఉద్దానం కిడ్నీ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్‌లో సరైన సౌకర్యాలు లేవని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. గత ప్రభుత్వం ఆర్భాటంగా ప్రారంభించి కనీస సౌకర్యాలు కూడా కిడ్నీ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్‌లో ఏర్పాటు చేయలేదని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఈ విషయంలో మంత్రి సత్యకుమార్ దృష్టి పెట్టాలని కోరారు. గత ప్రభుత్వంలో రైతులు అనేక రకాల సమస్యలు ఎదుర్కొన్నారన్న సభ్యులు తెలిపారు. వ్యవసాయంలో ఎలాంటి ఆధునిక చర్యలు తీసుకుంటారనే అంశంపై సభ్యులు ప్రశ్నలు అడిగారు.

## అనకాపల్లిలో క్వారీ లారీ బీభత్సం

### పలు రైల్ల రాకపోకలు తీవ్ర అంతరాయం

అనకాపల్లి,మార్చి17(సాక్ష్యం): ఆదివారం రాత్రి అనకాపల్లిలో క్వారీ లారీ సృష్టించిన బీభత్సం పలు రైళ్లు రాకపోకలను తీవ్ర ప్రభావితం చేసింది. విజయరామరాజు పేట అండర్ పాస్ దగ్గర లారీ అదుపు తప్పి ఐరన్ గడ్డర్‌ను ఢీ కొట్టింది. ప్రమాద ధాటికి రైల్వే ట్రాక్ అలైన్మెంట్ మారిపోయింది. దీంతో అదే సమయంలో బ్రిడ్జి దాటుతున్న గూడ్స్ రైలును చాకచక్యంగా లోకో పైలెట్ నిలిపివేయడంతో పెను ప్రమాదం తప్పింది. ట్రాక్ దెబ్బతినడం, గూడ్స్ రైలు నిలిచిపోవడంతో విశాఖ–విజయవాడ మార్గంలో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. విజయవాడ నుంచి విశాఖకు వెళ్లాల్సిన ప్యాసింజర్ రైళ్లు వివిధ స్టేషన్లలో నిలిచిపోయాయి. మరమ్మత్తులు పూర్తయి క్లియరెన్స్ వస్తే తప్ప ముందుకు కదిలే పరిస్థితి లేదు. దీంతో ప్యాసింజర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఊహించని ఘటన రైల్వే వర్గాలను టెన్షన్ పెట్టాయి. హుటాహుటిన మరమ్మతు పనులు ప్రారంభమయ్యాయి. ఇటీవల కాలంలో అనకాపల్లి చుట్టూ పక్కల నుంచి పెద్ద ఎత్తున మైనింగ్ జరుగుతోంది. వివిధ ప్రాజెక్టుల కోసం వందల సంఖ్యలో క్వారీ లారీలు పని చేస్తున్నాయి. తరచూ వీటి వల్ల ప్రమాదాలు చోటు చేసుకోవడం ఆందోళన కలిగిస్తోంది.

## హిందూ ఆలయాల నియంత్రణ ఎవరిది?

### లోక్‌సభలో జనసేన ఎంపి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్

న్యూఢిల్లీ,మార్చి17(సాక్ష్యం): హిందూ ఆలయాలపై ప్రభుత్వాల నియంత్రణ గురించి లోక్‌సభలో కాకినాడ జనసేన ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ చర్చించారు. హిందూ ఆలయాలు రాష్ట్ర ప్రభుత్వాల నియంత్రణలో, ఇతర మతాల ప్రార్థనా స్థలాలు స్వతంత్రంగా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వాల ఆధీనంలో ఉన్న హిందూ ఆలయాల నుంచి వచ్చిన ఆదాయం ఎంత అని నిలదీశారు. ఆలయాల నుంచి వచ్చిన నిధులను ఇతర అవసరాల కోసం ఖర్చు చేశారా అని అడిగారు. ఆలయాలకు స్వతంత్రత కోరుతూ మత సంస్థల నుంచి డిమాండ్లు ఏమైనా వచ్చాయా అని ప్రశ్నించారు. ఈ విషయంపై కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. దేశవ్యాప్తంగా ఆలయాలతో సహా 3,698 చారిత్రక కట్టడాలు, పురాతన నిర్మాణాలను జాతీయ ప్రాముఖ్యత కలిగిన వాటిగా వర్గీకరించామని కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ అన్నారు. ఆర్కియాలాజికల్ సైట్స్ అండ్ రిమెయిన్స్ యాక్ట్ 1958 ప్రకారం వాటిని పరిరక్షిస్తున్నామని చెప్పారు. వాటిలో ఆలయాలతో సహా 143 చారిత్రక ప్రదేశాల్లో టికెట్ల ద్వారా ఆర్కియాలిజికల్ సర్వే ఆఫ్ ఇండియా ఆదాయాన్ని గడిస్తోందని అన్నారు. వాటి ద్వారా 2023–24లో రూ. 317.92 కోట్ల ఆదాయం వచ్చిందని తెలిపారు. ఈ నిధులను భారత పురావస్తు శాఖ (ఆ÷ూఐ) పురాతన కట్టడాల పరిరక్షణకు తప్ప దారి మళ్లించదని స్పష్టం చేశారు. ఆ÷ూఐ పరిధిలో ఉన్న ఆలయాలకు స్వతంత్రత కల్పించాలని డిమాండ్ ఏదీ తమ దృష్టికి రాలేదని కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ పేర్కొన్నారు.

## ట్రూడౌన్ పేరుతో ఛార్జీలు సరికాదు

### మభ్యపెట్టే విధానం మానుకోవాలి: సిపిఎం

అమరావతి,మార్చి17(సాక్ష్యం): విద్యుత్ భారాలపై కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించాలని, ట్రూడౌన్ పేరుతో మభ్యపరిచే ప్రచారం సరికాదని.. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ప్రకటన విడుదల చేశారు. ఎపి ట్రాన్స్‌లో 2014–19 సంవత్సరాలకు సంబంధించి రూ.1050 కోట్లు–, ఆదాయ వ్యయాల్లో మిగులు వచ్చిందని ఆ మేరకు ట్రూ డౌన్ ద్వారా వినియోగదారులకు భారం తగ్గిస్తున్నట్లు– మీడియాలో కథనాలు వచ్చాయని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ తొమ్మిది నెలల కాలంలో విద్యుత్ ఛార్జీలు తగ్గించకపోగా రూ15,485 కోట్లను అదనంగా సర్దుబాటు– ఛార్జీల భారాన్ని ప్రజలపై బలవంతంగా వసూలు చేస్తున్నదని తెలిపారు. ఇది కాకుండా యూనిట్‌కు ప్రతినెలా రూ.0.40 పైసలు చొప్పున సర్దుబాటు–ఛార్జీలు వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ వాస్తవాలను మభ్యపరిచి ఛార్జీలు తగ్గించేందుకు చర్యలు తీసుకుంటు–న్నట్లు– ప్రజలను మభ్యపెట్టే విధంగా ప్రచారానికి పూనుకోవడం తగదని తెలిపారు. ఎపి ట్రాన్స్‌కో కోవిడ్ సమయంలో నూతన విద్యుత్ లైన్ల ఏర్పాటు– తదితర అభివృద్ధి కార్యక్రమాలను నిలిపేసిందని, కొత్త ప్రాజెక్టు చేపట్టలేదని, దీనివల్ల అంచనాల్లో చూపిన అభివృద్ధి వ్యయం చేయలేదని తెలిపారు. దీంతో మిగులు ఏర్పడిందని పేర్కొన్నారు. ఈ వాస్తవాలను మరుగునపరిచి కూటమి ప్రభుత్వం భారాల తగ్గింపు గురించి ఆలోచన చేస్తున్నట్లు– ప్రచారానికి దిగడం హాస్యాస్పదమని తెలిపారు. కూటమి ప్రభుత్వానికి విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని ఇచ్చిన మామీ పట్ల చిత్తశుద్ధి ఉంటే తక్షణమే పెంచిన సర్దుబాటు– ఛార్జీల భారాలను పూర్తిగా రద్దు చేయాలని కోరారు. ట్రాన్స్‌కోలో వచ్చిన మిగులు ద్వారా రూ.1000 కోట్లు– ట్రూడౌన్ చేసి విద్యుత్ టారిఫ్‌ను కూడా తగ్గించాలని కోరారు. వినియోగదారులు వాస్తవాలను గమనించి విద్యుత్ సర్దుబాటు– ఛార్జీలు భారాలపై ఆందోళనకు సిద్ధం కావాలని, ఈ నెల 28న జగరనున్న ధర్నాలను జయప్రదం చేయాలని శ్రీనివాసరావు కోరారు.

## ఓబులాపురం మైనింగ్ కేసు

### బీవీ శ్రీనివాస్‌రెడ్డి పిటిషన్ కొట్టివేత

హైదరాబాద్,మార్చి17(సాక్ష్యం): ఓబులాపురం మైనింగ్ కేసులో బీవీ శ్రీనివాస్‌రెడ్డి పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. ప్రస్తుతం ఈ కేసు సీబీఐ కోర్టులో విచారణ దశలో ఉన్నందున పిటిషన్‌పై విచారణ చేపట్టలేమని న్యాయస్థానం స్పష్టం చేసింది. ఓబులాపురం అక్రమ మైనింగ్‌పై 2009లో సీబీఐ కేసు నమోదు చేసింది. ఈ కేసులో గాలి జనార్దన్‌రెడ్డి, బీవీ శ్రీనివాస్‌రెడ్డి సహా పలువురిని అరెస్ట్ చేయగా.. ప్రస్తుతం వారు బెయిల్‌పై ఉన్నారు. ఈ కేసులో భాగంగా ఓబులాపురం గనులను పరిశీలించిన సర్వే విభాగం అధికారి అక్రమాలు చోటు– చేసుకున్నట్లు– నివేదిక ఇచ్చారు. గతేడాది జనవరిలో సీబీఐ కోర్టులో సర్వే విభాగం అధికారిని క్రాస్ ఎగ్జామినేషన్ కూడా చేశారు. అయితే, ఆ అధికారి తప్పుడు సమాచారం ఇచ్చారని ఆర్నెళ్ల తర్వాత సీబీఐ కోర్టులో బీవీ శ్రీనివాస్‌రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు.

# వైఎస్సార్ జిల్లా ఇక వైఎస్సార్ కడప

**ఎస్సీ వర్గీకరణ బిల్లుకు కేబినేట్ ఆమోదం**

**ప్రైవేట్ వర్సిటీ చట్టసవరణ విల్లుకు ఆమద ముద్ర**

**కేబినేల్ అనంతరం బాబుతో పవన్ కళ్యాణ్ భేటీ**

అమరావతి,మార్చి17(సాక్ష్యం): వైఎస్ఆర్ జిల్లా పేరు మార్పుపై చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై వైఎస్ఆర్ కడపగా జిల్లా పేరు మార్చాలని నిర్ణయించింది. సోమవారం అమరావతిలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వైఎస్ఆర్ జిల్లాకు కడప పేరు కలుపుతూ కెబినెట్ నిర్ణయం తీసుకుంది. దీంతో ఇకపై వైఎస్ఆర్ జిల్లాను వైఎస్ఆర్ కడప జిల్లాగా పరిగణించనున్నారు. గతంలో వైఎస్ఆర్ కడప జిల్లా పేరు ఉండేది. అయితే గత వైసీపీ ప్రభుత్వం జిల్లా పేరులోని కడప తొలగించింది.

దీంతో నాటి నుంచి వైఎస్ఆర్ జిల్లాగా వ్యవహరిస్తున్నారు. రాష్ట్ర సచివాలయంలో కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ప్రధానంగా ఎస్సీ వర్గీకరణ బిల్లుపై మంత్రులతో సీఎం చంద్రబాబు మాట్లాడారు. మంత్రులతో మాట్లాడిన



అనంతరం ఎస్సీ వర్గీకరణ బిల్లుపై కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ బిల్లుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రాజీవ్ రంజన్ మిశ్రా ఇచ్చిన నివేదిక, దానిపై మంత్రుల కమిటీ ఇచ్చిన నివేదికపై కేబినెట్ చర్చించింది. రాష్ట్రం యూనిట్‌గా రిజర్వేషన్ అమలు చేయాలని నిర్ణయం తీసుకుంది.

జిల్లా యూనిట్‌గా చేయాలని కొంతమంది మంత్రులు కోరారు. అలా చేస్తే న్యాయ పరమైన చిక్కులు వస్తాయని అధికారులు తెలిపారు. ప్రస్తుతానికి నివేదికను యధాతథంగా ఆమోదిద్దామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఏపీ కేబినెట్ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ యూనివర్సిటీస్ యాక్ట్– 2016 సవరణ బిల్లుకు ఆమోదం తెలిపింది.. వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ –టెక్నాలజికల్ యూనివర్సిటీ నంబూరు, పెద్ద కాకానికి బ్రౌన్ ఫీల్డ్ క్యాటగిరి కింద అనుమతిస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది.. ఆంధ్రప్రదేశ్ స్టేట్ టీచర్స్ ట్రాన్స్‌ఫర్స్, రెగ్యులేషన్ యాక్ట్– 2025 డ్రాఫ్ట్ బిల్లును అప్రూవ్ చేసింది.. ప్రభుత్వ జిల్లా పరిషత్, మండల పరిషత్ మున్సిపల్ స్కూళ్లకు ఇది వర్తింప జేయనున్నారు.. ఇక, సీఆర్డీఏ పరిధిలో మంత్రివర్గ ఉపసంఘం సిఫారసు మేరకు భూములు కేటాయింపునకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది.. అమరావతిలోని సీఆర్డీఏ పరిధిలో ఎన్–10 నుంచి ఎన్ 13 వరకు... ఊ1 జంక్షన్ నుండి సీఆర్డీఏ సరిహద్దుల వరకు 1082 కోట్ల రూపాయలతో 400కెవి డిసి లైన్ ఏర్పాటు–కు కూడా కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.. మరోవైపు.. బుడమేరు డివిజన్ కు సంబంధించి మెకానికల్, ఎలక్ట్రిక్రల్ యంత్రాల రిపేర్లకు పరిపాలన అనుమతి జారీకి కేబినెట్ ఆమోదం తెలిపింది.. ఏపీలో స్టార్ట్ అప్ ఇన్నోవేషన్ ఎకో సిస్టం ఏర్పాటు–కు నిర్ణయం తీసుకున్నారు.. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ఇన్నోవేషన్ స్టార్టప్ పాలసీ 4.0కు ఏపీ కేబినెట్ ఆమోద ముద్ర వేసింది.. ప్రభుత్వ హామీ మేరకు చేనేత కార్మికులకు 200 యూనిట్లు–, పవర్లూమ్‌లకు 500 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్తు ఇచ్చే అంశంపై కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్న విషయం విదితమే..

కేబినెట్ సమావేశం ముగిసిన తర్వాత సీఎం చంద్రబాబు ఛాంబర్ కి వెళ్లి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.. ఆయనతో ప్రత్యేకంగా భేటీ– అయ్యారు.. తాజా రాజకీయ పరిణామాలపై సీఎం, డిప్యూటీ సీఎం మధ్య చర్చకు వచ్చినట్టు–గా తెలుస్తుండగా.. ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికైన నాగబాబును మంత్రివర్గంలోకి తీసుకునే అంశంపై కూడా చర్చ జరిగినట్లు సమాచారం.. మరోవైపు ఢిల్లీ పర్యటనకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సిద్ధం అయ్యారు.. ఢిల్లీ టూర్‌లో ప్రధాని నరేంద్ర మోడీని కలవనున్న ఆయన.. రాజధాని అమరావతి పునఃనిర్మాణ పనులు ప్రారంభించడానికి ప్రధానిని ఆహ్వానించడంపై కూడా చర్చ జరిగినట్లు– తెలుస్తోంది.

# సహకార బ్యాంకుల్లో భారీ అవినీతి

### హౌజ్ కమిటీ వేయాలని పలువురు సభ్యుల డిమాండ్
### విచారణలో నిగ్గు తేలుస్తామన్న మంత్రి అచ్చన్నాయుడు

అమరావతి,మార్చి17(సాక్ష్యం): సహకార బ్యాంకుల్లో అవకతవకలపై కఠిన చర్యలు తీసుకుంటామని వ్యవసాయశాఖ మంత్రి అచ్చన్నాయుడు సభకు హామీ ఇచ్చారు. ఇక్కడి బ్యాంకుల్లో కుంభకోణాలపై విచారణ జరుగుతోందని అన్నారు. 2019 నుంచి 24 వరకు డీసీసీబీలో భారీ స్థాయిలో అవినీతి జరిగిన మాట వాస్తవమని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. హౌజ్ కమిటీ వేయాలని పలువురు సభ్యులు ఈ సందర్భంగా మంత్రిని డిమాండ్ చేశారు. అయితే విచారణ పారదర్శకంగా సాగుతోందన్నారు. దీనికి కారణం డీసీసీబీలలో ఓ విధానం లెక్క లేదన్నారు. ఓ జీవో ఇచ్చి సెక్రటరీలు, డీసీసీబీలను అందరిని బదిలీ చేయాలని వెళ్లామన్నారు. హైకోర్టు దాన్నిస్టే చేశారని.. స్టే వెకేట్ చేయించి ముందుకు వెళతామన్నారు. 9 నెలల్లో వచ్చిన ఫిర్యాదులు అన్నింటిపై వెంటనే యాక్షన్‌కు చర్యలు తీసుకుంటు–న్నామన్నారు. సభ్యులు చెప్పిన ప్రతీ విషయంపై ఒక ప్రొసీజర్ ప్రకారం ఆఫీసర్లతో ఓ ఎం–క్వై–÷–వరీ వేస్తున్నామని తెలిపారు. కృష్ణా, గుంటూరు జిల్లాలో జరిగిన అవినీతి ఎక్కడా జరగలేదని.. దాన్ని అంగీకరిస్తున్నామన్నారు. డీసీసీబీ బ్యాంకులకు సంబంధంలేని విషయాలను ఇంక్లూడ్ చేశారన్నారు. అధికారుల ఎంక్వైవరీ రిపోర్టు వచ్చిందని... దాని ఆధారంగా మరో విచారణ వేశామన్నారు. ఆ రిపోర్టు రాగానే యాక్షన్ తీసుకుంటామని తెలిపారు. పాతవాళ్ళను 6,7 ని నాబార్డుకు చెప్పి తొలగించి కొత్తవారిని వేయించామన్నారు. ఓ –టైం బౌ ఒండ్ ప్రకారం చర్యలు ఉంటాయన్నారు. కింది స్థాయిలో చర్యలు కాదని.. పై స్థాయిలో నుంచి కింది స్థాయి వరకూ చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. అవసరం అయితే ముఖ్యమంత్రి తో మాట్లాడి మరిన్ని చర్యలు తీసుకుంటామన్నారు. పీఏసీఎస్ లు, డీసీసీబీలను డిజిటలైజ్ చేయాలని నిర్ణయించామన్నారు. ఏప్రిల్‌తో ఈ బ్యాంకులను కూడా డిజిటలైజ్ పూర్తి చేస్తామని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.శాసనసభలో ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర మాట్లాడుతూ.. సుమారు 5వే లకోట్ల రూపాయలు మేర సహకార బ్యాంకుల్లో దోపిడీ జరిగిందని తెలిపారు. ఒక్క గుంటూరు జిల్లాలోనే రూ.600 కోట్ల రూపాయలు రైతుల కోసం పనిచేయాల్సిన



బ్యాంకు ద్వారా దోచేశారన్నారు. ఆప్కాబ్, డీసీసీబీ నుంచి ఆర్గనైజ్‌డ్‌గా జరిగిన కుంభకోణం ఇది అని అన్నారు. పైనుంచి కింది దాకా అధికారంలో ఉన్న వాళ్ళ ఒత్తిడి, పర్యవేక్షణతోనే జరిగిందని తెలిపారు. రైతుల పేరున బోగస్ రుణాలు తీసుకున్నారని ఆరోపించారు. డీసీసీబీ స్థాయిలో త్రీ మ్యాన్ కమిటీ– నియమించుకొని అయిదేళ్లలో కాంట్రాక్ట్ బేసిస్‌పై 50 మందిని నియమించుకున్నారని తెలిపారు. వాళ్లకు సంబంధించిన వారు సెంట్రల్ బ్యాంకులో తిస్ట వేసి రివెన్యూ అధికారులతో కుమ్మ–క్వై–÷–క కొన్ని బ్రాంచ్‌లపై ఒత్తిడి చేశారన్నారు. రెవెన్యూ అధికారులు, డీసీసీబీ అధికారులు కొల్యూడ్ అయి వందల కోట్లు– దోచేశారని మండిపడ్డారు. డ్వాక్రా సంఘాల పేరు మీద 3 మ్యాన్ కమిటీ– మేనేజ్మెంట్‌లు ఒత్తిడి చేసి ప్రైవేటు– బ్యాంకుల నుంచి సెంట్రల్ బ్యాంకులకే మార్చారన్నారు. రూ.200 కోట్లు– ఈ విధంగా తినేశారని.... 2 కోట్ల రూపాయల కింద డ్వాక్రా సంఘాలకు లోన్ ఇచ్చి ప్రభుత్వం మారాక ఆయనే డబ్బులు కడుతున్నారన్నారు. పొన్నూరు బ్రాంచ్‌లో వడ్డీ మాఫీ కింద పడే డబ్బులను రెండు కోట్లు– బదిలీ చేసుకొని ఇల్లు కట్టి ఇప్పుడు తిరిగి కడుతున్నారన్నారు. వారు ఇప్పటికీ అదే బ్యాంకుల్లో అధికారులుగా ఉన్నారన్నారు. గోడౌన్ల పేర్ల మీద ఆప్కాబ్ నుంచి పీఏసీఎస్ సొసైటీ–లపై ఒత్తిడి చేసి స్మశానాలలో కడుతున్నారని మండిపడ్డారు. లేఅవుట్ సైట్లలో, ట్యాంకు పోరంబోకులపై ఈ గోడౌన్లు కడుతున్నారన్నారు. ఋణం పీఏసీఎస్ సొసైటీ– నుంచి తీసుకొని గోడౌన్లను ఎక్కడ బడితే అక్కడ కట్టారన్నారు. సొసైటీ స్థలం కాని దానిలో ఎలా గోడౌన్లు కడతారని ప్రశ్నించారు. గతంలో స్కూళ్ళ స్థలాల్లో సచివాలయాలు ఎలా కడతారని కూల్చమని హైకోర్టు చెప్పిందని గుర్తుచేశారు. ఆప్కాబ్ ఎండీలు, డీసీసీబి ఛైర్మన్‌లపై చర్యలు తీసుకోవాలని కోరారు. త్రీ మ్యాన్ కమిటీ– వస్తే అడ్డగోలుగా దోచుకోమని చెప్పడం లేదు అనే విషయం గుర్తించాలన్నారు. ప్రకాశం జిల్లా కలెక్టర్ రిపోర్టు ప్రకారం అమూల్ కోసం జగనన్న పాలవెల్లువ పేరు మీద రూ.11 కోట్లు– ఋణాలు, జగనన్న తోడుకు రూ.20 కోట్లు–, ఫిష్ ఆంధ్రాకు , వ్యవసాయ పర్మిట్‌లకు ఎలా ఋణాలు ఇచ్చారన్నారు. ప్రభుత్వం మారాక రెండు నెలల వరకూ ఎం–క్వై–÷–వరీ వేయలేదన్నారు. రైతులు సొమ్మును దోచుకొని దిగజారే పరిస్థితికి గత ప్రభుత్వం వచ్చిందని మండిపడ్డారు. రాష్ట్ర స్థాయిలో ఉన్నత సీనియర్ ఐఏఎస్ అధికారితో విచారణ చేయించాలని ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర డిమాండ్ చేశారు.

## సౌత్ కోస్ట్ రైల్వే జోన్, అమరావతి రైల్వే లైన్ ఆమోదం

- దీర్ఘకాలిక సమస్యకు పరిష్కారం దక్కింది
- రైల్వే బడ్జెట్ చర్చలు ఎంపి కేశినేని చిన్ని

న్యూఢిల్లీ,మార్చి17(సాక్ష్యం): ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో రైల్వే బడ్జెట్ కేటాయింపులు 2019–20లో రూ.68,000 కోట్ల నుంచి 2025–26 నాటికి రూ.2 లక్షల కోట్లకు పెరిగిందని తెలుగుదేశం విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) తెలిపారు. సోమవారం లోక్‌సభలో రైల్వేపై డిమాండ్స్ ఫర్ గ్రాంట్స్‌పై చర్చించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సౌత్ కోస్ట్ రైల్వే జోన్, అమరావతి రైల్వే లైన్‌ను ఆమోదించినందుకు కేంద్ర ప్రభుత్వానికి ఎంపీ కేశినేని శివనాథ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ రైల్వే బడ్జెట్ దేశా రైల్వే భవిష్యత్తుకు అనుకూలంగా మార్చాలనే ఎన్డీఏ ప్రభుత్వ నిబద్ధత ప్రతిబింబిస్తోందని అన్నారు. విజయవాడ సమీపంలోని పరిటాలలో మల్టీ–మోడల్ కమర్షియల్ కార్గో –టె–ర్మినల్ ఏర్పాటు– చేయడాన్ని ఎంపీ కేశినేని శివనాథ్ స్వాగతించారు. అమరావతి రాజధానిని ప్రధాన నగరాలు, ఓడరేవులతో



అనుసంధానిచడం ద్వారా ఆర్థిక వృద్ధిని పెంపొందించడంలో అమరావతి రైల్వే లైన్ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. కోచ్ ఉత్పత్తి లక్ష్యం 2023–24 నుంచి 2024–25 వరకు 11శాతం పెరిగిందని, దేశీయ తయారీలో పురోగతిని పరిగణనలోకి తీసుకుంటూ కోచ్‌లను ఎగుమతి చేసే సామర్థ్యాన్ని ప్రభుత్వం అన్వేషించాలని ఎంపీ కేశినేని శివనాథ్ విజ్ఞప్తి చేశారు. గత మూడేళ్లుగా అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద స్టేషన్ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయాలనే విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి ఎంపీ కేశినేని శివనాథ్ తీసుకెళ్లారు. విజయవాడ గుణదల–బెజవాడ క్రాసింగ్ వద్ద ఆర్‌ఓబీ నిర్మాణానికి సంబంధించి ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వంతో జాయింట్ సర్వే పూర్తి కాగా, ఈ ప్రతిపాదన ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం వద్ద ఆమోదం కోసం పెండింగ్‌లో ఉన్న అంశాన్ని ఎంపీ శివనాథ్ ప్రస్తావించారు. అజిత్‌సింగ్ నగర్‌లో ఆర్‌ఓబీ లేకపోవడంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులు వివరించి, కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ జోక్యం చేసుకుని పరిష్కరించాలని ఎంపీ శివనాథ్ కోరారు. కేంద్రప్రభుత్వం రైల్వే వేగవంతమైన, మెరుగైన సమర్థత, స్థిరత్వాన్ని నిర్ధారించడంపై దృష్టి కేంద్రీకరించడం శుభ పరిణామమని అన్నారు. రైల్వే రూట్లలో 97శాతం విద్యుద్దీకరణలో సుస్థిరత పట్ల కేంద్ర ప్రభుత్వ నిబద్ధత స్పష్టంగా కనిపిస్తుందని చెప్పారు. అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద ఆధునికీకరణ కోసం 1,337 స్టేషన్లను ఎంపిక చేసినట్లు– తెలిపారు. 136 వందే భారత్ రైళ్ల ఏర్పాటు–తో సుదూర ప్రాంతాలకు వేగవంతమైన అనుసంధానం గణనీయంగా మెరుగుపడిందని ఎంపీ కేశినేని శివనాథ్ పేర్కొన్నారు.

# ముంబై నటి జత్వానికి మహిళా ఐక్యవేదిక మద్దతు

### వేధింపుల కేసు త్వరగా తేల్చాని డిమాండ్

విజయవాడ,మార్చి17(సాక్ష్యం): ముంబై నటి కాదంబరి జత్వానీకి మహిళా ఐక్య వేదిక మద్దతుగా నిలిచింది. జత్వానీపై పెట్టిన తప్పుడు కేసులు ఎత్తివేయాలని, మహిళలపై వేధింపుల కేసులు త్వరితంగా పరిష్కరించాలని మహిళా ఐక్య వేదిక డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా నటి జత్వానీ మాట్లాడుతూ... తన మీద పెట్టిన తప్పుడు కేసులు వెంటనే ఎత్తివేయాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, హోం మినిస్టర్ వంగలపూడి అనిత తనకు న్యాయం చేయాలన్నారు. 'నేను, నా కుటు–ంబం ఎన్నో సమస్యలు ఎదుర్కొంటు–న్నాం. నా కుటు–ంబం ఎన్నో వేధింపులకు గురైంది. నా మీద ఎన్నో అక్రమంగా తప్పుడు కేసులు పెట్టారు.. వాటన్నింటినీ వెంటనే తీసివేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నాను' అని అన్నారు. ఇంత వరకు ఫోరెన్సిక్ రిపోర్టు రాలేదన్నారు. తన కేసును సీఐడీకి షిఫ్ట్ చేసిన తర్వాత ఇంత వరకు నిందితుల మీద ఎటు–వంటి యాక్షన్ తీసుకోలేదని తెలిపారు. కుక్కల విద్యాసాగర్ బెయిలు మీద బయటకు వచ్చి యెదేచ్ఛగా



తిరుగుతున్నారన్నారు. కుక్కల విద్యాసాగర్, జిందాల్ ఢిల్లీ కోర్టులో ఇంజక్షన్ ఆర్డర్ పెట్టి తనను వేధిస్తున్నారని తెలిపారు. విద్యాసాగర్ వెనక జిందాల్ ఉండి నడిపిస్తున్నారని నటి జత్వానీ వాపోయారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జత్వానీ కేసు గాలికి వదిలేశారని సుంకర పద్మశ్రీ, ఐద్వా రమా దేవి వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్‌లను అసభ్య పదాజాలంతో దూషించారని వెంటనే యాక్షన్ తీసుకున్నారని.. మహిళలపై జరిగే అగాయిత్యాల కేసులపై ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. సుగాలి ప్రీతికి న్యాయం చేస్తానని, వేలాది మంది మహిళలు వైసీపీ ప్రభుత్వ పాలనలో అదృశ్యమయ్యారని ఆరోపించిన పవన్ కళ్యాణ్ ఇప్పుడు ఎందుకు మాట్లాడటం లేదని అడిగారు.

జత్వానీపై పెట్టిన అక్రమ కేసులన్నీ ప్రభుత్వం వెంటనే తొలగించాలని మహిళా సంఘాలు డిమాండ్ చేశారు. కాగా.. గత ప్రభుత్వ హయాంలో నటి జత్వానీ చిత్రహింసలకు గురైన విషయం తెలిసిందే. ఓ పారిశ్రామికవేత్తపై జత్వానీ పెట్టిన కేసును వెనక్కి తీసుకునేందుకు నటిపై ఇబ్రహింపట్నంలో కేసు నమోదు అయ్యింది. దీంతో ముంబై వెళ్లిన ఏపీ పోలీసులు జత్వానీతో పాటు– ఆమె తల్లిదండ్రులను కూడా అరెస్ట్ చేసి విజయవాడకు తీసుకువచ్చారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దీనిపై నటి ఫిర్యాదు చేయగా.. సర్కార్ సీరియస్‌గా తీసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడు కుక్కల విద్యాసాగర్‌ను అరెస్ట్ చేసి జైలుకు తరలించారు. అలాగే ఈ కేసులో ముగ్గురు ఐపీఎస్ అధికారులు కూడా సస్పెండ్ అయిన విషయం తెలిసిందే. అయితే ఎన్నోసార్లు విద్యాసాగర్ బెయిల్ కోసం న్యాయస్థానాలను ఆశ్రయించగా.. ఎట్టకేలకు అతడికి బెయిల్ మంజూరు అయ్యింది. మరోవైపు ఈ కేసును సీరియస్‌గా తీసుకున్న ప్రభుత్వం..సీఐడీకి కేసును అప్పగిస్తూ నిర్ణయం తీసుకుంది. సీఐడీ విచారణ ప్రారంభించగా.. జత్వానీతో పాటు– ఆమె తల్లిదండ్రుల స్టేట్‌మెంట్‌ను కూడా రికార్డు చేసుకున్నారు.

## ప్రపంచంలోనే అత్యుత్తమ ఫినిషర్ ధోనీ

### పంజాబ్ కింగ్స్ హిట్టర్ శశాంక్ సింగ్

టీమిండియా దిగ్గజ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీపై పంజాబ్ కింగ్స్ హిట్టర్ శశాంక్ సింగ్ ప్రశంసల జల్లు కురిపించాడు. ఈ ప్రపంచంలోనే అత్యుత్తమ ఫినిషర్ మహేంద్ర సింగ్ ధోనీ అని తెలిపాడు. ఐపీఎల్ 2025 సీజన్ నేపథ్యంలో ఓ యూట్యూబ్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో శశాంక్ సింగ్ ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. ధోనీని తొలిసారి కలిసినప్పుడు తనను గుర్తుపట్టాడని తెలిపాడు. 'ప్రపంచంలోనే అత్యుత్తమ ఫినిషర్ ధోనీ. ఆయనో దిగ్గజం. ధోనీని నేను తొలిసారి కలిసినప్పుడు ఆయన నన్ను గుర్తుపట్టారు. అది నాకు చాలా పెద్ద విషయం. ఎందుకంటే ధోనీలాంటి దిగ్గజ ఆటగాడికి మన పేరు తెలియడం కంటే మించిన గొప్ప విషయం ఏం ఉంటుంది. ఆయన నాకు కొన్ని సలహాలు ఇచ్చారు. అవి నాకు బాగా ఉపయోగపడ్డాయి.' అని శశాంక్ సింగ్ తెలిపాడు. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ తనకు ఇష్టమని, అతని సారథ్యంలో ఆడటం తన కలని చెప్పాడు. 'ప్రతీ ఒక్కరు రోహిత్ శర్మ కెప్టెన్సీ గురించి సానుకూలంగా చెప్తారు. అతను ఆటగాళ్లకు



అండగా ఉంటాడు.

## కార్బిన్ బోష్‌కు పీసీబీ లీగల్ నోటీసులు



### ముంబయి ఇండియన్స్‌కు దూరమయ్యే అవకాశం

ముంబయి ఇండియన్స్ ఆల్ రౌండర్ కార్బిన్ బోష్‌కు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) లీగల్ నోటీసులు జారీ చేసింది. ముందుగా పాకిస్థాన్ సూపర్ లీగ్‌లో ఆడేందుకు అంగీకరించి, హఠాత్తుగా ముంబయి ఇండియన్స్‌తో ఒప్పందం చేసుకోవడమే అందుకు కారణంగా తెలిపింది. సౌతాఫ్రికాకు చెందిన బోష్ ఈ ఏడాది పాకిస్థాన్ మీదే తన అంతర్జాతీయ అరంగేట్రం చేశాడు. ఆ సిరీస్‌లో సత్తా చాటడం వల్ల అతడ్ని పీఎస్ఎల్ ఫ్రాంచైజీ పెషావర్ జల్మి తమ జట్టులోకి తీసుకుంది.అయితే గతేడాది జరిగిన ఐపీఎల్ మెగావేలంలో తాము కొన్న దక్షిణాఫ్రికా పేసర్ లిజాడ్ విలియమ్స్ గాయపడడం వల్ల ముంబయి ఇండియన్స్ అతడి స్థానాన్ని బోష్‌తో భర్తీ చేసుకుంది. ముందు పీఎస్ఎల్ ఫ్రాంచైజీతో ఒప్పందం చేసుకుని, ముంబయి జట్టుకు మారడంపై పీసీబీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ క్రమంలో బోష్‌కు పీసీబీ లీగల్ నోటీసులు పంపించింది.2016లో పీఎస్ఎల్ ప్రారంభమైంది. ఇప్పటివరకు ఐపీఎల్, పీఎస్ఎల్ ఒకేసారి జరగలేదు. ఈ సారి మాత్రం రెండు లీగ్‌లు కొద్ది రోజుల వ్యవధిలోనే జరుగుతున్నాయి. మామూలుగా ఐపీఎల్ కంటే పీఎస్ఎల్ ముందు జరుగుతుంది. కానీ ఈసారి ఛాంపియన్స్ ట్రోఫీ నిర్వహించాల్సి రావడం వల్ల ఐపీఎల్ మొదలైన రెండు వారాలకు పీఎస్ఎల్ ప్రారంభం కానుంది. దీంతో బోష్ పీఎస్ఎల్‌కు దూరమై, ఐపీఎల్‌లోనే కొనసాగనున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే అతడికి పీసీబీ నోటీసులిచ్చింది. లీగ్ నుంచి నిష్క్రమించడం వల్ల ఎదురయ్యే పరిణామాలను బోష్‌కు వివరించింది. ఈ విషయంపై వివరణ ఇవ్వాలని కోరింది.కాగా, ఐపీఎల్ 18వ ఎడిషన్ మార్చి 22 నుంచి ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్ కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా కోల్ కతా నైట్ రైడర్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య జరగనుంది. ఇప్పటికే అన్ని ఐపీఎల్ ఫ్రాంచైజీలు ప్రాక్టీస్‌ను ముమ్మరంగా చేశాయి. ఐపీఎల్‌లో రాణించాలని విదేశీ ప్లేయర్లు సైతం తీవ్రంగా శ్రమిస్తున్నారు.

## ఆరో టైటిల్ కోసం సిద్ధమౌతున్న చెన్నై

### పటిష్టమైన బ్యాటింగ్ లైనప్‌తో జట్టు.. బౌలింగ్ విభాగంలోనూ బలంగా చెన్నై

ఐపీఎల్ 2025 సీజన్ 18 మార్చ్ 22 నుంచి ప్రారంభం కానుంది. ఈసారి అన్ని జట్లు సమూల మార్పులతో బరిలో దిగుతున్నాయి. చాలా జట్లకు సారథులు కూడా



మారిపోయారు. గత సీజన్‌లో గ్రూప్ దశకే పరిమితమైన చెన్నై సూపర్ కింగ్స్ ఈసారి అదరగొట్టేందుకు ప్లేయింగ్ 11 సిద్ధం చేస్తోంది. ఐపీఎల్‌లో ఇప్పటి వరకూ ఐదు సార్లు టైటిల్ సాధించిన సీఎస్కే ఆరవ టైటిల్ కోసం అన్ని అస్త్రాల్ని సిద్ధం చేస్తోంది. ఈసారి సీఎస్కే జట్టులో సామ్ కుర్రాన్, డెవాన్ కాన్వే, రవిచంద్రన్ అశ్విన్, మహీంద్ర సింగ్ ధోని, రచిన్ రవీంద్ర, రుతురాజ్ గైక్వాడ్, శివమ్ దూబె టీమ్ పటిష్టమైన బ్యాటింగ్ లైనప్‌తో ఉంది. ఇక బౌలింగ్ విభాగంలో పతిరానా, నాథన్ ఎల్లిస్, నూర్ అహ్మద్ వంటి ఆటగాళ్లతో బలంగా ఉంది. ఈసారి చెన్నై సూపర్ కింగ్స్ ఇన్నింగ్స్‌ను రుతురాజ్ గైక్వాడ్ –డెవాన్ కాన్వే ప్రారంభించవచ్చని తెలుస్తోంది. లేదా డెవాన్ కాన్వే-రచిన్ రవీంద్ర ఓపెనర్లుగా దిగే అవకాశాలు కూడా ఉన్నాయి. ఇక దీపక్ హుడా, రాహుల్ త్రిపాఠి, విజయ్ శంకర్ మిడిల్ ఆర్డర్ పటిష్టంగా ఉంటుంది. ఆల్ రౌండర్ కోటాలో శివమ్ దూబె, సామ్ కుర్రాన్, రవీంద్ర జడేజాలకు తిరుగులేదని చెప్పవచ్చు. ఇక పేసర్లుగా మతీషా పతిరానా, అన్షుల్ కాంబోజ్ ఉంటే స్పిన్నర్‌గా అశ్విన్ కీలకం కానున్నాడు. మహీంద్ర సింగ్ ధోనీ కెప్టెన్ కాకపోయినా అంతా అతని కనుసన్నల్లోనే నడవనుంది. రుతురాజ్ గైక్వాడ్, డెవాన్ కాన్వే, రచిన్ రవీంద్ర, దీపక్ హుడా లేదా రాహుల్ త్రిపాఠి లేదా విజయ్ శంకర్, శివమ్ దూబే, రవీంద్ర జడేజా, ఎంఎస్ ధోనీ, రవిచంద్రన్ అశ్విన్, సామ్ కుర్రాన్, మతీషా పతిరానా, అన్షుల్ కాంబోజ్ బెంచ్‌కు పరిమితమయ్యే ఆటగాళ్లలో ఖలీల్ అహ్మద్, నూర్ అహ్మద్, షేక్ రషీద్, ముకేష్ చౌదరి, గుర్జప్నీత్ సింగ్, నాథన్ ఎల్లిస్, కమలేష్ నాగర్కోటి, రామకృష్ణ ఘోష్, శ్రేయస్ గోపాల్, వంశ్ బేడి, ఆండ్రీ సిద్ధార్థ్, జామీ ఓవర్టన్ ఉండవచ్చు.



## క్లాసెన్, నికోలస్ పూరన్ బలమైన బ్యాటర్లు

### ఇద్దరు భారీ సిక్స్ లు బాదుతారు: స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్

గత కొన్ని రోజులుగా వార్తల్లో తెగ చర్చనీయాంశమవుతోన్న టీమిండియా సీనియర్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ మరోసారి వార్తల్లో నిలిచాడు. రీసెంట్ గా ముగిసిన ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ లో కొత్త గర్ల్ ఫ్రెండ్‌తో (రూమర్) కలిసి మైదానంలో సందడి చేసిన అతడు.. తాజాగా ఐపీఎల్ 2025 సీజన్ కోసం ప్రాక్టీస్ ప్రారంభించాడు. ఈ క్రమంలోనే తాజాగా.. తనకు సవాల్ విసిరే బ్యాటర్లు ఎవరో పేర్లు తెలిపాడు. వారిలో కోహ్లీ, రోహిత్ లేకపోవడం గమనార్హం.చాహల్.. ఈసారి పంజాబ్ కింగ్స్ తరపున ఐపీఎల్ 2025 బరిలోకి దిగబోతున్నాడు. రూ.18 కోట్లు పెట్టి మరీ అతడని పంజాబ్ కింగ్స్ సొంతం చేసుకుంది. ఈ జట్టుకు శ్రేయస్ అయ్యర్ కెప్టెన్ గా వ్యవహరించనున్నాడు. అయితే తాజాగా ఓ చిట్ చాట్‌లో పాల్గొన్న చాహల్.. సన్ రైజర్స్ హైదరాబాద్ హెన్రిచ్ క్లాసెన్, లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ నికోలస్ పూరన్ బలమైన బ్యాటర్లు అని చెప్పాడు. వారు భారీ సిక్స్ లు బాదుతారని పేర్కొన్నాడు."నాకు టఫెస్ట్ బ్యాటర్లు ఇద్దరు. ఒకరు హెన్రిచ్ క్లైసెన్. ఇంకొకడు నికోలస్ పూరన్. వాళ్లకు చాలా శక్తి ఉంది. బంతులను బలంగా బాదుతారు. ఎడ్జెస్ లోనూ సిక్స్ లు బాదుతారు. వాళ్లకు బౌలింగ్ వేయడం సవాల్ గా ఉంటుంది. అలానే వాళ్లపై నేను కూడా సిక్స్ లు బాదాను. బానే రాణించాను. అయితే నేను బౌలింగ్ చేసేటప్పుడు ప్రత్యర్థి ఫేమ్ చూడను. స్టార్ బ్యాటర్లా లేదా చిన్న బ్యాటర్లా అనేది చూడను. ఎందుకంటే వాళ్ల ఫేమ్ చూస్తే మనపై ఒత్తిడి పెరుగుతుంది. నా దగ్గర బంతి ఉంది, వాళ్ల దగ్గర బ్యాట్ ఉంది అంతే. నేను యుద్ధంలో గెలవాలి అంతే. నేను 6.5 అడుగుల ఎత్తు ఉండకపోవచ్చు. వెడల్పైన ఛాతీ లేకపోవచ్చు. నా మెదడే నా బలం. నేను దానిపైనే మాత్రం ఫోకస్ చేస్తాను." అని చెప్పుకొచ్చాడు. అలానే ఈ ఐపీఎల్ కొత్త సీజన్‌లో కొత్త అవతారం ఎత్తేందుకు తాను సిద్ధమంటూ చాహల్ ఇటీవలే ఓ వీడియోలో చెప్పాడు. అవకాశం ఇస్తే ఓపెనర్ గా రాణిస్తానని అన్నాడు.

పంజాబ్ కింగ్స్ ఈ సీజన్ లో తన తొలి మ్యాచ్ ను మార్చి 25న అహ్మదాబాద్ స్టేడియం వేదికగా గుజరాత్ టైటాన్స్ తో తలపడనుంది.



## భారీ అంచనాలతో బరిలోకి ఎస్ఆర్‌హెచ్

### షమి, జంపాతో మరింత పటిష్టంగా జట్టు
### బ్యాటింగ్ లైనప్ పై భారీ అంచనాలు

ఐపీఎల్ 2025 సీజన్ 18 మార్చ్ 22 నుంచి ప్రారంభం కానుంది. దాదాపు రెండు నెలలు సాగే ఈ మెగా టోర్నీలో సమూల మార్పులతో 10 ఫ్రాంచైజీలు పాల్గొంటున్నాయి. మెగా వేలం జరగడంతో ఈసారి అన్ని జట్లలో భారీ మార్పులు చోటుచేసుకున్నాయి. ఆల్ టైమ్ హయ్యెస్ట్ ధరకు క్రీడాకారులు అమ్ముడుపోయారు. ఐపీఎల్ 2024 సీజన్ 17లో అదరగొట్టిన సన్‌రైజర్స్ హైదరాబాద్ అలియాస్ ఆరెంజ్ ఆర్మీ..కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో చేతులెత్తేసింది. టైటిల్ అవకాశాన్ని కోల్పోయింది. రన్నరప్‌గా నిలిచినా అందరి దృష్టినీ ఆకర్షించింది. ఎందుకంటే ఐపీఎల్‌లో అత్యధిక స్కోర్లను నమోదు చేసింది. ఈసారి ఎలాగైనా టైటిల్ దక్కించుకునేందుకు భారీ మార్పులు చేర్పులతో బరిలో దిగుతోంది. కెప్టెన్ పాట్ కమిన్స్, నితీష్ కుమార్ రెడ్డిలు కూడా జట్టులో చేరడంతో ఎస్ఆర్‌హెచ్ అభిమానులు ఊపిరి పీల్చుకున్నారు. సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుకు మరింత బలం చేకూరింది. ఎందుకంటే ఈ ఇద్దరూ గాయాల కారణంగా ఎప్పుడు జట్టులో చేరతారో అనే అనుమానం ఉండింది. ఇంగ్లండ్‌తో జరిగిన టీ20 సిరీస్‌లో గాయపడిన నితీష్ కుమార్ రెడ్డి మధ్యలోనే తప్పుకున్నాడు. ఐపీఎల్ 2025లో కొన్ని మ్యాచ్‌లకు దూరం అవుతాడని జట్టు యాజమాన్యం తొలుత ప్రకటించింది. అయితే అతడు పూర్తి ఫిట్‌నెస్ సాధించినట్టు, బీసీసీఐ మెడికల్ టీమ్ క్లియరెన్స్ ఇచ్చినట్టు తెలుస్తోంది. దాంతో ఐపీఎల్ 2025 ప్రారంభం నుంచే నితీష్ కుమార్ రెడ్డి అందుబాటులో ఉంటాడు. గత సీజన్‌లో నితీష్ కుమార్ రెడ్డి 13 మ్యాచ్‌లు ఆడి 303 పరుగులు చేశాడు. 3 వికెట్లు పడగొట్టాడు. ఈ సీజన్‌లో నితీష్ రెడ్డి కోసం కావ్య పాప ఆరు కోట్లు ఖర్చు పెట్టి రిటైన్ చేసుకుంది. సన్‌రైజర్స్ హైదరాబాద్ మొదటి మ్యాచ్ మార్చ్ 23న రాజస్థాన్ రాయల్స్ జట్టుతో ఉంది. ఈసారి కూడా అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్, హెన్రిచ్ క్లాసెన్, నితీష్ కుమార్ రెడ్డి, ఇషాన్ కిషన్‌లపై భారీ అంచనాలున్నాయి. అటు బౌలింగ్‌లో మొహమ్మద్ షమి, ఆడమ్ జంపా రావడంతో మరింత పటిష్టమైంది. సన్‌రైజర్స్ హైదరాబాద్ ప్లేయింగ్ 11 అంచనా ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ, ఇషాన్ కిషన్, నితీష్ కుమార్ రెడ్డి, హెన్రిచ్ క్లాసెన్, అనికేత్ వర్మ, అభినవ్ మనోహర్, పాట్ కమిన్స్, హర్షల్ పటేల్, రాహుల్ చాహర్, మొహమ్మద్ షమి, ఆడం జంపా

## నేను ఎదుర్కొన్న కఠినమైన బౌలర్ బుమ్రా

### మూడు ఫార్మాట్లలో అతనే అత్యుత్తమం
### బుమ్రాపై విరాట్ కోహ్లీ ప్రశంసల జల్లు



**టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాపై స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ప్రశంసల జల్లు కురిపించాడు. జస్‌ప్రీత్ బుమ్రా వరల్డ్ బెస్ట్ బౌలర్ అని కొనియాడాడు. క్రికెట్ కెరీర్‌లోనే తాను ఎదుర్కొన్న కఠినమైన బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా అని తెలిపాడు. అతన్ని ఎదుర్కోవడం సరదాగా ఉంటుందని చెప్పాడు. ఐపీఎల్ 2025 సీజన్ నేపథ్యంలో ఆర్‌సీబీ నిర్వహించిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న విరాట్ కోహ్లీ ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు.**


'నేను ఎదుర్కొన్న అత్యంత కఠినమైన బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా. మూడు ఫార్మాట్లలో అతనే అత్యుత్తమ బౌలర్. ఐపీఎల్‌లో అతను కొన్నిసార్లు నన్ను ఔట్ చేశాడు. మరికొన్నిసార్లు నేను అతనిపై పే చేయి సాధించాను. అతన్ని నేను ఎదుర్కొన్న ప్రతీసారి చాలా సరదాగా ఉంటుంది. ఎందుకంటే నెట్స్‌లో కూడా మేం మ్యాచ్ ఆడుతున్నట్లే తలపడుతాం. ఐపీఎల్ తరహా ఇంటెన్సిటీని చూపిస్తాం. అతనికి నన్ను ఎలా ఔట్ చేయాలో తెలుసు. నేను ఔటవ్వకుండా ఉండేందుకు ప్రయత్నిస్తాను. అతని బౌలింగ్‌ను నేను బాగా ఆస్వాదిస్తాను. అలాగే కఠినంగా భావిస్తాను.'అని విరాట్ కోహ్లీ చెప్పుకొచ్చాడు. ఐపీఎల్‌లో జస్‌ప్రీత్ బుమ్రాను విరాట్ కోహ్లీ 16 సార్లు ఎదుర్కొని ఐదు సార్లు ఔట్ చేశాడు. కోహ్లీ మాత్రం 147.36 స్ట్రైక్ రేట్‌తో 140 పరుగులు చేశాడు. ఐపీఎల్ 2025 సీజన్‌కు మార్చి 22న తెరలేవనుంది. తొలి మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ కోల్‌కతా నైట్‌రైడర్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) తలపడనున్నాయి. ఐపీఎల్ 2025 ఆరంభ మ్యాచ్‌లకు బుమ్రా దూరం కానున్నాడు. ప్రస్తుతం అతను వెన్ను నొప్పితో బాధపడుతున్నాడు. బీసీసీఐ మెడికల్ టీమ్ అతని ఫిట్‌నెస్‌పై క్లీన్ ఛీట్ ఇవ్వలేదు. దాంతోనే బుమ్రా ఆరంభ మ్యాచ్‌లకు దూరం కానున్నాడు. ఏప్రిల్‌లో ముంబై ఇండియన్స్‌తో బుమ్రా కలవనున్నాడు. ఆస్ట్రేలియాతో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ ఆఖరి టెస్ట్‌లో బుమ్రా వెన్ను గాయానికి గురైన విషయం తెలిసిందే.

## లక్నోకు ఆడనున్న శార్దూల్

### గాయాలతో బాధపడుతున్న లక్నో కీలక ఆటగాళ్లు

భారత ఆల్ రౌండర్ శార్దూల్ ఠాకూర్.. మళ్లీ ఐపీఎల్లో కనిపించే సూచనలు ఉన్నాయి. తాజాగా తను లక్నో సూపర్ జెయింట్స్ జెర్సీతో ప్రాక్టీస్ చేస్తున్న ఫొటో సోషల్ మీడియాలో వైరలైంది. నిజానికి గతేడాది మెగా వేలంలో శార్దూల్ ను ఎవరూ కొనుగోలు చేయలేదు. దీంతో అతను అన్ సోల్డ్ గా మిగిలాడు. అయితే తాజాగా లక్నోకి చెందిన వివిధ ఆటగాళ్లు గాయాలతో బాధపడుతుండటంతో శార్దూల్ ను లక్నో తీసుకుందా..? అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. తమ జెర్సీతో ప్రాక్టీస్ చేస్తున్న వీడియోను స్వయంగా ఆ జట్టు సోషల్ మీడియా హేండిల్లో షేర్ చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. అలాగే అంతకుముందు తను లక్నో ఆటగాళ్లతో కలిసి హోలీ వేడుకను కూడా పూర్తి చేసుకున్నాడు. ఈ నేపథ్యంలో తను లక్నో తరపున ఆడనున్నట్లు స్పష్టం అవుతోంది. నిజానికి దీనికి సంబంధించిన అప్డేట్ ను అధికారికంగా లక్నో ప్రకటించలేదు. ఎవరినైనా ప్లేయర్లను తీసుకుంటే కచ్చితంగా బోర్డుకు తెలియజేయాల్సి ఉంటుంది. ఇక ఐపీఎల్లో శార్దూల్ కు అపార అనుభవం ఉంది. మేటీ జట్ల తరపున తను ప్రాతినిథ్యం వహించాడు. చెన్నై సూపర్ కింగ్స్, కోల్ కతా నైట్ రైడర్స్, ఢిల్లీ క్యాపిటల్స్, రైసింగ్ పూణే సూపర్ జెయింట్స్ (ప్రస్తుతం మనుగడలో లేదు) తరపున ఆడాడు. ఇక గత సీజన్ లో సీఎస్కే తరపున శార్దూల్ ఘోరంగా విఫలమయ్యాడు. 9 మ్యాచ్ ల్లో ఐదు వికెట్లు తీసి, కేవలం 21 పరుగులే చేశాడు. దీంతో మెగా వేలానికి ముందు తనను రిలీజ్ చేశారు. ఆ తర్వాత నవంబర్ లో జెడ్డాలో జరిగిన మెగా వేలంలో రెండ్రోజులపాటు తను వేలంలోకి వచ్చినా, ఏ జట్టూ కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపలేదు. గతంలో ఆర్పీఎస్ కు ఆడిన అనుభవం ఉండటం, ఆ జట్టు రద్దయినా, సదరు యాజమాన్యానికి చెందిన మరో టీమ్ లక్నో రూపంలో అందుబాటులో ఉండటంతో శార్దూల్ కు మళ్లీ రీ ఎంట్రీకి దారి దొరికింది. ఇక ఐపీఎల్ వేలంలో అన్ సోల్డుగా మిగలడంతో దేశవాళీ క్రికెట్లో ఆడటంపై తను ఫోకస్ పెట్టాడు. ముంబై తరపున సయ్యద్ ముస్తాక్ అలీ టోర్నీలో 24 సగటుతో 15 వికెట్లు తీశాడు. అలాగే రంజీ ట్రోఫీలో 35 వికెట్లతో సత్తా చాటాడు. రంజీలో అతని సగటు 22 కావడం విశేషం. అలాగే బ్యాటింగ్ లో విశేషంగా రాణించాడు. ఇక లక్నో జట్టులో మయాంక్ యాదవ్, అవేశ్ ఖాన్, మోసిన్ ఖాన్ తదితర పేసర్లు గాయాల బారిన పడటంతో వాళ్ల స్థానంలో శార్దూల్ ను లక్నో తీసుకునే అవకాశముంది. దీనిపై త్వరలోనే స్పష్టత వచ్చే అవకాశముంది.

లక్నో తన తొలి మ్యాచ్ ను ఈనెల 24న విశాఖ పట్నంలో ఆడనుంది. ఆతిథ్య ఢిల్లీ క్యాపి టల్స్ తో లక్నో అమీ తుమీ తేల్చు కోనుంది.





# 'L2E ఎంపురాన్' మార్చి 27న గ్రాండ్ రిలీజ్

ఎన్నో సూపర్ డూపర్ చిత్రాలను తెలుగు ప్రేక్షకులకు అందించిన ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్ ఇప్పుడు మరో క్రేజీ ప్రాజెక్టును తెలుగు ప్రేక్షకులకు అందించనుంది. ఆ చిత్రమే 'L2E ఎంపురాన్'. మలయాళ సూపర్‌స్టార్, కంప్లీట్ యాక్టర్ మోహన్ లాల్ హీరోగా పృథ్వీరాజ్ సుకుమార్ తెరకెక్కించిన లూసిఫర్‌కు సీక్వెల్‌గా 'L2E ఎంపురాన్'ను రూపొందించిన సంగతి తెలిసిందే. ఈ చిత్రాన్ని మార్చి 27న రిలీజ్ చేయబోతోన్నారు. మురళి గోపి అందించిన ఈ కథను లైకా ప్రొడక్షన్స్, ఆశీర్వాద్ సినిమాస్, శ్రీ గోకులం మూవీస్ బ్యానర్లపై సుబాస్కరన్, ఆంటోనీ పెరుంబవూర్, గోకులం గోపాలన్ నిర్మించారు. మలయాళం, తమిళం, తెలుగు, హిందీ, కన్నడ భాషల్లో ఈ చిత్రాన్ని మార్చి 27న గ్రాండ్‌గా రిలీజ్ చేయబోతోన్నారు. ఈ హై ఆక్టేన్, స్టైలీష్ యాక్షన్ ఎంటర్టైనర్ కోసం అభిమానులంతా ఎంతో ఆసక్తితో ఎదురుచూస్తున్న సంగతి తెలిసిందే. కాగా.. తెలుగు రాష్ట్రాల్లో ఈ చిత్రాన్ని శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ విడుదల చేస్తుండటం విశేషం.

మోహన్ లాల్ ఖురేషి–అబ్రామ్ అలియా స్టీఫెన్ నెడుంపల్లిగా మరోసారి మాస్ అవతార్‌లో మెప్పించబోతున్నారు. ఈ క్రేజీ ప్రాజెక్టులో పృథ్వీరాజ్ సుకుమారన్, టోవినో థామస్, గేమ్ ఆఫ్ థ్రోన్స్ ఫేమ్ జెరోమ్ ఫ్లిన్, అభిమన్యు సింగ్, ఆండ్రియా తివాదర్, సూరజ్ వెంజరమూడు, ఇంద్రజిత్ సుకుమారన్, మంజు వారియర్, సానియా అయ్యప్పన్, సాయికుమార్, బైజు సంతోష్, ఫాజిల్, సచిన్ ఖేదేకర్, నైలా ఉష, గిజు జాన్, నందు, శివాజీ గురువాయూర్, ఎస్ మణికుట్టన్, మణికుట్టన్, మణికుట్టన్ ఉన్నారు. ఓ'నెల్, ఎరిక్ ఎబౌనీ, మిఖాయిల్ నోవికోవ్, కార్తికేయ దేవ్ తదితరులు ఇతర ముఖ్య పాత్రలను పోషించారు.

ఫరీదాబాద్, సిమ్లా, లేహ్, యునైటెడ్ కింగ్‌డమ్, యునైటెడ్ స్టేట్స్, చెన్నై, గుజరాత్, హైదరాబాద్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ముంబై, కేరళతో సహా పలు ప్రదేశాలలో షూటింగ్ జరిగింది. 1:2.8 రేషియోతో అనమోర్ఫిక్ ఫార్మాట్‌లో ఈ చిత్రాన్ని రూపొందించారు. సినిమాటోగ్రాఫర్ సుజిత్ వాసుదేవ్, ఎడిటర్ అఖిలేష్ మోహన్, ఆర్ట్ డైరెక్టర్ మోహన్‌దాస్, స్టంట్ డైరెక్టర్ స్టంట్ సిల్వా, క్రియేటివ్ డైరెక్టర్ నిర్మల్ సహదేవ్, మ్యూజిక్ డైరెక్టర్ దీపక్ దేవ్ ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణ కానున్నారు.

జనవరి 26న రిపబ్లిక్ డే సందర్భంగా రిలీజ్ చేసిన టీజర్ అందరినీ ఆశ్చర్యపరిచింది. ఫిబ్రవరి 9న సినిమాలోని పాత్రను పరిచయం చేస్తూ వదిలిన గ్లింప్స్ అందరినీ మెప్పించింది. ఆశీర్వాద్ సినిమాస్, లైకా ప్రొడక్షన్స్ యూట్యూబ్ ఛానెల్‌లలో గత కొన్ని రోజులుగా సినిమాలోని అన్ని పాత్రలను రివీల్ చేస్తూ వదిలిన గ్లింప్స్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఫిబ్రవరి 26న ఖురేషి–అబ్రహం అలియాస్ స్టీఫెన్ నేడుంపల్లిగా మోహన్‌లాల్ పాత్రను గ్రాండ్‌గా రివీల్ చేయడంతో అభిమానులలో అంచనాలను మరింత పెంచింది.





# మోహన్ బాబు పుట్టినరోజున కన్నప్ప మూడో పాట 'మహాదేవ శాస్త్రి పరిచయ గీతం' విడుదల

డైనమిక్ హీరో విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' నుంచి థర్డ్ సింగిల్ అప్డేట్ వచ్చింది. "మహాదేవ శాస్త్రి పరిచయ గీతం"ను మార్చి 19న డాక్టర్ ఎం. మోహన్ బాబు గారి పుట్టినరోజు వేడుకల్లో భాగంగా ఆవిష్కరించనున్నారు. మోహన్ బాబు గారు ఈ చిత్రాన్ని భారీ ఎత్తున నిర్మించడమే కాకుండా మహాదేవ శాస్త్రి పాత్రను కూడా పోషించారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా ఈ పాటను విడుదల చేయనున్నారు.డాక్టర్ ఎం. మోహన్ బాబుతో పాటుగా ఈ చిత్రంలో విష్ణు మంచు, ప్రీతి ముకుందన్, అక్షయ్ కుమార్, ప్రభాస్, మోహన్ లాల్, ముఖేష్ రిషి, కాజల్ అగర్వాల్ వంటి వారు ముఖ్య పాత్రలను పోషించారు. ప్రఖ్యాత సంగీత దర్శకుడు మిస్టర్ స్టీఫెన్ దేవస్సీ స్వరపరిచిన పాటలు ఇప్పటికే శ్రోతలను అలరించాయి. ఇక ఇప్పుడు మూడో పాటగా మహా దేవ శాస్త్రి పరిచయ గీతాన్ని విడుదల చేయనున్నారు. అవా ఎంటర్టైన్మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ పతాకాలపై డా. మోహన్ బాబు నిర్మించిన ఈ చిత్రాన్ని ముకేష్ కుమార్ సింగ్ తెరకెక్కించారు. ఏప్రిల్ 25న ఈ మూవీని ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నారు.



# సల్మాన్‌తో నటించడం ఆనందంగా ఉంది

బాలీవుడ్ హీరో సల్మాన్ ఖాన్ హీరోగా ఏ.ఆర్.మురుగదాస్ దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'సికందర్'. ఇందులో సల్మాన్ సరసన రష్మిక కనిపించనున్నారు. ఇటీవల హెూలీ సందర్భంగా ఈ సినిమా నుంచి 'భం భం భోలే శంకర' అనే పాటను విడుదల చేశారు. ఈ మధ్యనే విడుదల చేసిన పాట యూట్యూబ్‌ను షేక్ చేసింది. ఇందులో సల్మాన్, రష్మిక స్టెప్పులు అలరించాయి. మధ్యలో కాజల్ అగర్వాల్ తళుక్కున మెరిసింది. ఈ పాట మిలియన్‌ల వ్యూస్‌తో సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంది. తాజాగా ఆ పాట బీటీఎస్‌ను చిత్రబృందం విడుదల చేసింది. బాలీవుడ్ హీరో సల్మాన్ ఖాన్ హీరోగా ఏ.ఆర్.మురుగదాస్ దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'సికందర్'. ఇందులో సల్మాన్ సరసన రష్మిక కనిపించనున్నారు. ఇటీవల హెూలీ సందర్భంగా ఈ సినిమా నుంచి 'భం భం భోలే శంకర' అనే పాటను విడుదల చేశారు. ఈ మధ్యనే విడుదల చేసిన పాట యూట్యూబ్‌ను షేక్ చేసింది. ఇందులో సల్మాన్, రష్మిక స్టెప్పులు అలరించాయి. మధ్యలో కాజల్ అగర్వాల్ తళుక్కున మెరిసింది. ఈ పాట మిలియన్‌ల వ్యూస్‌తో సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంది. తాజాగా ఆ పాట బీటీఎస్‌ను చిత్రబృందం విడుదల చేసింది.ఈ సందర్భంగా రష్మిక మాట్లాడుతూ.. సల్మాన్‌ఖాన్‌తో నటించడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు.

# ఏప్రిల్ 18న 'సారంగపాణి జాతకం' విడుదల

శ్రీదేవి మూవీస్ అధినేత శివలెంక కృష్ణప్రసాద్, దర్శకుడు మోహనకృష్ణ ఇంద్రగంటిలది సూపర్ హిట్ కాంబినేషన్. 'జెంటిల్‌మన్', 'సమ్మోహనం' విజయాల తర్వాత వాళ్లిద్దరి కలయికలో రూపొందుతున్న మూడో చిత్రం 'సారంగపాణి జాతకం'. ఇందులో ప్రియదర్శి హీరోగా నటించారు. వేసవిలో థియేటర్లలో వినోదాలు పంచేందుకు ఈ సినిమా సిద్ధమైంది. ఏప్రిల్ 18న ఈ సినిమాను విడుదల చేయనున్నారు.

'సారంగపాణి జాతకం'లో ప్రియదర్శి సరసన తెలుగమ్మాయి రూప కొడువాయూర్ కథానాయికగా నటించారు. ఇటీవల ఈ సినిమా నుంచి విడుదలైన టైటిల్ సాంగ్ 'సారంగో సారంగా', 'సంచారి సంచారీ' పాటలు ట్రెండ్ అవుతుండగా, టీజర్‌లోని మాటలు, హాస్య సన్నివేశాలు అందరి దృష్టిని ఆకర్షించాయి.

'సారంగపాణి జాతకం' గురించి నిర్మాత శివలెంక కృష్ణప్రసాద్ మాట్లాడుతూ... "ఫస్ట్ కాపీతో సహా 'సారంగపాణి జాతకం' సినిమా రెడీ అయ్యింది. త్వరలో సెన్సార్ పూర్తి చేస్తాం. ఏప్రిల్ 18న థియేటర్లలోకి సినిమాను తీసుకొస్తున్నాం. వేసవిలో హాయిగా కుటుంబ సమేతంగా ఎంజాయ్ చేసే చిత్రమిది. మా దర్శకులు మోహనకృష్ణ ఇంద్రగంటి అద్భుతంగా తీశారు. ఇటీవల విడుదలైన టీజర్ లో ప్రేక్షకులకు మా సారంగపాణి ప్రపంచం ఎలా ఉంటుందో పరిచయం చేశాం. ఇంటిల్లిపాదినీ కడుపుబ్బా నవ్వించే వినోదాత్మక చిత్రమిది" అని అన్నారు.

# ఆది కెరీర్‌ను 'షణ్ముఖ' చిత్రం మలుపు తిప్పాలని కోరుకుంటున్నాను

## పార్లమెంట్ సభ్యులు రఘు నందన్ రావు

**ఆది సాయికుమార్, అవికాగోర్ జంటగా నటిస్తున్న డివోషనల్ థ్రిల్లర్ 'షణ్ముఖ' . ఈ చిత్రానికి షణ్ముగం సాప్పని దర్శకుడు. శాసనసభ అనే పాన్ ఇండియా చిత్రంతో అందరికి సుపరిచితమైన సంస్థ సాప్‌బ్రో ప్రొడక్షన్స్ సంస్థ తమ ద్వితీయ చిత్రంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తుంది. సాప్పని బ్రదర్స్ సమర్పణలో తులసీరామ్ సాప్పని, షణ్ముగం సాప్పని, రమేష్ యాదవ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సన్సేషనల్ సంగీత దర్శకుడు రవి బసూర్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రాన్ని మార్చి 21న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేస్తున్నారు.**

కాగా ఈ చిత్రం ప్రీరిలీజ్ వేడుక ఆదివారం రాత్రి హైదరాబాద్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సంగీత



దర్శకుడు రవి బసూర్ మాట్లాడుతూ " శాసనసభ సమయంలో నాకు పరిచయమైన షణ్ముగం సాప్పని కోసం ఈ సినిమా చేశాను. ఎప్పుడూ ఏదో ఒకటి కొత్తగా చేయాలనే తపన అతనిలో కనిపిస్తుంది. నాకు ప్రతి విషయం చెబుతుంటాడు. ఈ సినిమా బాగా రావాలని ఎక్కడా రాజీపడకుండా దర్శకత్వం చేశాడు. ఈసినిమా క్లైమాక్స్ అద్భుతంగా ఉంటుంది. తప్పకుండా సినిమా కూడా అందరికి నచ్చుతుంది. తప్పకుండా ఈ సినిమాలో నా వర్క్ కూడా అందరికి నచ్చుతుందని అనుకుంటున్నాను. హీరో ఆది నటన అందర్ని ఆకట్టుకుంటుంది. ఆదికి ఈ సినిమా కెరీర్‌లో మంచి సినిమాగా ఉండాలని కోరుకుంటున్నాను" అన్నారు.

ఎంపీ రఘునందన్ మాట్లాడుతూ " షణ్ముఖ ఈ టైటిల్‌లోనే ఎంతో పత్యేకత ఉంది. ఆది కెరీర్‌కు మలుపు తిప్పే సినిమాలా ఉండాలని కోరుకుంటున్నాను. గొప్ప నటుడు సాయికుమార్ వారసుడిగా ఆదికి మంచి పేరు ఉంది. ఈ సినిమాలోని నటీనటులకు, సాంకేతిక నిపుణులకు అందరికి మంచి పేరు తీసుకరావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. షణ్ముఖ టైటిల్‌కు తగ్గట్టుగా దర్శకుడు షణ్ముగం ఈ చిత్రం విషయంలో మల్టీ టాలెంటెడ్‌ను చూపించాడు. తప్పకుండా ఈ చిత్రం అందరికి విజయాన్ని అందిస్తుందని నమ్ముతున్నాను' అన్నారు.

అవికాగోర్ మాట్లాడుతూ " హీరో ఆది డ్యాన్స్‌కు, ఫైటింగ్స్‌కు ఫ్యాన్స్. ఈ చిత్రంలో ఆయన నటనకు అందరూ ఫిదా అవుతారు. రవి బసూర్ నేపథ్య సంగీతం ఈచిత్రానికి హైలైట్‌కు ఉంటుంది. అందరూ కష్టపడి మంచి సినిమా చేశాం. అందరూ తప్పకుండా చిత్రాన్ని ఆదరిస్తారని కోరుకుంటున్నాను అన్నారు.

హీరో ఆది మాట్లాడుతూ " ఈ టైటిల్ చాలా పాజిటివ్‌గా ఉందని చెప్పారు. అందరూ కష్టపడి చేసిన మంచి ప్రయత్నం. అందరూ ఎఫర్ట్ పెట్టాం. అవికాతో పనిచేయడం సంతోషంగా ఉంది. రెగ్యులర్ సినిమాలు కూడా అవిక చేయదు. ఆమె పాత్రకు ఎంతో ఇంపార్టెంట్ ఉంటుంది. ఈ సినిమా ఓ మంచి ప్రయాణం. రవి బసూర్ అద్భుతమైన సంగీతం ఇచ్చాడు. ముఖ్యంగా పతాక సన్నివేశాల్లో నేపథ్య సంగీతం అందరిలో గూజ్ బంప్స్ తెప్పిస్తుంది. అందరూ ఆ నేపథ్య సంగీతం థ్రిల్‌గా ఫీలవుతారు. దర్శకుడుషణ్ముఖ ఈ సినిమాను తన భుజాలపై వేసుకుని ఇక్కడి వరకు తీసుకొచ్చాడు. అందరూ సినిమాకు విజయాన్నిఅందిస్తారని కోరుకుంటున్నాను అన్నారు.

దర్శకుడు షణ్ముగం సాప్పని మాట్లాడుతూ ఇది నా డ్రీమ్ ప్రాజెక్ట్. మంచి టైటిల్‌కు తగ్గ కథతో ఈ సినిమా చేశాను. కథకు తగ్గ నేపథ్య సంగీతం అన్ని కుదిరాయి. మా అన్నయ్య మరో నిర్మాత తులసీరామ్ పుట్టినరోజున మార్చి 21న చిత్రాన్ని విడుదల చేస్తున్నాం. అన్నారు. ఈ సమావేశంలో రచయిత సతీష్ ఆకేటి, ఎడిటర్ ఎంఏ మాలిక్, అసోసియేట్ డైరెక్టర్ రాజేష్, లైన్ ప్రొడ్యూసర్ దుర్గా ప్రసాద్ శెట్టి, నటుడు కృష్ణుడు, సిద్దు రెడ్డి, అంబటి అర్జున్, తులసీ రామ్ సాప్పని, రమేష్ యాదవ్ మనోజ్ నందం, సౌమ్య, ఐశ్వర్య, ప్రతి నాయకుడు చిరాగ్ తదితరులు పాల్గొన్నారు.

# అర్జున్ S/O వైజయంతి 20 ఏళ్ల గుర్తుండిపోయే సినిమా అవుతుంది

## టీజర్ లాంచ్ ఈవెంట్ లో హీరో నందమూరి కళ్యాణ్ రామ్

–అర్జున్ S/O వైజయంతి లో కళ్యాణ్ రామ్ పెర్ఫార్మెన్స్ చూసి షాక్ అవుతారు. సినిమా ఖచ్చితంగా పెద్ద బ్లాక్ బస్టర్ అవుతుంది: లేడి సూపర్ స్టార్ విజయశాంతి

–నందమూరి కళ్యాణ్ రామ్, విజయశాంతి, ప్రదీప్ చిలుకూరి, అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ 'అర్జున్ S/O వైజయంతి' పవర్ ఫుల్ టీజర్ లాంచ్

నందమూరి కళ్యాణ్ రామ్ మోస్ట్ ఎవైటెడ్ యాక్షన్ ఫ్యామిలీ డ్రామా 'అర్జున్ S/O వైజయంతి' ఫస్ట్ లుక్ పోస్టర్, ప్రీ–టీజర్ తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేసింది. విజయశాంతి ఈ చిత్రంలో పవర్ ఫుల్ పాత్రని పోషిస్తున్నారు. ప్రదీప్ చిలుకూరి దర్శకత్వం వహించిన అర్జున్ S/O వైజయంతి' ని అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ బ్యానర్లపై అశోక్ వర్ధన్ ముప్పా సునీల్ బలుసు నిర్మించారు.ఈ చిత్ర టీజర్ ని మేకర్స్ లాంచ్ చేశారు.

ఐపీఎస్ ఆఫీసర్ విజయశాంతి విధి నిర్వహణలో నేరస్థులపై కాల్పులు జరపడంతో టీజర్ ప్రారంభమవుతుంది. చావుకి ఎదురెళ్ళిన ప్రతిసారి ఆమెకు కొడుకు అర్జున్ ముఖం గుర్తుకు వస్తుంది. వైజాగ్‌లో నేరస్థులని నియంత్రించడంలో పోలీసులు, కోర్టులు రెండూ విఫలమైనప్పుడు, అర్జున్ పరిస్థితని తన చేతుల్లోకి తీసుకుంటాడు. చట్టాన్ని ధిక్కరించే ఎవరినీ శిక్షించకుండా ఉండనివ్వనని విజయశాంతి చెప్పడం, అర్జున్ అమ్మకు బర్త్ డే విషెష్ చెప్పడంతో టీజర్ ఎండ్ అవ్వడం చాలా ఇంట్రస్టింగ్ గా వుంది.

అర్జున్ S/O వైజయంతిలో దర్శకుడు ప్రదీప్ చిలుకూరి యాక్షన్, డ్రామా, భావోద్వేగాలను అద్భుతంగా బ్లెండ్ చేశాడు. మదర్ డ్యూటీ, కొడుకు కోపం, మంచి, చెడుల మధ్య ఒక ఎపిక్ స్టోరీగా ప్రెజంట్ చేశాడు.

నందమూరి కళ్యాణ్ రామ్ ఇప్పటివరకు తన మోస్ట్ ఇంటెన్స్ పెర్ఫార్మెన్స్ ఆంధించాడు.



అద్భుతమైన యాక్షన్ సన్నివేశాలతో అదరగొట్టాడు. విజయశాంతి కంబ్యాక్ గొప్పగా వుంది. ఆమె తన పాత్ర ఇంటెన్స్ ను, తల్లి యొక్క లోతైన భావోద్వేగాన్ని అద్భుతంగా తెరపైకి తీసుకోచ్చారు. వారి కెమిస్ట్రీ నెరేటివ్ కి డెప్త్ అండ్ ఇంపాక్ట్ ని యాడ్ చేస్తోంది.

ఈ టీజర్ ఈ రెండు ప్రధాన పాత్రలని స్ట్రాంగ్ ఇంపాక్ట్ త ప్రెజెంట్ చేసింది. సోహైల్ ఖాన్, సాయి మంజ్రేకర్, శ్రీకాంత్, యానిమల్ పృథ్వీరాజ్ ఈ చిత్రంలో ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు.

రామ్ ప్రసాద్ సినిమాటోగ్రఫీ సినిమా బ్యాక్ డ్రాప్ ని హైలైట్ చేస్తుంది. సంగీత దర్శకుడు అజనీష్ లోక్‌నాథ్ పవర్ ఫుల్ నేపథ్య సంగీతంతో కథనాన్ని మరింతగా పెంచారు. తమ్మిరాజు ఎడిటర్, స్క్రీన్‌ప్లేను శ్రీకాంత్ విస్సా అందించారు. అశోక క్రియేషన్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ నిర్మాణ విలువలు అద్భుతంగా ఉన్నాయి, ప్రతి ఫ్రేమ్ లో గ్రాండియర్ కనిపించింది. మొత్తంమీద, టీజర్ వేసవిలో విడుదల కానున్న ఈ చిత్రంపై భారీ అంచనాలను నెలకొల్పింది. త్వరలోనే రిలీజ్ డేట్ ని అనౌన్స్ చేస్తారు మేకర్స్.

టీజర్ లాంచ్ ఈవెంట్ లో లేడి సూపర్ స్టార్ విజయశాంతి మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ఈ టీజర్ మీ అందరికీ నచ్చిందని భావిస్తున్నాను. ఈ కథ నాకు చాలా నచ్చింది. కళ్యాణ్ రామ్ నిజంగానే రాముడు లాంటి బాలుడు. తనకి చాలా మంచి మనసుంది. చాలా ఆప్యాయంగా చూసుకున్నారు. ఎక్కడా ఇబ్బంది కలిగించకుండా సినిమా త్రూ అవుట్ కేర్ తీసుకున్నారు. ఈ సినిమాతో నాకు బాబుకి చాలా చక్కటి బాండ్ ఏర్పడింది. సరిలేరు నీకెవ్వరు తర్వాత ఒక యాక్షన్ సినిమా చేయమని చాలామంది కోరారు. ఈ సినిమాలో అలాంటి యాక్షన్ కుదిరింది. నా అభిమానులకి ఈ సినిమాతో ఫుల్ మీల్స్ దొరుకుతుందని భావిస్తున్నాను. చాలా రోజుల తర్వాత యాక్షన్ చేశాను. నేను యాక్షన్ ఎలా చేస్తానో అని యూనిట్ లో కొంత టెన్షన్ పడ్డారు. అయితే యాక్షన్ చెప్పిన వెంటనే అలా నేచురల్ గా చేసేసాను . నిజంగా ఇప్పుడు నేను చేయగలుగుతానని వాళ్లు ఎక్స్పెక్ట్ చేయలేదు. అయితే ఎప్పుడూ విజయ శాంతినే. అదే పౌరుషం అదే రోషం. తగ్గేదేలే. ఎంత ఏజైనా ఇలానే స్ట్రాంగ్ గా ఉంటాను. క్రమశిక్షణగా ఉండటం వల్లే ఇది సాధ్యమైంది. నిర్మాతలు ఖర్చుకి వెనకాడకుండా ఈ ఎంత కావాలంటే అంత పెట్టారు. సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. డైరెక్టర్ గారు కొత్త డైరెక్టర్ లా అనిపించలేదు. చాలా కూల్ గా ఉన్నారు. ఈ సినిమా తర్వాత టాప్ డైరెక్టర్ అవుతారు. కళ్యాణ్ రామ్ కి సినిమా అంటే చాలా ఫ్యాషన్. రామారావు గారు నేర్పించిన డెడికేషన్ సిన్సియారిటీ ఇది. ఈ జనరేషన్ లో కూడా బాబు ఇలా ఉండడం నాకే షాక్ అనిపించింది. బాబు ఎప్పుడు ఇలానే ఉండాలని కోరుకుంటున్నాను. ఈ సినిమాలో ఆయన పర్ఫార్మెన్స్ ముఖ్యంగా క్లైమాక్స్ చూసి షాక్ అయిపోతారు. మామూలుగా ఉండదు. ఈ సినిమాని చాలా పెద్ద హిట్ చేయాలని కోరుకుంటున్నాను. త్వరలోనే సినిమా రిలీజ్ కాబోతుంది. డెఫినెట్ మీకు నచ్చుతుంది. సినిమాని పెద్ద బ్లాక్ బస్టర్ చేయండి'అన్నారు

హీరో నందమూరి కళ్యాణ్ రామ్ మాట్లాడుతూ.. తెలుగు ప్రేక్షకులకు, నందమూరి అభిమానులకు నా హృదయపూర్వక నమస్కారాలు. అమ్మ (విజయశాంతి) చేసిన కర్తవ్యం సినిమాని ఎవరు మర్చిపోలేం.ఈ సినిమా కథని డైరెక్టర్ ప్రదీప్ చెప్తుంటే కర్తవ్యం సినిమాలో వైజయంతి క్యారెక్టర్ కి కొడుకు పుడితే ఎలాంటి ఇన్సిడెంట్స్ జరుగుతాయి అనేది ఈ కథ అన్నారు. అయితే అమ్మ ఒప్పుకుంటేనా ఈ సినిమా చేద్దామని అన్నాను. ఈ సినిమా మెయిన్ పిల్లర్ అమ్మ. ఈ వయసులో కూడా అమ్మ ఎలాంటి డూప్ లేకుండా అద్భుతమైనటువంటి స్టన్స్ చేశారు. పృథ్వి గారు చాలా అద్భుతమైనటువంటి క్యారెక్టర్ చేశారు. యానిమల్ సినిమా ఎంత పేరు తీసుకొచ్చిందో, తెలుగులో ఈ సినిమా అంతా గుర్తింపు తెస్తుందని ఆయన మొదటి రోజు నుంచి చెప్పారు. ఈ సినిమాకి ఆయనే డబ్బింగ్ చెప్పారు. మా ప్రొడ్యూసర్స్ ఎక్కడా కాంప్రమైజ్ అవ్వలేదు. సినిమా పాజిటివ్ యాటిట్యూడ్ తో చేయడం జరిగింది. అతడు ఒక్కడే సినిమా ఎప్పటికీ గుర్తుంది. ఈ సినిమా కూడా మరో 20 ఏళ్ల పాటు గుర్తుండిపోతుంది. ప్రదీప్ ఈ సినిమాతో చాలా పెద్ద కమర్షియల్ డైరెక్టర్ కాబోతున్నాడు. ఒక అమ్మ ప్రాణాన్ని పణంగా పెట్టి ఒక బిడ్డకి జన్మనిస్తుంది. అలాంటి స్త్రీమూర్తులని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. ఆ బాధ్యత కోసం మనం ఎంత త్యాగం చేసిన సరిపోదు. అదే అర్జున్ సన్నాఫ్ వైజయంతి. ఈ కథలో చాలా సిన్సియారిటీ ఉంది. చాలా ఎమోషన్ ఉంది. కమర్షియల్ ఎలిమెంట్స్ ఉన్నాయి. అమ్మతో వర్క్ చేయడం మర్చిపోలేను. ఇది వండర్ఫుల్ ఎక్స్పీరియన్స్. ఒక తల్లి బిడ్డ మధ్య ఎంత సిన్సియర్ ఎమోషన్ ఉంటుందో ఈ సినిమా కూడా అంతే నిజాయితీగా ఉంటుంది'అన్నారు

యాక్టర్ పృథ్వీరాజ్ మాట్లాడుతూ.. నేను ఇండస్ట్రీలో చాలా స్ట్రగుల్ అయ్యాను. ఇప్పుడిప్పుడే మంచి టైం వచ్చింది. యానిమల్ తర్వాత లైఫ్ మారింది. ఇప్పటివరకు దాదాపుగా 300 సినిమాలు చేశాను. ఎన్నో వెరైటీ క్యారెక్టర్స్ చేశాను. నా కెరియర్లో ఇప్పటి వరకు ద బెస్ట్ మోస్ట్, డిఫికల్ట్ రోల్ అంటే ఈ సినిమాలోనిదే. సినిమాని చాలా పాషన్ తో చేశాం. సినిమా డూపర్ హిట్ కావాలని కోరుకుంటున్నాను'అన్నారు

డైరెక్టర్ ప్రదీప్ మాట్లాడుతూ... అందరికీ నమస్కారం .ఈ కథ కళ్యాణ్ రామ్ గారికి చెప్పినప్పుడు కథ బాగుంది మేడం(విజయ శాంతి) గారు ఒప్పుకుంటేనే చేద్దామని అన్నారు. మేడం గారు యాక్సెప్ట్ చేయడంతో ఈ ప్రాజెక్టు ముందుకెళ్ళింది. కళ్యాణ్ గారికి, మేడమ్ గారికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. మా ప్రొడ్యూసర్స్ చాలా సపోర్ట్ చేశారు. మా డైరెక్షన్ టీం కి థాంక్యూ అందరూ చాలా సపోర్ట్ చేశారు. మా ఆర్ట్ డైరెక్టర్ బ్రహ్మగారు, మ్యూజిక్ అజినీష్ గారు, డిఓపి రాంప్రసాద్ గారు, అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు'అన్నారు.

ప్రొడ్యూసర్ సునీల్ బలుసు మాట్లాడుతూ.. అందరికి నమస్కారం. ఈ సినిమాని మేడం గారు ఒప్పుకోవడం చాలా హ్యాపీగా ఉంది. ఈ సినిమాకి మేడం గారు బ్యాక్ బోన్. మేడం గారు లేకపోతే ఈ ఫిలిం ఈ స్కేల్లో అయ్యేది కాదు. కళ్యాణ్ రామ్ గారు మాకు ఫ్యామిలీ. లీడర్ లా ముందుకు తీసుకెళ్ళారు. సినిమా చాలా అద్భుతంగా వచ్చింది'అన్నారు

రైటర్ శ్రీకాంత్ విస్సా మాట్లాడుతూ... అందరికీ నమస్కారం. ఈ సినిమా రిలీజ్ తర్వాత బాక్స్ ఆఫీస్ ని అర్జున్ విశ్వనాథ్ కంటి సైగలు శాసిస్తాయి. ఈ సినిమాకు పని చేసే అవకాశం ఇచ్చిన కళ్యాణ్ రామ్ గారికి థాంక్ యూ. డైరెక్టర్ ప్రదీప్, ప్రొడ్యూసర్స్ అశోక్ గారు సునీల్ గారికి టెక్నీషియన్స్ అందరికీ కృతజ్ఞతలు. విజయశాంతి గారి సినిమాకి వర్క్ చేయడం ఒక గౌరవంగా భావిస్తున్నాను. ఈ సినిమాకి డ్రైవింగ్ ఫోర్స్ మా హీరో కళ్యాణ్ రామ్ గారు. ఆయన కమిట్మెంట్మెంట్ మా అందరినీ ముందుకు నడిపించారు. అందరికీ థాంక్యు'అన్నారు.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756